TELUGU LITERATURE

PAPER-II

UPSC CSE MAINS

NOTES OF

PALLAVI AKURATHI, IAS

AIR-55 (CSE-2008)

SRINIVASA XEROX

PROP: M.CHENCHI REDDY

ASHOKNAGAR X ROADS, HYD-20.

9246577890,9949833833

రేపటి విజేతలందరికీ శుభాకాంక్షలతో...

ఏ విజయాన్నైనా చాలా మంది కలిసికట్టుగా ప్రయత్నించినప్పుడే సాధించడం వీలవుతుంది. నేను కూడా ఐ.ఏ.ఎస్. సాధించడానికి మా అమ్మ నాన్నలు (శ్రీమతి ఆకురాతి భోగేశ్వరి, డా॥ ఆకురాతి కోదండరామయ్య) ఎంతగానో తోడ్పడ్డారు వారి కృషితో నా కృషిని కలుపుకుని ఈ విజంయ సాధించాను. - **ఆకురాతి పల్లవి**

గత 8 సంవత్సరాల నుంచి ఎనలేని కృషితో పట్టుదలతో శ్రమించి ఇంగ్లీష్‌లో ఉన్న ఎన్నో పుస్తకాలను చదివి తనదైన శైలిలో తెలుగులోకి తర్జుమా చేసి తెలుగులోనే సివిల్స్ వ్రాసి విజయకేతనం ఎగురవేసిన **ఆకురాతి పల్లవి** ఎంతో కష్టపడి తయారు చేసి సంపాదించిన జ్ఞానాన్ని ఆమె వరకే పరిమితం కాకుండా మెటీరియల్ ద్వారా అందరికీ అందుబాటులోకి తెచ్చినందుకు, విద్యార్థులకు ఈ మెటీరియల్‌ను అందుబాటులోకి తేవాలనే నా కోరికను మన్నించినందుకు వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతాభి వందనాలు.

ప్రతి మనిషిలో అనంతమైన శక్తి దాగి ఉంటుంది. దానిని వినియోగంలోకి తెచ్చుకోవడంలోనే మనిషి విజయం ఆధారపడి ఉంటుంది. ఆ శక్తిని ఎవరైతే పూర్తిగా సద్వినియోగం చేసుకోగలుగుతారో వారే ఆకాశమే హద్దుగా విజయాలవైపు అడుగులు వేయగల్గుతారు.

అసహనంతో జరిగే ప్రయోజనమేమీ లేదు. ఓర్పువహించండి. విజయం మిమ్మల్ని తప్పక వరిస్తుంది. కావున మీ లక్ష్యానికి తగ్గట్టుగా పట్టుదలతో నిరంతరం శ్రమించండి. విజయం మీదే !

మంచి స్నేహితునిలా ఈ మెటీరియల్ ఎందరి మనసుల్లో తట్టి లేపి విజయపథం వైపు నడిపిస్తుందని ఆశిస్తున్నాను.

గమనిక: గత 8 సంవత్సరాల నుండి ఎంతో శ్రమ పడి తయారుచేసుకోబడ్డ ఈ మెటీరియల్‌ను అందరికీ అందుబాటులోకి తేవాలనే సంకల్పంతో ఉచితంగా ఈ మెటీరియల్‌ను **శ్రీనివాస జిరాక్స్ సెంటర్**లో ఇవ్వడం జరిగింది. కేవలం జిరాక్స్‌కైన మొత్తమునే చెల్లించి ఈ మెటీరియల్ పొందవచ్చు.

మీ ఉన్నతిని ఆశిస్తూ....

ఎ. మధుసూదన్ రెడ్డి, Civil Aspirant

Pallavi Akurathi

Telugu Literature

Paper - II

మహాప్రస్థానం – ఆలంకార ప్రియ శైలి

" – కరుణ, వీర రసాల ఆవిష్కరణ

" – భావకవిత్వ వాసనలు

" – అభ్యుదయ కవిత్వం

" – ప్రతీక వాదము

" – మరో ప్రపంచం ఆవిష్కరణ

" – శ్రామిక జీవన సౌందర్యం

ఆంధ్రనాయక శతకము – భక్తి భావం

– కాసుల కవితా రీతులు

– వ్యాజస్తుతి

అల్పజీవి – సుబ్బయ్య మనస్తత్వ చిత్రణ

గబ్బిలం – జాషువా కవితా వైశిష్ట్యాలు

గబ్బిలం – కరుణ రసావిష్కారం

గురజాడ కథానికలు – సత్య వాస్తవం

Inturi Akhila Valli

గురజాడ కథానికలు — స్త్రీ పాత్రల ఔన్నత్యం

కృష్ణ పక్షము — ప్రకృతి కవిత్వము

సుగాత్రీ శాలీనుల కథ — సమాజ సౌందర్యం &
శ్రామిక జీవన సౌభాగ్యం

సినారె "ఆధునికాంధ్ర కవిత్వము" లో
ప్రశ్నలకి పనికి వచ్చే విషయాలు

కొన్ని మాదిరి ప్రశ్నలు

వరదా పద్ధతి --- చారిత్రక & సామాజిక
వనజభవ ప్రభావు --- మనస్తత్వ
గుర్రి క్రీడంగబు --- చారిత్రక సామాజిక
అంతటు లజ్జ --- మనస్తత్వ
తళతళల మెఱుగులు --- కళా సౌందర్య
మొగల జగంబు చెగ్గడిల --- కళా సౌందర్య
ఘుప్పున కుసుమ --- కళా సౌందర్యం

"Q" శ్రీశ్రీ "మహాప్రస్థానం" లో ఆత్మాశ్రయ శైలి ని వివరించండి. 1

Ans: కవి తాను దర్శించిన సత్యం, శివం, సౌందర్యాలను ప్రకటించడానికి రెండు మార్గాలున్నాయి — 1) వస్త్వాశ్రయ రీతి
2) ఆత్మాశ్రయ రీతి

వీటిని వరుసగా Objective Poetry అని Subjective poetry అని పాశ్చాత్య విమర్శకులంటారు. ఈ విభాగం తెలుగు సాహిత్యం లో ఆంగ్ల సంప్రదాయ ప్రభావం వల్లనే వచ్చింది.

ఆత్మాశ్రయ కవిత్వం లో మూర్తికల్పనం — నాయికా నాయకులు ఉండరు. కవియే దీనికి ఆలంబనవిభావం. సుఖం గాని దుఃఖం గాని ప్రణయం గాని ప్రళయం గాని కవియే స్వయంగా అనుభవించి, ఆలోచించి, సూటిగా కవితాబద్ధం మొనర్చుతాడు.

ఆత్మాశ్రయ కవిత్వం లో కవి సొంతగొడవయే కాని అనంతమైన లోకవృత్తముండదనే ఒక విమర్శ ఉంది. ఇది సమంజసం కాదు. కవి తనను తాను ఎన్నో రకాలుగా భావించి రాయవచ్చు ఎవరి అనుభూతులైనా ఎవరి భావాలనైనా తనవిగా భావించుకోవచ్చు, కాబట్టి ఆత్మాశ్రయ రీతిలో లోకవృత్త ప్రదర్శనకీ, వస్తువైవిధ్యం ప్రకటించడానికీ వీలుంటుంది.

శ్రీశ్రీ 'మహాప్రస్థానం' ఖండకావ్య సంకలనం లో ఆత్మాశ్రయరీతి ఎన్నో రకాల్లో కనిపిస్తుంది.

పాశ్చాత్యుల ప్రభావంతో వచ్చిన లో 'Elegy'

(1) (స్మృతి గీతము) ప్రధానమైనది. Elegy నిర్వచనం -

"The Elegy is a lyric expressive of melancholy or grief, in particular when commemorative of a dead friend"

శ్రీశ్రీ 'కొంపెల్ల జనార్దనరావు కోసం' రాసిన "అంకితం" కవనం తెలుగు స్మృతిగీతమే!

"ఉదుట నిన్ను విషనాగుల లోకి లాగి,
చేదీశా అత్తలను తలుపులత్తులుగా చేసి,
మా కళ్లల్లో గంధక జ్వాలలు,
గుండెలలో గుగ్గిలపు ధూమం వేసి"

— — — —

ఎక్కడకు విసిరిందయ్యో నిన్ను!
ఎంత మోసగించిందయ్యో మమ్మి!"

ఈ పద్యాల్లో స్నేహితుని మరణం శ్రీశ్రీ గుండెకి చేసిన గాయాన్ని చూడవచ్చు.

(2) అభ్యుదయ కవిగా శ్రీశ్రీ తనని తాను వ్యక్తం చేసుకున్న తీరు 'మహాప్రస్థానం' లో అనేకం ఉన్నాయి. 'జగన్నాథుని రథచక్రాలు' గీతం లో

"దగాపడిన తమ్ముల్లారా!
మీ బాధలు నే నెరుగుదును..."

"మీ బాధలు, మీ గాథలు
అవగాహన నా కవ్వాలాయి!"

"మీ కోసం కలం పట్టి
ఆకాశపు దారులంట
అడావుడిగ వెళిపోయే
- - - - - - - - - - -
జగన్నాథుని రథచక్రాల్
రథచక్ర ప్రళయ ఘోష
భూమార్గం పట్టిస్తాను!
భూకంపం పుట్టిస్తాను!"

ఈ పంక్తుల్లోని నేను, నాకు, పట్టిస్తాను, పుట్టిస్తాను ఇవన్నీ ఓ అభ్యుదయ కవిగా శ్రీశ్రీ ప్రత్యక్షంగా మాట్లాడడాన్ని సూచిస్తున్నాయి.

'గర్జించు రష్యా' కవిత లోని

"బాల్టిక్ స్వర్గాన్ని కలగన్న రష్యా
రష్యా! రష్యా! రష్యా! <u>నా</u> రష్యా!"

అంటున్నపుడు మరో ప్రపంచం (సామ్యవాద సమసమాజం) ను కలగంటున్న శ్రీశ్రీ కన్పిస్తాడు.

కవి స్వయంగా తన సొంత అనుభూతుల్ని
తన అనుభవాల్ని తన భావాల్ని తన ఆలోచనల్ని
ప్రత్యక్షంగా ప్రకటించడం ఆత్మాశ్రయరీతి లో ఒక కోణం
కాగా ఇతరుల (3) అనుభూతుల్ని ఇతరుల భావాల్ని తనవిగా
చేసుకుని తనవిగా వాటిని కవిత్వీకరించడం ఆత్మాశ్రయరీతి
లోని మరో కోణం. ఈ రెండో తరహా కోణాన్ని
"క్షేత్ర" కవిత లో చూడవచ్చు.

"కే వాంఛితై
నిద్రలు వెలియై
చీకటి లోపల నా గదిలో,
నా గది లోపల చీకటిలో,
చీకటిలో...
ఆకటిలో... "

ఈ పంక్తుల్లో ప్రతి ఒక చీకటిగదిలో ఒంటరిగా నిద్రలేక
ఆకలితో అలమటిస్తున్న అభాగ్యుడి ఆవేదనని ఆర్తిని
తన అనుభూతిగా చేసుకుని ప్రకటించడం గమనించవచ్చు.

ఆత్మాశ్రయరీతి లో కవి తన గురించి కాదా
కాదా తనవి గా మలుచుకున్న ఇతరుల భావాల్ని
తన భావాల్ని పాత్రలతో పలుకుతున్నట్లుగా కవిత్వం
రాయడం ఒక శైలి కాగా (4) తనలో తానే మాట్లాడుకుంటున్నట్లు
రాయడం మరొక శైలి. 'దేవి కోరకు' కవిత లో

శ్రీశ్రీ ఈ రెండవ శైలి ని ప్రదర్శించి చూపారు.

" శ్రీనివాసరావ్ !
ఏమిటీసమోయ్ ?
నడిరాత్రి కడలి వద్ద
వేయారుగాలి ఉపశ్రుతులలో,
నీలోనే నీవేదో ఆలపించుతావ్ ?
అవ్యక్తపు రూపాలలో ఆలపించుతావ్ ?
జగమంతా నిదుర మునిగి
సద్దణగిన నడిరాత్రి
నీలోనే నీవేదో ఆలపించుతావ్ ?
శ్రీనివాసరావ్ !
శ్రీనివాసరావ్ ! "

అన్న పంక్తుల్లో భావకవిత్వం లోని 'ఏకాంత ప్రియత్వం' ప్రభావం కన్పిస్తుంది. తన ఏకాంతాన్ని తానే ఆస్వాదిస్తున్న శ్రీశ్రీ ఇక్కడ కన్పిస్తాడు.

(2)

శ్రీశ్రీ ఒక అభ్యుదయకవి గా తన కర్తవ్యాన్ని, తన ఆకాంక్ష ని ప్రత్యక్షంగా వెల్లడించిన సందర్భాలు " కవితా! ఓ కవితా! ", " ప్రతిజ్ఞ "

"కవితా! ఓ కవితా!" అని గేయమంతా
క్రొత్త నవ్యకవితగా అభ్యుదయకవితగా వింటుంటా అనే
పరుచుకొని ఒప్పిస్తాడు.

"కవితా! ఓ కవితా!
నా యువరాణుల నవవేళల సుమశోభావరణంలా
నిను నే నా కుసుమవస్త్రంలా"

అంటూ మొదలుపెట్టి ఆరు లక్షల గేయంలా
అడుగడుగునా

" నీ రూపం నరానందున
నా గుహల్లో ఊటలా, చీకటిలా
ఒదిగున్నై ప్రశ్నించిన రోజులు లేవా ?"

" నా గీతం వినే శత్రులలా
ప్రాణస్పందన పొందింది
నీకై నే నేర్చిన వేయల ధ్వానాలా"

" మరి నిన్ను స్మరిస్తే
నా కగుపించే దృశ్యాలా ?"

" ఇంకా నే నేం విన్నానా ?"

" విన్నానమ్మా ! విన్నా నిన్ను విన్నాను!
నా విన్నతి ధ్వని విన్నవించగా"

ఇలా గేయమంతా క్రొత్త అనే రచిస్తూ

"నా గీతం గుండెలలో ఘూర్ణిల్లగ
నా జాతి జనులు పాడుకొనే
మంత్రంగా ప్రేమించాలని"

శ్రీశ్రీ తన హృదయంలోని ఆకాంక్షని బయటపెట్టి చివరికి

"నీ చేలాంచలముల విసరుల
జగాలలో నిర్మించిన
నా నుడి నీ గుడిగా
నా గీతం నైవేద్యంగా, హృద్యంగా
అర్పిస్తాన్"

అని తన గీతాన్ని కవితామతల్లికి నైవేద్యంగా అర్పించాడు.

'ప్రతిజ్ఞ' గేయం లో కూడా శ్రీశ్రీ అభ్యుదయకవిగా

"నాలో కదిలే నవ్యకవిత్వం
కార్మికలోకపు కల్యాణానికి
శ్రామికలోకపు సౌభాగ్యానికి"

సమర్పిస్తానని ప్రతిజ్ఞ చేయడం కనిపిస్తుంది.

'అద్వైతం' గేయం లో శ్రీశ్రీ భావకవిత్వం లోని ప్రణయకవిత్వం వెలిబుచ్చాడు. ఇందులో కవి ఒక (3) ఏకపక్ష ప్రేమికుని (one side love) భావాల్ని తనవిగా

[illegible] లో ప్రకటించారు.

"నీ మోవికి కావివి నేనై
నా భావికి దేవివి నీవై
నీ అంతర నిర్ఝరంలా
నా జీవన నిర్ఝరంలా"

"మానసానికి రాణివి నీవై
హృదయానికి బానిస నేనై"

వంటి పాటల్లో శ్రీశ్రీ వికసిత ప్రేమ గల ప్రేమికుని భావాల్ని లలితంగా ఒలికించడం గమనించవచ్చు.

[illegible] లోని సరళమైన గీతాల్లో (1) స్వీయ బాల్యస్మృతిని శ్రీశ్రీ 'శైశవ గీతి' లో చూపారు.

"నా గత శైశవ రాగమాలికల
ప్రాత ధ్వనులకై,
పోయిన బాల్యపు చిరిగిన పదముల
చూపులకోసం
— — — —
మెలికలు వేస్తూ ఇటు నర్తించిన
నను చూస్తుంటే నవ్వొస్తుందా?
ఉడుతల్లారా!
బుడతల్లారా!
ఇది నా గీతం, వింటారా?"

అనే పంక్తుల్లో శ్రీశ్రీ ~~[illegible]~~ బాల్యం ~~[illegible]~~ జ్ఞాపకాలు 5

(nostalgia) ~~వెల్లడౌతుంది~~ వెల్లడౌతాయి.

'ఒక రాత్రి' కవిత లాంటి వెన్నెల మీద ప్రకృతి సౌందర్యమే ~~అయినా~~ అది నిర్ధారణ భావమాత్రం లా ఆహ్లాదంగా ఆనందంగా ఉండదు.

"గగనమంతా నిండి, పొగలాగు క్రమ్మి
బహుళ పంచమి జ్యోత్స్న
భయపెట్టు నన్ను!"

(5)

అన్న పంక్తుల్లో నిరాశా వాస్తవికత ఓటుపట్టిన శ్రీశ్రీ కళ్ళు ప్రకృతినెలా దర్శిస్తాయో తెలుస్తుంది.

'మహాప్రస్థానం' లోని కవితలన్నింటిలోకీ (6) "జయభేరి" లోని ~~[illegible]~~ చాలా ప్రఖ్యాతమైంది.

"నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధ నొక్కటి ఆహుతిచ్చాను!"

ఇక్కడ 'నేను' శ్రీశ్రీకి కేవలం ఒక వ్యక్తికి భౌతికమైన ప్రతినిధిగా పైకి కనబడుతున్నా నిజానికి సామూహిక వాచకంగా కార్మికులన్నీ ప్రతిబింబిస్తూ 'నేను' అనే ఏకవచనాన్ని వాడడం గమనించదగింది. ~~మరో విధంగా~~ చెబితే ఈ 'నేను' పదం ప్రపంచం లోని ప్రతి

కార్మికుడికి వర్తిస్తుంది. అంటే ఈ శ్రేయస్సు ప్రతీ కార్మికుడూ తన శ్రేయం గా విశ్వసించవచ్చు! పై పంక్తుల్లో కార్మికుడు వస్తుసేవల ఉత్పత్తి లో నా భాగస్వామ్యం ఉంది అని చెబుతున్నాడు.

"శీతాకాలం కోత పెట్టగ
కొరడా పట్టి
ఆకలేసి కేక వేశానే!"

అప్పుడు కార్మికుడు తాను పడుతున్న కష్టాన్ని నివేదించడం చూస్తాం.

"నే నొక్కణ్ణే
నిల్చిపోతే -
చండ్రగాడ్పులు, వానమబ్బులు, మంచుసోనలు
భూమి మీదా
భుగ్నమౌతాయి!"

అంటుంటే కార్మికుడు సమ్మె బెదిరింపు చేయడం విన్పిస్తుంది.

"నే నొక్కణ్ణే ధాత్రిమీదా
నిండిపోయా -
నా ఉపాయాల శక్తంతే
లోకమంతా కళ్ళులొత్తే
ఆ మహోత్తాలాగమిస్తాయి!"

అని కార్మికుడు తను సమ్మె చేస్తే అప్పుడు లోకమంతా కార్మిక సంక్షేమం గురించే ఆలోచిస్తుందని చెప్పలన్న నా మొదటి

[illegible]
[illegible]
నా గురించే ఇతరులాయని ఊహించడం కనిపిస్తుంది.

" నేను సైతం
భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను! "

అనే పంక్తుల్లో రాజకీయ విప్లవ నాయకుణ్ణి ముందే ప్రకటించడం చూడాయా శ్రీశ్రీ నిర్ణయాత్మకత్వాన్ని పేర్కొనడం గమనించవచ్చు. (7) ఆ:!

అనిర్వచనీయతని వైశిష్ట్యాన్ని పేర్కొంటూ కృష్ణశాస్త్రి గారు ఓ చోట " చెప్పిన మాట అది చెప్పినంత మాటలు చెప్పదు " అన్నారు... ఇది 'కవిత్వం' శ్రీశ్రీకి బాగా వర్తిస్తుంది.

అభ్యుదయ సాహిత్యం లోనూ అనిర్వచనీయతని అలవోకగా ఇమిడ్చి తన గేయాల్ని పాఠకులు తాదాత్మ్యం పొంది చదువుకునేలా చేసిన శ్రీశ్రీ ఎలాంటి ప్రతిభ అద్భుతమైంది. అందుకే

" నేనే నాకు దుర్గం!
నా దారి స్వర్గం! "
అనర్గళం, అనితర సాధ్యం నా మార్గం!

అన్ని పద్యాలు శ్రీశ్రీ విప్లవగీతాలు
ఆత్మాభివ్యక్తి గా చెప్పినా అవి శ్రీశ్రీ కే వర్తిస్తాయి!
అవును అనంతర సౌందర్యం శ్రీశ్రీ మార్గం!

సి. నారాయణ రెడ్డి గారు తమ 'ఆధునికాంధ్ర కవిత్వము – సంప్రదాయములు : ప్రయోగములు' గ్రంథం లో "జయభేరి" లోని ఆత్మాశ్రయతని క్రింది విధం గా వ్యాఖ్యానించారు.

"నేను సైతం ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను"

అన్నప్పుడు అనంతమైన సామాజిక చైతన్యానికి తాను కూడా ఒక ప్రతినిధినని శ్రీశ్రీ చెప్పదలుచుకున్నాడని సినారె గారన్నారు. ప్రపంచమనే హోమజ్వాలలో కవి తనను సమిధగా వేల్చినాడని సినారె అంటారు.

"నా కుహూరుతుల శీకరాలే
లోకమంతా జల్లులాడే
ఆకసమార్గాలాగమిస్తాయి"

అనడం లో శ్రీశ్రీ తాను కోకిలయై కుహూరావాలు చేసినపుడు లోకము వసంతానుభూతిని పొందునని (నటం) దీనిని వ్యంగ్యమని సినారె గారన్నారు.

రూపాలు → Objective & Subje... కవితకు తెలంగాణా విభావనలు... సొంత గొడవే కాదు

1) సంకలిత కవిత్వం < కొంపెల్ల / బాల్య
2) అభ్యుదయ కవిగా
   • కవితా ఓ కవితా
   • ప్రతిజ్ఞ
   • ... రథ చక్రాలు
3) జీవకుల భావాలు తనవిగా
4) తన లో తాను
5) శ్రీశ్రీ కళ్ళలో ప్రకృతి
6) జయభేరి (నేను = కార్మికుడు)
7) ఆః! (నేను = ప్రతి బిచ్చగాడు

4.Q. శ్రీశ్రీ "మహాప్రస్థానం" లో కరుణ, వీర రసాల ఆవిష్కరణను తెలుపండి.

Ans: శ్రీశ్రీ 'మహాప్రస్థానం' ఖండ కావ్య సంకలనం. ఒక ఖండ కావ్యం లో రససిద్ధి కి అవకాశమున్నదా లేదా అన్నది కొంత చర్చనీయాంశమైనది. (1)

"కావ్యములు రస ప్రధానములు. ఖండకావ్యములు భావ ప్రధానములు. కావ్యములందు ప్రతిపద్యము నందు భావముండవచ్చును. కాని కావ్యము సమష్టి మీద రసాభివ్యంజకముగా నుండును. ఖండకావ్యములందున్న భావములు రసవ్యంజకములు కావచ్చును. కాని ఖండకావ్యములు ప్రధానముగా ఒక భావమును అభివ్యంజింపజేయుచుండును."

అని విశ్వనాథ వారన్నారు.

అయితే ఖండకావ్యం లోని కొన్నిట్లో విభావాది సామాగ్రి పుష్కలంగా లేకపోయినా కథ లేకపోయినా కథను బట్టి, పద్యసంఖ్యను బట్టిగాక భావతీవ్రతను బట్టి దానిని వ్యక్తీకరించు సుందర రచనా రీతిని బట్టి రససిద్ధి కలుగుటకు అవకాశముండునని సి.నా.రె. గారు 'ఆధునికాంధ్ర కవిత్వము సంప్రదాయములు : ప్రయోగములు' లో అన్నదానిని మనం 'మహాప్రస్థాన' విషయం లో అన్వయించవచ్చు.

"నెత్తురూ, కన్నీళ్ళూ కలిపి కొత్త tonic
తయారు చేశాడు శ్రీశ్రీ ఈ వృద్ధ ప్రపంచానికి."
(2)

అని 'యోగ్యతా పత్రం' లో చలం

అన్న మాటల్ని ధ్వనింపచేసేవి వీర, కరుణ రసాలే!

"All is (3) well with the world" అన్న సంతృప్తి భావన సామ్యవాద విప్లవం రావడానికి ఒక అవరోధం. ~~అందుకే ఈ~~ భావాన్ని ఛేదించేందుకే అభ్యుదయ కవిత్వం లో ఆకలి కేకల్ని వినిపింపచేస్తుంది. ~~అందుకే~~ ఇది కరుణారసాన్ని చిందించగలదు.

'కావిరి నిండిన కన్నులలో'
'కంపటు కప్పిన గుండెలలో'
'బాధల తోటల బాటలలో'
'నిద్రను వెలియై'
'చీకటిలో..
ఆకటిలో..'

వేసిన "కేక" గురించిన వర్ణన పఠిత కి ఆ కేక వెనుకనున్న ఆర్తి, ఆర్ద్రతా భావాల్ని మన గుండె కి తాకేలా అందించగలుగుతుంది.

అభ్యుదయ కవిత్వం లో పీడితుడి మీద జాలి కలిగించడం ఒక ఆవశ్యకమైన లక్షణం. ఈ జాలి, సానుభూతి (4) కలిగించే ప్రయత్నం కరుణా రసావిష్కరణకు కారణమవుతుంది.

'బాటసారి' కథకు కరుణారసం చిందిస్తుంది.

A

'బాటసారి' కథకు లో బాటసారి
శోకమనే స్థాయీ భావానికి ఆలంబనా విభావము.
ఈ కథలో దిగులు, భయం, కలత మొదలైన సంచారీ
భావాలు స్థాయీ భావమైన శోకరసానికి పోషకంగా తోడ్పడేవే.
ఒంటరి బాటసారి "కూటికోసం, కూలి కోసం
పట్టణంలో బ్రతుకుదామని"
బయలు దేరాడు. అతడు పట్టణం లో

"మూడు రోజులు ఒక్క తీరుగ
నడుస్తున్నా దిక్కు తెలియక –
నడిసముద్రపు నావ రీతిగ
– – –
తిరుగుతుంటే –"

ఇలా దిక్కు తెలియక తిరుగుతున్న బాటసారి దారి తప్పాడు.
బాటసారి లోని శోకమనే స్థాయీ భావాన్ని

"చండ చండం, తీవ్ర తీవ్రం
జ్వరం కాస్తే,
భయం వేస్తే,
ప్రలాపిస్తే –
మబ్బు పట్టీ, గాలి కొట్టీ,
వానవస్తే, వరదవస్తే,
చిమ్మ చీకటి క్రమ్ముకొస్తే
దారి తప్పిన బాటసారికి
ఎంత కష్టం!"

ఈ పంక్తుల్లోని మబ్బు, గాలి, వాన, వరద, చిమ్మ చీకటి లాంటి వాతావరణపు వర్ణన అంతా ఉద్దీపనా విభావం గా పనిచేసి శోకమనే స్థాయీభావపు అనుభూతిని రసస్థితికి తీసుకెళ్ళేందుకు తోడ్పడుతుంది. కళ్ళల్లో చింతనిప్పులాగ చెరిగిపోని మంటలు, గుండుసూదులు గ్రుచ్చినట్లుగా ఆవరించే శిరోవేదన సాత్త్విక అనుభావాలు గా చెప్పవచ్చు. శ్రీశ్రీ

"బాటసారి కళేబరం లో
శీతవాయువు ఆడుకుంటోంది!"

అని గేయాన్ని విషాదాంతం గా చేసి కరుణామయంగా పరిణమింపజేశారు. ~~ఈ~~ గేయం మధ్య మధ్య లో

"తల్లి మాటలు చెవిని పెట్టక" . . . .

'కళ్ళ వాకిట నిలిపి చూచే
పల్లెటూళ్ళో తల్లి ఏమని
పలవరిస్తోందో..?'

'తల్లిపిట్టే కల్ల దృశ్యం
కళ్ళ నిండుట గంతువేయగ'

'పల్లెటూళ్ళో తల్లికేదో
పాడుకలలో పేగు కదిలింది!'

అని బాటసారి తల్లిని ఎప్పటికప్పుడు ప్రస్తావిస్తూ కవి తన గేయాన్ని మరింత ఆర్ద్రమొనర్చారు.

'భిక్షువర్షీయసి' లో ఒక ముసలి బిచ్చగత్తె ఎంతటి దయనీయమైన పరిస్థితుల్లో బతికివుందో కళ్ళకు కట్టినట్లు చిత్రించడం ద్వారా కరుణారసాన్ని పలికించారు శ్రీశ్రీ.

" దారి పక్క, చెట్టు క్రింద,
ఆరిన కుంపటి విధాన
కూర్చున్నది ముసల్దొకతె
మూలుగుతూ, ముసురుతున్న
ఈగలతో వేగలేక.

ముగ్గుబుట్టవంటి తలా,
ముడుతలు తేరిన దేహం,
కాంతిలేని గాజుకళ్ళు,
తనకన్నీ కవం నయం.

పడిపోయెను జబ్బుచేసి;
అడుక్కొనే శక్తిలేదు;
రానున్నది చలికాలం;
దిక్కులేని దీనురాలు.

ఒళ్ళు కుదిరి, కళ్ళు కదలి,
పలుకుటకే తొర్రి సడలి —
పక్కనున్న బండరాతి
పగిదిగనే పడి ఉన్నది."

బిచ్చగత్తె బాధని తీవ్రాన్ని పెంచేవిగా ముసిరే ఈగలు, ముసలి తనం.. దాంతో రాలిన పళ్ళు, జబ్బు చేయడం, అడుక్కునే శక్తి కూడా లేకపోవడం, రాబోయేది చలికాలం కావడం, ఆమె అనాథ కావడం ఈ పంక్తుల్లో కనిపిస్తాయి.

కరుణం శోకమూలకం. శోకం అశాంతిపాలి వల్ల ఏర్పడుతుంది. పైన చెప్పిన బిచ్చగత్తె ఎదుర్కొన్న/, ఎదుర్కొబోయే/ ఎదుర్కోవాల్సిన పరిస్థితుల వల్ల ఆ బిచ్చగత్తెకి బతకాలన్న ఆశ కూడా చచ్చిపోయిందని చెప్పి కవి కరుణారసాన్ని ఏరుత్తై పారించాడు.

'కవితా! ఓ కవితా!' గీతిక లో

"కాలువ వీథులలో జారిపడి
కదలుక్షీణ బాలిక
ఆగుబోవు వృత్తావృత్తాలాపన!
ప్రేలాపన!
కడుపు దహించుకుపోయే
పడుపుకత్తె రాక్షసరతిలో
అర్థనిమీలిత నేత్రాల
భయంకర బాధల పాటల పల్లవి!
— — —
సమ్మెకట్టిన కూలీల,
సమ్మెకట్టిన కూలీల భార్యల, బిడ్డల
ఆకటి చీకటి చిచ్చుల
హాహాకారం! ఆర్తారావం!"

అనే పంక్తుల్లో కరుణారసానికి సంచారి భావమైన దైన్యం కన్పిస్తుంది.

"అవేలే, పేదల గుండెలు!
అశ్రువులతో నిండిన కుండలు!
శ్మశానమున నశీకాంతులలో
చలిబారిన వెలి రాబందులు!"

C

~~అటువంటి~~ "పేదలు" ఖండిక కూడా కరుణారసప్లావిత మైనదే.

D

"జగన్నాథుని రథచక్రాలు" ఖండిక లో కూడా 'దగపడిన తమ్ములు' బాధలు, గాథలు ఆ భావాన్ని కలిగించేలా కవి వర్ణించారు.

~~సానుభూతి లో కలిగించేది అభ్యుదయ~~ కవిత్వం కాదు. కరుణాన్ని వీర రసం వైపు మళ్లించడం లోనే 'అభ్యుదయం' ఉంది! Very good

వీరం ఉత్సాహ మూలకం. ఉత్సాహం ఆశాప్రగతి వల్ల పొంగులెత్తుతుంది. ⊗ 'మహాప్రస్థానం' లోని గేయాలలో చాలాభాగం వీర రౌద్ర రసభరితములు. అందుచేత ఆ రసములకనుగుణమైన ఓజస్సు గల శబ్దాల్ని శ్రీశ్రీ ఎంచుకున్నాడు. జవం, జీవం, కండ, గుండె గల శబ్దాలను ఏరుకొని వాని చేత కసరత్తులు చేయించాడు ఫలితంగా రసవృష్టులు కురిపించాడు.

⊗ మ. ప్ర. లోని అనేక గేయాలలో (P.T.O)
నిర్వేదం విషాదం వల్ల ఆశాభావం
[illegible] వల్ల అవి ఉత్సాహం కలిగిస్తాయి.

"కదం త్రొక్కుతూ,
పదం పాడుతూ,
హృదంతరాళం గర్జిస్తూ —
పదండి పోదాం,
వినబడలేదా
మరో ప్రపంచపు జలపాతం ?"

"నెత్తురు మండే
శక్తులు నిండే
సైనికులారా! రారండి
హరోం! హరోం హర
హర! హర! హర! హర!
హరోం హరా! అని కదలండి!"

ఈ పంక్తుల్లో చలం అన్నట్లు

(1) 'యువక హృదయాలకి, నూతన యుగ నిర్మాణానికి background music క్రింద, marching band కింద, ~~కొత్త రక్తాన్ని~~ కదను తొక్కించే సంగీతం' వినబడుతుంది. ఉత్సాహం, ఆవేశ కెరటం లా ఉవ్వెత్తున పైకెగుస్తుంది.

(2) 'జయభేరి' గీతిక లోని

"నే నొక్కణ్ణే
నిల్చిపోతే —
చండ్రగాడ్పులు, వానమబ్బులు, మంచుసోనలు

భూమి మీదా
భస్మీపటలాలౌను!

\- - - -

ఉగ్గుబ్బ పగిలిపాయు
శిఖరాలు విర్గిళ్లే
మహాప్రళయం జగం నిండా
ప్రగల్భిస్తుంది! "

అన్న పంక్తుల్లో వీర రసానికి సంచారి భావాలైన క్రోధం, ఆవేశం, ఉగ్రత మొదలైనవి కనిపిస్తాయి.

'ఆక్రోశం' (3) గేయం లో

"కనకదుర్గ చండ సింహం
జూలు దులిపి,
ఆవులించింది!
ఇంద్రకీలాద్రి మదపుటేనుగు
ఘీంకరిస్తూ
సవాల్ చేసింది! "

అనే పంక్తుల్లో క్రోధం, ఆవేశం అనే సంచారి భావాలు కనిపిస్తాయి.

"నందికేశుడు రంకె వేస్తూ
సంగడాలను
కదిపి గెంతేడు! "

అనే పంక్తుల్లో వీరరస స్థాయీ భావమైన ఉత్సాహం ఉరకలేస్తుంది.

'ప్రతిజ్ఞ' లోని

"ఘర్మజలానికి
ధర్మజలానికి
ఘర్మజలానికి ఖరీదు లేదోయ్!"

"విలాసవిహీనుల, విషాదభగ్నుల
తీరనికష్టే తరాజు లేదోయ్!"

"అనాథులంతా
అభాగ్యులంతా
దీర్ఘశ్రుతిలో, తీవ్రధ్వనితో
విప్లవశంఖం వినిపిస్తారోయ్!"

(4) ఈ పంక్తుల్లో ఉత్సాహ భావం తొంగిచూస్తుంది.

'నవకవిత' లోని

"రాబందుల రెక్కల చప్పుడు
పయోధర ప్రచండ ఘోషం
ఝంఝానిల షట్కధ్వానం"

'జ్వాలా తోరణం' లోని

"ఏదేమి లోకం మార్చానీయని
పదాఘాతములను ప్రతిధ్వనించగ
కురుక్షేత్రమున యుద్ధ వ్యాధులు
గదాఘాతముల గజగజలాడగ"

(5) పంక్తులలో వీరరస ప్రధానమైన ఉదాత్త భావం వ్యక్తమౌతుంది.

మహాప్రస్థానం కావ్యం లో ఉత్సాహాత్మక స్థాయీభావం
(5)
ఉరకలెత్తిన గీతాల్లో 'గర్జించు రష్యా' ఒకటి.

"గర్జించు రష్యా!
గాండ్రించు రష్యా!
పర్జన్యశంఖం పలికించు రష్యా!
దౌర్జన్యరాజ్యం ధ్వంసించు రష్యా!
లేలే, రష్యా!
రా రా, రష్యా!
రష్యా! రష్యా! రష్యా! ఓ రష్యా!"

ఆవేశం, ఉత్సాహం పలికించేందుకు కవి
భావాలని పద పునరుక్తి చేశారు

"రా రా రా, రష్యా!
లే లే లే, రష్యా!
రష్యా! రష్యా! రష్యా! ఓ రష్యా!"

అంతే గాక ఈ పునరుక్తి ఒక చోట రావడం
గాక గీతం లో పలుమార్లు పునరావృతమై ఆవేశం, ఉత్సాహ
భావాల్ని గీతం ఆద్యంతం ఏకధాటి గా కొనసాగించడం లో
వీరరస సిద్ధి కలుగుతుంది.

(6)
'జగన్నాథుని రథచక్రాలు' గీతం లో కూడా
కవి ఈ పద పునరుక్తి ద్వారా ఆవేశం, ఉత్సాహం
తెప్పించడం చేశారు.

" జగన్నాథ
జగన్నాథ
జగన్నాథ రథచక్రాల్!
జగన్నాథుని రథచక్రాల్!
రథచక్రాల్
రథచక్రాల్
రథచక్రాల్, రథచక్రా
లొస్తున్నా యొస్తున్నాయి! "

పంక్తులు ఇందుకు ఉదాహరణ. ఈ గేయం లోనే

" సింహాచలం కదిలింది
హిమాలయం కదిలింది
వింధ్యాచలం పలికింది
సింహాచలం
హిమాచలం
వింధ్యాచలం, సంధ్యాచలం
మహాకనా వెలుగుతున్నాయి!
మహారథం కదులుతున్నది!
చూర్ణమాన
ఘూర్ణమాన
దీర్ణమాన శిలాశకలాల్
కిర కిర కిర తిరుగుతున్నాయి! "

పంక్తుల్లో పదాల పునరుక్తి ద్వారానే గాక

(7)

ఓజస్సు గల శబ్దాల్ని ఎన్నుకోవడం ద్వారా వీరరస స్ఫూర్తికి దోహదం చేసింది.

7

మహాప్రస్థానం లాటి అగ్ని గీతాలు చదువు-
తుంటే చాలా అన్నట్లు 'ఇవి మాటలు కావు,
అక్షరాలు కావు — ఉద్రేకాలు, బాధలు, యుద్ధాలు — ఆయన
(శ్రీశ్రీ) హృదయం లోంచి మన హృదయం లోకి
direct గా పంపిన ఉత్సాహాలు, నెత్తురు కాలువ
లనిపిస్తుంది'.

మరికొన్ని గీతాల్లో 'దిక్కులేని దీనుల
మూగవేదన, కాలి కింద నలిగిన చీమల కాళ్ళ
విరిగిన చప్పుడు, నీళ్ళు లేక ఎండిపోతున్న గడ్డిపోచ
ఆర్తనాదం' వినిపిస్తాయి.

వెరసి మహాప్రస్థానం శంఖారావం
వీర కరుణ రసాలను నిక్షిప్తం చేసుకున్న అభ్యుదయ
కవిత్వ సుమం.

"శ్రీశ్రీ అనంతర మార్క్సిస్టు వాది ననుకొన్ననూ
మహాప్రస్థానంలో భావకవిత్వ వాసనలు పోలేదు"
— పరిశీలించునది.

తెలుగు సాహిత్య చరిత్రలో అభ్యుదయయుగ సారథి గా కీర్తికెక్కిన వాడు శ్రీశ్రీ. భావకవి గా "ప్రభవ" అభ్యుదయకవి గా "మహాప్రస్థానం" విప్లవకవిగా "ఝుంఝు" రచించి కవితా ప్రస్థానం లోని మూడు దశల్ని దాటిన ఘనుడాయన.

(1928 లో అచ్చయిన 'ప్రభవ' శ్రీశ్రీ భావకవిత్వ నీడ దాటి అభ్యుదయ కవిత్వపు ఎండలోకి ప్రవేశించడానికి తోడ్పడిన రచన. దీని తర్వాతే శ్రీశ్రీ అభ్యుదయకవి గా మహాప్రస్థానం చేశాడు.) అయితే ఆనాటి మహాప్రస్థానం లో భావకవిత్వ వాసనలు పోలేదని పలువురు విమర్శకులు అభిప్రాయ పడ్డారు. భావకవిత్వ లక్షణాలు మహాప్రస్థానం లో తొంగి చూసే వైనాన్ని క్రింది విధంగా పరిశీలించవచ్చు.

* కవి హృదయములో తటిల్లత వలె అప్రయత్నంగా మెరసిపోయిన భావముల అక్షరాకృతియే భావకవిత్వమని శ్రీశ్రీ గారు భావించారు.

(1) భావకవిత్వానికి ముఖ్య లక్షణం ఆత్మాశ్రయత్వం. కవి తన అనుభూతులను, భావాలను నేరుగా తానే వెల్లడిస్తాడు. పరులచేత అనుభవింపచేయటానికి వీలున్న స్వీయానుభవాలనే కవి ఆత్మాశ్రయరీతిలో కవితలో ఉదాత్తీకరించి కావ్యమయం చేస్తాడు.

(శ్రీశ్రీ) 'జయభేరి' లో

"నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను!

— — — —

నేను సైతం
భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను!"

అంటూ తన అనుభూతిని, తన ~~ఆశయాల్ని~~ పాఠకులతో పంచుకుంటాడు. ~~అయితే~~ ఇది వ్యక్తి చైతన్యం సమూహ చైతన్యంగా పరిణమిస్తున్న భావజాలమని తెలుస్తుంది.

(శ్రీశ్రీ) రాసిన 'ఆః!' కవితాశ్రయ కావ్యానికి చక్కని నిదర్శనం.

"నిప్పులు చిమ్ముకుంటూ
నింగికి నే నెగిరి పోతే
నిబిడాశ్చర్యం లో వీరు -
నెత్తురు క్రక్కుకుంటూ
నేలకు నే రాలిపోతే
నిర్దాక్షిణ్యంగా వీరే —"

అంటూనే కవి సమాజం తన పొగడ్తల్ని, పైపూతల పట్ల చూపే ప్రతిచర్యని వెల్లడించాడు.

'ఉద్యోగం' సినిమా కోసం ఆత్రేయగారు ప్రతిబింబింపచేశారు.

" నీ సంగీత నిశ్శబ్దంలో
నా జీవన నిర్వాణంలో
నీ మదిలో డోలలు ఊగె
నా హృదిలో జ్వాలలు రేగె
నీ తలపున తేనెలు పొంగె
నా వలపున బాకులు దూసె — "

ఈ పంక్తుల్లో విఫల ప్రేమ గురించి కవి వ్యక్తీకరించాడు.

(2)

భావకవిత్వానికి ప్రకృతి కీ గాఢమైన బంధం పెనవేసుకుపోయి ఉంటుంది. ఆత్రేయ కవితల్లో పలుచోట్ల ప్రకృతి తొంగిచూస్తుంది.

'జయభేరి' లోని ఈ క్రింది పంక్తుల్లో

" నీ నాట్యకళలో ధాత్రి నిండా
నిండిపోయా —
నా కుమారుడా కోరగానే
లోకమంతా కళ్ళలోనే
నా కుమారుడా లాగ మిగిలావు! "

లోకమంతటా కాళ్ళుపడె
చప్పుడేయు మాటలాడని

ప్రకృతి లో లీనమవ్వాలని భావకవి పడే తపన లాంటి తపన గోచరిస్తుంది.

'శైశవగీతి' శీర్షికలో సైతం

" గరికపూచు పైదానాల్లోనూ
తామరపూవుల కోనేరులలో
పంటచేలలో బాటసారుల్లో
— — —
ఎక్కడ చూస్తే అక్కడ మీరే "

అన్న ప్రకృతి వర్ణనలు కన్పిస్తాయి. ఇదే శీర్షికలో 'ఋతువుల రాణి వసంతకాలం' 'కొంగు వృషభముల ఆవాసం గ్రీష్మం' 'చలి వణికించే శైశిర కాలం' అని ప్రకృతి చలనాన్ని కూడా కవి వర్ణించడం భావకవిత్వ ఛాయల్ని చూపుతుంది.

భావకవిత్వం తెలుగు సాహిత్యానికందించిన గొప్ప సంపద 'పదచిత్రాలు', 'భావ చిత్రాలు'. ఇవి మాటల బొమ్మలు. (3) శ్రీశ్రీ సైతం మహాప్రస్థానంలో అక్కడక్కడా ఇలా మాటలతో బొమ్మలు గీశాడు.

'ఒకరాత్రి' శీర్షికలో

" ఆకాశపు ఎడారిలో కాళ్ళు తెగిన
ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి! " అలాంటి పదచిత్రమే!

భావకవిత్వంలో ప్రకృతిలో ఎవరూ గమనించని చిన్నచిన్న విషయాలే (4) మూలంగా ఆధారం చేసుకొని వర్ణించిన

ఖండికలు అనేకం. మచ్చుకు కవికొండల వెంకటరావు

" దారుల్ని వుంటాయి
దారంట గడ్డి నిక్కొని వుంటాయి
— —
బళ్ళు నడుస్తు వుంటే
చుక్కలు పొడుస్తు వుంటే
మెల్లగ నొచ్చుమంటాయి" అని 'గడ్డిపూలు' ని

గురించి రాశారు. శ్రీశ్రీ కూడా ఇదే ధోరణిలో

" రొట్టెముక్కా, అరటితొక్కా, బల్లచెక్కా
నీవేపే చూస్తూ వుంటాయ్!
తమ లోతు కనుక్కోమంటాయ్!" అని

కవిత్వావేశం ఉంటే అన్నీ కవితామయమేనని చాటారు.

" ఏదియె అపూర్వ మధుర శక్తి స్ఫురియించునో అర్థములుగాని భావములు" అని కృష్ణశాస్త్రి చెప్పారు. ఈ 'అస్పష్టత' (5) భావకవిత్వ లక్షణాల్లో ఒకటిగా చెప్పొచ్చు. శ్రీశ్రీ 'మహాప్రస్థానం' కవితా సంపుటిలో అస్పష్టత పలు ఖండికల్లో కనిపిస్తుంది. 'ఒకరాత్రి' ఖండికలో

" గగనమంతా నిండి, పొగలాగ క్రమ్మి
బహుళ పంచమి జ్యోత్స్న
భయపెట్టు నన్ను!
— — — —
విశ్వమంతా నిండి, వెలిబూది పోలె
బహుళ పంచమి జ్యోత్స్న భయపెట్టు నన్ను!"

పై పంక్తుల్లో ఏదో భయాన్ని కలిగించే భావమైతే ఉంది గాని అది ఇదీ అని స్పష్టంగా చెప్పలేని అస్పష్టత కనిపిస్తుంది.

'దేని కొరకు' ఖండికలో

"వేళకాని వేళలలో వేసవికాని వాయువులలో
దారికాని దారులలో కొనసాగని కాంక్షలలో
- - - - - -
నీలోనే నీ వేదో ఆలపించుతున్నావ ?
ఆనవాలురావ ! " అనే పంక్తుల్లో కూడా ఇలాగే అస్పష్టత గోచరిస్తుంది.

(6)

భావకవిత్వంలో సౌందర్యారాధన ప్రముఖలక్షణమని చెప్పవచ్చు. శ్రీశ్రీ పై కూడా ఈ ప్రభావం ఉంది. కాని అతడు ఆరాధించినది శ్రమైక సౌందర్యాన్ని. 'ప్రతిజ్ఞ' ఖండికలో

'శ్రమైక జీవన సౌందర్యానికి
సమానమైనది లేనే లేదని' చాటి చెప్పాడు.

'మానవుడా' ఖండికలో

" సౌందర్యం ఆరాధించేవాడా!
కళలలో శిల్పంలో
పురుగులో, పుష్పంలో
మెరుపులో, మేఘంలో
సౌందర్యం ఆరాధించేవాడా! " అని సౌందర్యారాధనా లక్షణాన్ని వెల్లడించాడు.

భావకవి ప్రేయసి కోసం తపన పడటం కన్పిస్తుంది. శ్రీశ్రీ కూడా అక్కడక్కడా ఆ ఛాయలు ప్రదర్శించాడు. "అద్వైతం" ఇందుకు ఉదాహరణ.

~~శ్రీశ్రీ [illegible] [illegible] "[illegible]!" [illegible]~~

~~" నీవై బ్రదుకే ఒక తపస్సై~~
~~వేదుకాడే నిమిషాలందున నిశాలందున~~
~~ఎటు నే చూసిన చటులాలంకారపు~~
~~మలు మాయల నటనలలో~~
~~నీ రూపం కూరానందున~~
~~నా కనులకు కటిలో చీకటిలో~~
~~ఒక్కడనై ప్రశ్నిన రోజులు లేవా? "~~

భావ కవిత్వం లోని ప్రణయ కవిత్వం ~~'అద్వైతం'~~

~~అనే~~ పంక్తులు అందుకు నిదర్శనం.

భావకవితా శిఖరమైన కృష్ణశాస్త్రి గారి (7) ప్రభావం శ్రీశ్రీ పై ఎలా ఉందో వివరిస్తూ ఆరుద్ర గారు 'సమగ్రాంధ్ర సాహిత్యం' లో క్రింది ఉదాహరణ ఇచ్చారు. 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం'

కృష్ణశాస్త్రి గారి 'నా విరుల తోట' గీతిక లో

" నా విరుల తోట పెంచిన కుసుమ నాకై
పవడపు గులాబి మొగ్గ
— — — —
అప్పుడు నా వెర్రి చూపు నా యలుక లేని
చూస్తూనే మోడు బ్రతుకును బాసి, యొగ్గ

కోకిలమ్మ కోయని యేడ్చు కంఠము నెత్తు!
మా కొరకు దారి చూయెడు మందపవను
డొకడు జాలిగ నాకై నిట్టూర్పు విసరె!"

ఈ పద్యానికి శ్రీశ్రీ 'భిక్షువర్షీయసి' కి ప్రత్యక్షంగా గాక వైరుధ్యాలలో పోలికలున్నాయి.

" ఆ అవ్వే మరణిస్తే
ఆ పాపం ఎవ్వరిదని
వెర్రిగాలి ప్రశ్నిస్తూ
వెళ్ళిపోయింది!

ఎవరూ లేరే కరుణించుటకూ
ఏమీ చేతను శక్తి
ఒక ఈగను పడవేయుటకు
లోందరగా లోలోనె లోంచి "

'కృష్ణశాస్త్రి గారి 'మందపవనుడు' శ్రీశ్రీ గారి 'వెర్రిగాలి' అయింది. శాస్త్రి గారి 'కోకిల' బదులు శ్రీశ్రీ గీతంలో ఎవరూ లేని ఆమె దిక్కు ఇల్లాలు కల్పిస్తారు. స్థూలదృష్టికి కనబడదు గాని సూక్ష్మంగా పరిశీలిస్తే నిర్మాణ విధానాలలో ఈ గీతాల మధ్య ఉన్న

నిరాశగా విధానాలని వైరుధ్య సంకేతాలు కనబడుతాయి, శ్రీశ్రీ గారు వ్యక్తీకరించారు.

(8)

భావకవిత్వంలో త్యాగతత్త్వం

కనిపిస్తుంది. శ్రీశ్రీ 'జయభేరి' ఖండిక లో సైతం

" నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను!
నేను సైతం
విశ్వవృష్టికి
అశ్రువొక్కటి ధారపోశాను! " అన్నప్పుడు శ్రీశ్రీ

విప్లవం కోసం కవి చేయదలుచుకున్న త్యాగతత్త్వం ప్రతిఫలిస్తుంది.

(9)

భావకవిత్వ లక్షణాలలో ప్రధానమైనది 'స్వేచ్ఛా ప్రియత్వం'. భావకవి సంప్రదాయ సంకెళ్ళనుండి విడివడాలని స్వేచ్ఛగా విహరించాలని కోరుకుంటాడు. శ్రీశ్రీ కవితల్లో సైతం ఈ స్వేచ్ఛా ప్రియత్వం కనిపిస్తుంది. 'కవితా! ఓ కవితా!' ఖండిక లో

" శబ్దాలవంటి నిఘంటువుల వంటి
వ్యాకరణాల సంకెళ్ళు విడిచి

ఛందస్సుల నిష్ప పరిష్వంగం వదలి– "

స్వేచ్ఛగా కవిత్వం సృష్టి చేయాలని శ్రీశ్రీ భావించాడు. ప్రాచీన పద్యాలు, ఛందస్సులు కాదని కావ్య ప్రక్రియను వలదని నూతనంగా ఖండకావ్య ప్రక్రియను చేపట్టింది భావకవిత. ఆ ప్రభావం లోనే శ్రీశ్రీ 'మహాప్రస్థానం' ఖండకావ్య సంపుటిగా వెలయించాడు. వచన కవిత్వాన్ని, మాత్రా ఛందస్సును ఆదరించి పద్యాల స్థానంలో గేయాలు వినిపించాడు.

'మహాప్రస్థానం' ఖండికలో

" నదీ నదాలూ,
అడవులు, కొండలు
ఎడారులా మనకడ్డంకి ?
— — —
మరో ప్రపంచం
మరో ప్రపంచం
ధరిత్రి నిండా నిండింది " అనే పంక్తుల్లో స్వేచ్ఛగానం

ఎన్ని ఆటంకాలైనా ఎదుర్కోగలమని చెప్తాడు. స్వేచ్ఛా-సమానత్వాలు నిండిన 'మరో ప్రపంచం' కోసం స్వేచ్ఛాలోకం కోసం కవి పరితపిస్తాడు.

భావకవిత్వచ్ఛాయలేవిధంగా 'మహాప్రస్థానం' కవితా సంపుటిలో లోపించినా దాని ఆత్మ మాత్రం మార్క్సిజమే!

భావకవిత్వ లక్షణాలలో ఒకటి ~~నిరాశావాదం~~.

~~ఆశావాది~~ ఆశావాది కవి అయిన శ్రీశ్రీ కూడా

'మనమంతా బానిసలం
గానుగలం, పీనుగలం
వెనుక దగా, ముందు దగా
కుడి యెడమల దగా దగా'

లేదు సుఖం, లేదు సుఖం
లేదు సుఖం జగత్తులో!
బ్రతుకు వృథా! చదువు వృథా!
కవిత వృథా! వృథా, వృథా!

అని 'చేదుపాట' పాడడం భావకవిత్వ ప్రభావం వలననేమో అనిపించక మానదు.

శ్రీశ్రీ భావచిత్రములను విడిగా తీసి చూస్తే సామాన్యాలు కావు. కొన్ని గేయములలో మాత్రము మిగిలిన కవుల ప్రమేయమంతగా లేని స్వచ్ఛమైన భావనాశక్తి ప్రజ్వరిల్లినది. 'ఒకరాత్రి' అన్న గేయమిట్టిదే. బహుళ పంచమినాటి వెన్నెల గగనమంతయూ నిండి పొగవలె క్రమ్మి కవిని భయపెట్టింది. ఆకాశపు టెడారిలా ఇసుక తుఫాను రేగినది. అట్టి భయంకర స్థితిలో కొండ 'కంకాళబురుజు'లా కన్పించింది. కవి కి గతి కి గల సాదృశ్యము ను గుర్తించుకొని కొండ ను కవి వలె గాక కంకాళబురుజు వలె నున్నదని భావించుట చక్కని భావనాశక్తికి నిదర్శనము. ఈ గేయము లోనే ఉన్న

"ఆకాశపు టెడారిలో కాళ్ళు తెగిన
ఒంటరి ఒంటెలాగుంది జాబిల్లి"

అన్న ~~[illegible]~~ భావచిత్రము అద్వితీయమైనది. 'ఖండిక'లో విరహాలాపమును భరించుచున్న కవి కి నెలవంక 'వంపువేలిన కత్తి వలె' కనిపించింది.

[illegible] 'శైశవగీతి' ఖండిక లో

శ్రీశ్రీ నిసర్గరమణీయమైన భావనా శక్తి పలాకస్థలుని ...

చేరుతున్నది. 'కంచు వృషభముల అగ్నిశ్వాసం (రైళ్ల

రైళ్లు' అనుట ప్రగాఢ భావనాపటిమకు నిదర్శనం. కంచుతో

చేయబడిన వృషభములు రైళ్ల ఇంజనులతో పోల్చినాడు. ఆ

వృషభముల నోటి నుండి, ముక్కుపుటముల నుండి వేడిగాలి ప్రచండ

వేగ భయంకరముగా నుండును. 'అగ్నిశ్వాస' అను పదములో పదచిత్రముతో

పాటు భావన విశేషమైయున్నది.

<u>స్మృతి గీతాలు</u> : మిత్ర / ఆప్త స్మృతి 'అంకితం'

బాల్య స్మృతి 'శైశవ గీతి'

<u>Gist</u>

1) ఆత్మాశ్రయత్వం 'ఆః!' 'నా మది నీ గది గా' 'నీ మోవి కావి నీ...'
2) ప్రకృతి 'ఋతువుల రాణీ...' 'గరికపచ్చ...' 'ఒకరాత్రి'
3) ప్రణయ కవిత్వం 'అద్వైతం'
4) చిన్న చిన్న అంశాలే కవితా వస్తువులుగా గడ్డిపూలు > కాట్రేడుకొళ్ళు
5) భావుకత్వం ఒకరాత్రి < కరి కళేబరం / కాళ్లు తెగిన 'కంచు వృషభముల అగ్నిశ్వాసం'
6) అస్పష్టత 'దేని కొరకు' ఏకాంత ప్రియత్వం
7) స్మృతి గీతాలు 'అంకితం' 'శైశవ గీతి'

(10) <u>సౌందర్యారాధన</u>

8) స్వేచ్ఛా ప్రియత్వం 'స్మశానాల వంటి...'
9) ఆరుద్ర వైరుధ్య సామ్యాలు

మంద పవనుడు – వెర్రిగాలి
కోకిలమ్మ – కుక్క, బొండ

11) ప్రక్రియా పరంగా

మహాప్రస్థానం లో అభ్యుదయ కవిత్వ లక్షణాలు

Gist

Intro → సామాజిక-చారిత్రక నేపథ్యం for మ.ప్ర.
progressive poetry
Indian Progressive Writers Manifesto
Symbolism

(1) శ్రీమంతుల కొలువుల కష్టాలు, దుఃఖాలు --- వీటి వెనుక
సుఖపడేవర్గం మిగిలిన వాళ్ళని దోచుకోవడమే కారణమని చెప్పడం..
ఉదా: భిక్షువర్షీయసి, ఉన్మాది

(2) జగన్నాథుని రథచక్రాల ---
సంస్కరణ కాదు విప్లవం కావాలి

( ) పాత వ్యవస్థ కదలిపోవడం + కొత్తదానిలోంచి పెల్లుబుకుతూ రావడం +
పాత ప్రపంచంలో కొత్త వ్యవస్థ పుట్టడం...
ప్రభుత్వాలు పతనమవడం, పెద్ద వ్యాపార సంస్థలు కూలిపోవడం మొ॥
వాటి వినాశనం — సింహాసనం కూలింది
ఠారిండా ఠం ఠం

(3) "Proletariat has no Nation"
"Workers of the world Unite" --
దేశ చరిత్రలు

(4) కవిత్వ నిర్మాణంలో శబ్దాలంకార నవ్యత్వం ---

(5) రక్తం ఎందుకు వచ్చింది -- రక్తంలోని ఆ లక్షణాలే
మా ప్రపంచ లక్షణాలు

(6) భవిష్యత్తు దర్శనం --- "స్వాతంత్ర్యం సమభావం
పునాదులై --"

(7) వెల్లువెత్తిన దారి వ్యవస్థలని అన్యాయాన్ని తెలుపుతూ
'వాడు' లా "~~అందరం~~ కలిసి చేసిన --"

(8) సాంఘిక-శాస్త్ర చరిత్రల కార్మికుల పాత్రని విస్తృతం చేశారు
చెబుతూ తెను పైలం -- + ఎండాకాలం మండినప్పుడు

(9) ~~అందు~~ వల్ల చరిత్ర రచనా పద్ధతి మారాలని చెబుతూ
లాంగ్ మార్చ్ నిర్మాతలకి + భవిష్యత్తు దారి చూపించాం

(10) కార్మికుల సమ్మె

(11) సమ్మెలు తప్పక ఫలితాన్నిస్తాయని ఆశాభావం --- "నే నాకక్షి --"

(12) ఈ విషయం కోసం చేసే విప్లవ ప్రయాణం మరింత బలం
చేకూర్చిందని --- "పదండి ముందుకు" "దారి వాడుగా గుండె నెత్తురు --"

(13) విప్లవ మార్గం నుంచి తప్పుకునే వాడిని
"ఎగిరేటి ఓ ఉక్కడ --"
విప్లవ మార్గం వెంట వచ్చేవాళ్ళు
"నెత్తురు మండే"

(14) "గుండెల రెక్కల చప్పుడు"
-- షడ్దర్శనం

(15) ప్రతిజ్ఞ "శ్రామిక లోకపు
సౌభాగ్యానికి" కవిత్వం
రచించామని తర్వాతి తెలుగుదనా
కవులకి నిర్దేశం!

మ. ప్ర. కవితల్లోనూ కనపడుతుంది

మహాప్రస్థానం లోని అభ్యుదయ కవిత్వం

శ్రీశ్రీ రచనల్లో మకుటాయమానంగా నిలిచిన "మహాప్రస్థానం" ~~అభ్యుదయాంధ్ర సాహిత్య మార్గానికి~~ ఆంధ్ర సాహిత్యంలో ~~మహాకావ్యం~~ అభ్యుదయ కవిత్వానికి 'మానిఫెస్టో'.

భావకవిత్వమునకు తిరుగుబాటుగా, సామాజిక చైతన్యము పల్లవస్వానముగా, మార్క్సు వాదము ఆశయస్థానీయంగా, వస్తు ప్రాధాన్యము, వాస్తవిక దృక్పథము, మానవతావాదము, ప్రగతిశీలకమైన మార్పు ప్రధాన లక్షణములుగా తెలుగులో అభ్యుదయకవిత్వము ఆవిర్భవించింది / అవతరించింది. కవిత్వము ను జీవితమునకు చేరువగా తీసుకువచ్చి అభ్యుదయ కవిత్వమునకు భగీరథుడైనాడు శ్రీశ్రీ.

కొత్త ఛందస్సులో, సరికొత్త వస్తువులో శ్రీశ్రీ రాసిన

"నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధ నొక్కటి ఆహుతిచ్చాను!"

- - - - -

నేను సైతం
భువన భవనపు
బావుటానై పైకి లేస్తాను!"

అన్న 'జయభేరి' గేయంతో అభ్యుదయ కవిత్వానికి ద్వారాలు తెరిచింది. ఇది ఆత్మాశ్రయ రీతిలో వ్రాసిన గేయమైనను దీనిలోని వ్యక్తి చైతన్యము సామాజిక చైతన్యములో భాగస్వామి.

భావకవిత్వ ఉక్కు పిడికిలి నుండి బయటపడి భాషలో, భావంలో, ఛందంలో, పదబంధంలో, అలంకారంలో, ఉక్తి చమత్కారంలో కొత్త పోకడలు పోయి నూతన జగత్తును సృష్టించాడు శ్రీశ్రీ.

"కష్టజీవులకు, కర్మవీరులకు
నిత్య మంగళం నిర్దేశిస్తూ
స్వస్తి వాక్యములు సంధానిస్తూ
స్వర్ణ వాద్యములు సంరావిస్తూ
వ్యథార్త జీవిత యథార్థ దృశ్యం
పునాదిగా ...

ఉండాలి అభ్యుదయ కవిత్వానికి అభ్యుదయ రచయితల ప్రకటిత ప్రమాణాలను శ్రీశ్రీ చాటాడు.

అభ్యుదయ వాదానికి ముఖ్యమైన సామ్యవాద సిద్ధాంతం మహాప్రస్థాన గేయాలలో సామవేదంలా ధ్వనిస్తుంది. కార్మిక లోకపు కల్యాణం, శ్రామిక లోకపు సౌభాగ్యమే ఆశయంగా శ్రీశ్రీ తన అభ్యుదయ రచన గావించాడు.

"కావున - లోకపుటన్యాయాలూ
కాల్చే ఆకలి, కూల్చే వేదన
దారిద్ర్యాలూ, దౌర్జన్యాలూ
పరిష్కరించే, బహిష్కరించే
బాటలు తీస్తూ పాటలు వ్రాస్తూ"

నవ్య కవిత్వం రాస్తానని శ్రీశ్రీ చేసిన 'ప్రతిజ్ఞ', రాసిన ప్రతిజ్ఞ గేయం శ్రీశ్రీ కవిత్వానికి నా అభ్యుదయ కవిత్వానికి "మానిఫెస్టో" వంటిది. సామ్యవాద అంతిమ ధ్యేయమైన వర్గరహిత సమాజాన్ని మరో ప్రపంచంగా శ్రీశ్రీ చిత్రించి దాన్ని శ్రీశ్రీ తన అభ్యుదయాన్ని ఆవేశంతో ప్రతిపాదించాడు. కష్టం అంతా మించి సప్రయోజనంగా ఆయన రచనల్ని సాగించింది. చేరుకొనేందుకు "మహాప్రస్థానం" సాగించమంటాడు.

"మరో ప్రపంచం
మరో ప్రపంచం
మరో ప్రపంచం పిలిచింది! -

- - - -

కనబడలేదా మరో ప్రపంచపు
అగ్ని కిరీటపు ధగధగలు,
ఎర్ర బావుటా నిగనిగలు,
హోమజ్వాలల భుగభుగలు?"

మహాప్రస్థాన గేయం సంపుటానికి ముకుటాయమానముగా నిలిచిన ఈ గేయము తన్ను తరవాతలో అభ్యుదయ కవిత్వమునకు నాందీగీతముగా మారినది.*
ఈ మహాప్రస్థాన గేయం సామాన్యుల మనసులు దాకా

* జర్మన్ గీతం ప్రధానముగా వ్రాయబడిన ఈ 'మహాప్రస్థానము' ప్రపంచ ప్రజాగీతము. ఇందులో సైనికులు యుద్ధ సంబంధులు కారు. వీరు 'రక్తము పొంగులువారు' చూస్తు పడువారు — విశ్వశ్రామికులు. ఇందులో మరో ప్రపంచం ధరిత్రి నిండా నిండిన సమసమాజము.

ఉద్దేశించి వ్రాసిందయితే ఆయన 'దేశచరిత్రలు'
బౌద్ధికులానుద్దేశించి వ్రాసింది. ఇందులో వర్గ సంఘర్షణా
సిద్ధాంతాన్ని కవితా పరంగా చెప్పాడు.

"ఏ దేశ చరిత్ర చూసినా
ఏమున్నది గర్వకారణం ?
నరజాతి చరిత్ర సమస్తం
పరపీడన పరాయణత్వం."

ఈ గేయం లోనే మరోచోట శ్రీశ్రీ

"పరస్పరం సంఘర్షించిన
శక్తులలో చరిత్ర పుట్టెను"

అని గతితార్కిక భౌతికవాదాన్ని / వాద సారాన్ని
సూత్రప్రాయంగా సంధించాడు.

##

అధివాస్తవిక వాదము అభ్యుదయకవిత్వంలో అంతర్భాగము. దీనికి వ్యక్తావ్యక్త (Sub-conscious or Sub-conscious) స్వప్నావస్థ ప్రధానము, ఫ్రాయిడ్ మనోవిశ్లేషణా శాస్త్రము దీనికి వెన్నెముక వంటిది. శ్రీశ్రీ రచనల్లో సైతం ఈ అధివాస్తవికత వ్యంగ్యం, హాస్యం, అవహేళనల ద్వారా వెల్లడౌతుంది.

"మాయంటావా ? అంతా
మిథ్యంటావా ?
నా ముద్దుల వేదాంతీ !
ఏమంటావు ?

జమీందారు రోల్సు కారు
మాయంటావా ? బాబూ
ఏమంటావు ?

వంటి గేయాలు శ్రీశ్రీ రచనల్లో సర్రియలిజానికి ఉదాహరణలు.

శ్రీశ్రీ లక్ష్యించిన అభ్యుదయ మార్గం లో సంప్రదాయ బద్ధమైన ఆధ్యాత్మిక చింత లేదు. ఆధ్యాత్మిక దృష్టిలో జగం మిథ్య. మోక్షం నిత్యం. అభ్యుదయవాది దృష్టి [illegible] ఆర్థిక అసమానత్వం లో వర్గ సంఘర్షణాలలో కళ్ళ ఎదుట కనబడే వాస్తవ జగత్తు సత్యమంటాడు.

"పాలికాపు నుదుటి చెమట
కూలివాని గుండె చెరువు
బిచ్చగాని కడుపు కరువు
మాయంటావా ?"

అని మిథ్యావాదా ని కవ్విస్తూ ఎదురిస్తాడు శ్రీశ్రీ. అభ్యుదయ కవిత్వానికి 'వాస్తవిక వాదము' అతి ముఖ్యము. అది ఇందులో ప్రతిఫలించింది.

అభ్యుదయ వాదం అందించిన ప్రధాన భేదం వస్తువు కు సంబంధించింది. మార్క్సిస్టు భౌతికవాదం, వాస్తవికతా వాదాల చే ప్రభావితుడైన శ్రీశ్రీ అన్న 'ఋక్కులు' గేయం లో

~~add~~
~~[illegible]~~ here

"కుక్కపిల్లా, అగ్గిపుల్లా, సబ్బుబిళ్ళా
హీనంగా చూడకు దేన్నీ!
కవితామయమేనోయ్ అన్నీ!"

అప్సరసలు, స్వర్గం, నందనవనం మొ|| అతీంద్రియ వస్తువులు, పూలు, సెలయేళ్ళు మొ|| అందమైన వస్తువులే గాక జుగుప్సాకరమైన వస్తువులు కూడా కావ్య వస్తువులుగా స్వీకరించవచ్చునని అభ్యుదయ దృక్పథాన్ని చెప్పాడు శ్రీశ్రీ. 'కాదేదీ కవితకనర్హం' అన్నది అతని అభిమతం.

మానవతావాదము అభ్యుదయ కవిత్వానికి ఒక లక్షణము. అభ్యుదయవాదము శాంతి ప్రియత్వాన్ని ప్రదర్శిస్తుంది.

(2)

"స్వాతంత్ర్యం
సమభావం
సౌభ్రాత్రం
సౌహార్దం
పునాదులై ఇళ్ళు లేచి
జనావళికి శుభం పూచి
శాంతి, శాంతి, శాంతి, శాంతి
జగమంతా జయిస్తుంది!"

అని శ్రీశ్రీ సైతం తన శాంతి కాముకత్వాన్ని అభ్యుదయ ధోరణిలో ప్రదర్శించాడు.

అభ్యుదయ వాదికి రచన అలంకారం కాదు. శిల్పం కాదు. ఆచరణకు, అవగాహనకు తోడ్పడే వాఙ్మయోపకరణం లేదా ప్రచార సాధనం. అభ్యుదయ వాదం కవిత్వాన్ని, సాహిత్యాన్ని సామాజిక దర్శనం మూలాలుగా ప్రతిపాదించింది. అందుకే విప్లవ ప్రబోధం, (3) యదార్థ జీవిత చిత్రణం ద్వారా సమాజం పై, సత్యం జరుగుతున్న అన్యాయం పై అవగాహన ఏర్పరచ యత్నిస్తుంది అభ్యుదయ కవిత్వం.

"కూటి కోసం, కూలి కోసం
పట్నం లో బ్రతుకుదామని
— — — — —
జ్వరం వస్తే,
భయం వేస్తే,
ప్రలాపిస్తే- "

అంటూ పట్నం లో దారితప్పిన బాటసారి వ్యధా భరిత జీవితాన్ని కళ్ళముందుంచుతాడు.

"దారి ప్రక్క, చెట్టు క్రింద,
ఆరిన కుంపటి విధాన
కూర్చున్నది ముసిల్దొకతె
— — — —
"ఆ అవ్వే మరణిస్తే
ఆ పాపం ఎవ్వరిది" దని

అందర్నీ ప్రశ్నిస్తాడు (శ్రీశ్రీ). ప్రపంచం బాధంతా

తన బాధ గా చేసుకుని ఆ బాధా పరివర్తనానికి
అభ్యుదయ దృక్పథం లో సాహిత్యాన్ని ఆయుధంగా
వాడాడు శ్రీ శ్రీ.

కాల్పనిక/
అభ్యుదయ కవిత్వం అతీంద్రియ సౌందర్యం
కంటే సామాజిక (4) సౌందర్యం గొప్పదని భావిస్తుంది.
అందుకే శ్రీ శ్రీ

“శ్రమైక జీవన సౌందర్యానికి
సమానమైనది లేనే లేదని” చాటి చెప్పాడు.

మహాప్రస్థానం లో అభ్యుదయోదయాన్ని
గురించి శ్రీ శ్రీ యే స్వయంగా ఇలా చెప్పారు.

“ నేడే, ఈనాడే, ఈనాడే
జగమంతా బలి వితర్ది!   వితర్ది = వేదిక
నరజాతికి పరివర్తన!
నవజీవన శుభ సమయం!
అభ్యుదయం! ”

అభ్యుదయ కవిత్వ లక్షణం గా చెప్పబడే

(5) విప్లవ ప్రబోధానికి మహాప్రస్థానం లోని శబ్దశక్తి తో నిండిన, ఆవేశం తో కూడిన పలు గేయాలు దర్పణాలుగా నిలుస్తాయి.

"పదండి ముందుకు!
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం, పైపైకి!
ఎముకలు క్రుళ్ళిన
వయస్సు మళ్ళిన
సోమరులారా! చావండి!
నెత్తురు మండే,
శక్తులు నిండే
సైనికులారా! రారండి!

హరోం హరోం హర!
హర! హర! హర! హర!
హరోం హరా! అని కదలండి!"

కదం త్రొక్కుతూ, పదం పాడుతూ సాగే ఈ గీతం మార్చింగ్ బాండ్ కు అనువైన గతి లో సాగుతున్నట్లు అనిపించే అద్భుత విప్లవ ప్రబోధ గేయం.

ప్రగతి శీలకమైన మార్పు ను కోరేది అభ్యుదయ కవిత్వం. శ్రీశ్రీ కోరుతున్న ఈ ప్రగతి

సమసమాజ స్థాపన దిశగా సాగేది. అందుకోసమే
(శ్రీశ్రీ) అన్నాడు / అంటాడు

"మీ కోసం కలం పట్టి,
ఆకాశపు దారులంట
హడావుడిగ వెళిపోయే
అరుచుకుంటు వెళిపోయే
జగన్నాథుని రథచక్రాల్!
రథచక్ర ప్రళయ ఘోష
భూమార్గం పట్టిస్తాను!
భూకంపం పుట్టిస్తాను!"

(శ్రీశ్రీ) "మహాప్రస్థానం" అడుగడుగునా
అభ్యుదయ కవిత్వం ఆ నించి కదిలేది, కదిలించేది,
పెనునిద్దుర వదిలించేది, ముందుకు నడిపించేది,
పరిపూర్ణపు బ్రతుకిచ్చేది. అందుకే ఆయన అభ్యుదయ
కవిత్వానికి పట్టుగొమ్మ / అభ్యుదయ యుగకర్త.

మహాప్రస్థానం లోని అభ్యుదయ కవిత్వం

Introduction : 1930 తర్వాత ఒక దశాబ్దము పాటు ఆంధ్ర సాహిత్యలోకము నుత్తేజిత మొనర్చిన అభ్యుదయ కవిత్వోద్యమ మూలవిరాట్టు శ్రీశ్రీ.
శ్రీశ్రీ యొక్క 'మహాప్రస్థానం' నే ఆ సంపూర్ణ అభ్యుదయాంధ్ర సాహిత్యమునకు నాందీగ్రంథమని చెప్పవచ్చు.

బూర్జువా చరిత్రకారులు దేశ చరిత్రలను వివిధ దేశముల మధ్య జరిగిన యుద్ధముల పరంపరలుగా చిత్రించారు. చరిత్రను ఈ దృక్పథం లో చూడటాన్ని మార్క్సిజము సమర్థించదు. శ్రీశ్రీ యీ దృక్పథమును

'ఏ యుద్ధం ఎందుకు జరిగెనో
ఏ రాజ్యం ఎన్నాళ్ళుందో
తారీఖులు దస్తావేజులు
ఇవి కాదోయ్ చరిత్ర కర్థం'

'నైలునది నాగరికతలో
సామాన్యుని జీవన మెట్టిది
తాజ్ మహల్ నిర్మాణానికి
రాళ్ళెత్తిన కూలీ లెవ్వరు'

అను చరణములలో స్పష్టముగా వెల్లడించినాడు

పాలక వర్గ మెప్పుడు పాలిత వర్గమును పీడించుచునే యుండును. దీనినే శ్రీశ్రీ

'నరజాతి చరిత్ర సమస్తం
దరిద్రులను కాల్చుకతినడం'

అని వ్యాఖ్యానించినాడు.

'ధనవంతుల పన్నాగాలూ
ఏంకానా! ఇకపై చెల్లవు'

అని పెట్టుబడిదారీ వర్గమును ప్రతిఘటించినాడు. పెట్టుబడిదారీ వ్యవస్థలోని దోపిడీ విధానమును నిర్మూలించుటకై విప్లవకారులందరు ఏకము కావలెనన్న మహత్తర ప్రబోధ ప్రభాతము శ్రీశ్రీ

'చీనాలో రిక్షావాలా
చెక్ దేశపు గనిపనిమనిషి
ఐర్లాండున ఓడ కళాసీ
అణగారిన అర్తులందరూ —
హాటెన్ టాట్, జూలూ, నీగ్రో
ఖండాంతర నానాజాతులు
చారిత్రక యథార్థ తత్త్వం
చాటిస్తారొక గొంతుకలో'

అని విప్లవకారుల సమష్టి చైతన్యమును స్ఫూర్తి గానము చేసినాడు.

విప్లవము అభ్యుదయమునందంతర్భాగము. అట్టి విధముననె విప్లవమునకు సంకేతము లగుచుండును. పాలకుల వ్యతిరేకముగా

పాలితులు చేసిన తిరుగుబాటును ప్రచారం 'గోడ' ఖండికలో వ్యంగ్యంగా సూచించినాడు శ్రీశ్రీ

'కనకదుర్గ చండసింహం జూలు దులిపి ఆవులించింది ఇంద్రదేవుని మదపుటేనుగు ఘీంకారస్వనం చేసింది' అన్న పదాలలో దేవతల వెనుక వాహనములు వారిపైన తిరుగుబాటు చేసినట్లు ధ్వనింపబడినది. రాజ్యవ్యవస్థ శిథిలమై క్రొత్త వ్యవస్థను ప్రసవించునన్న మార్క్స్ ప్రవచనము

'ప్రతి వ్యక్తికీ పురిటి నొప్పులు, క్రొత్త సృష్టిని స్ఫురింపజేసి' అను చివరి పంక్తిలో బోధింపబడింది.

'నీడలు' లో నీడలను యుగయుగాల బాధితులు, నరనరాల రాపిడిలో 'బక్కచిక్కి బిక్కచచ్చిన పేదవారి ప్రజల బాధలకు సంకేతములుగా చిత్రించినాడు. 'వ్యత్యాసం' లో భాగ్యవంతులకు. నిర్భాగ్యులకుగల వ్యత్యాసమును తేల్చి చూపినాడు 'జగన్నాథుని రథచక్రాలు' లో జరగనున్న జరుగుచున్న అన్ని యుగాల సామ్యవాదయుగ విప్లవశక్తి అవతరించుచున్నదని వ్యక్తీకరించినాడు. పతితులు భ్రష్టులు, బాధాసర్పదష్టులు మున్నగువారలు తొలగిపోక స్వాతంత్ర్యము, సౌహార్దము, సమభావము పునాదులుగా నూతనలోకము ఉదయించునని అభ్యుదయం

~~[illegible]~~

ఆశా సంగీత మాలపించునాడు.

సినారె చెప్పిన అభ్యుదయ కవిత్వ లక్షణాలు

1) వర్గ సంఘర్షణ top priority
2) విప్లవ ప్రబోధం
3) యుద్ధ వ్యతిరేకత శాంతి ప్రియత
4) సమ సమాజ నిర్మాణం (మరో ప్రపంచం)

old

మహాప్రస్థానం - ప్రతీక వాదము
(Symbolism)

"A Symbol is the verbal parallel to a pattern of experience" అని Keneth Berke అన్నాడు. సింబాలిజము 20 వ శతాబ్ది కి పూర్వమే ఫ్రాన్సులో మొలకెత్తినది. బాడ్లేర్, వెర్లేన్, మలార్మే సింబాలిస్టు ధోరణి కి ప్రతినిధులు. ఈ కవులు సంగీత శాస్త్రము లో రాగములకున్న ప్రాధాన్యము కవిత్వములో శబ్దములకున్నదని, రాగము భావమును వ్యంగ్యంగా సూచించినట్లే కవిత్వములోని ప్రతీకశబ్దము సూచ్యార్థ ప్రధానము గా నుండవలెనని భావించిరి. భావ ప్రకటనము చేయుట కవిత్వధర్మము కాదని, భావ సూచనయే దాని లక్ష్యమని మలార్మే ప్రకటించెను. విషయ వివరణ గాక వాతావరణ కల్పనము ప్రధానమనెను. సంగీతము వలెనే కవిత్వము అవ్యక్త మాధుర్యము నందించవలెనని వీరు భావించిరి.

శ్రీశ్రీ మహాప్రస్థానం లో / కావ్య సంపుటి లో వస్తువు ఎన్నుకోటానికి ప్రేరణ కలిగించింది గతితార్కిక భౌతికవాదం అయితే కవితా ప్రకటన లో తోడ్పడింది ప్రతీక వాదం.

మహాప్రస్థానం లోని 'నవకవిత'

విప్లవ భావాభివ్యక్తి కి ప్రతీకాత్మక ప్రకటన.

"సింధూరం, రక్త చందనం,
బంధూకం, సంధ్యా రాగం,
పులిచంపిన లేడి నెత్తురూ,
ఎగరేసిన ఎర్రని జెండా,
రుద్రాలిక నయన జ్వాలిక,
కలకత్తా కాళిక నాలిక
కావాలోయ్ నవ కవనానికి"

ఇక్కడ శ్రీశ్రీ ప్రతీకాత్మకంగా నవ్యకవితా స్వరూపాన్ని వ్యాఖ్యానించాడు. సింధూరం కాంతి దీప్తికి, రక్తచందనం త్యాగానికి, బంధూకం విప్లవానికి, సంధ్యారాగం సంఘర్షణకు, ధనిక వర్గ పులి చంపిన లేడి నెత్తురు ధనిక వర్గ దౌర్జన్యానికి, ఎగరేసిన ఎర్రని జెండా కార్మికోద్యమానికి, రుద్రాలిక నయన జ్వాలిక కలకత్తా కాళిక నాలిక సామ్రాజ్యవాదుల పెట్టుబడిదారుల రక్త దాహానికి ప్రతీకలుగా వాడి ఒక వినూత్న కవిసమయ జగత్తును ఈ పద్యంలో సృష్టించాడు. కవి హృదయంలో అనుభవించే మానసిక అవస్థను మానసికావస్థలను శాబ్దికమైన ప్రతినిధుల ద్వారా

పరితలకు అనుభవాన్ని అందించగలిగేవిగా 'ప్రతీకలు' ఇక్కడ కన్పిస్తాయి. † భూమిక పేజి 530-531 of ఆధునికాంధ్ర కవిత్వంలో — సినారె.

ప్రతీక వాడుకలో వాతావరణాన్ని కల్పించే కళాకౌశల్యానికి శ్రీశ్రీ 'అవతారం' అన్నది ఉదాహరణగా.

"యముని మహిషపు లోహ ఘంటలు
మబ్బు చాటున
ఖణేల్మన్నాయి!"

ప్రస్తుత వ్యవస్థకు ప్రళయం వచ్చింది, అన్న వాతావరణాన్ని ఈ ప్రతీక కల్పిస్తుంది.

"కనక దుర్గా చండ సింహం
జూలు దులిపి
ఆవులించింది!"

ఇది యజమానుల పై బానిసలు, పెట్టుబడిదారీ వర్గం పై కార్మికులు చేసే తిరుగుబాటుకు ప్రతీక. (x)

ఇందులో శ్రీశ్రీ వాడిన ప్రతీకలన్నీ పౌరాణికాలే. కానీ వాటికి పౌరాణిక వాతావరణం లేదు.

"నా గీతం గుండెలలో ఘూర్ణిల్లగ
నా జాతి జనులు పాడుకొని
మంత్రంగా మ్రోగించాలని - - -" కవిత్వం వ్రాసినవాడు

(x) "పుడమితల్లికి పురుటి నొప్పులు, క్రొత్తసృష్టిని స్ఫురింపించాయి" అను చరణపంక్తి పెట్టుబడిదారీవ్యవస్థ విధ్వంసమై దానిస్థానే శ్రామిక వర్గము తలయెత్తుతున్న మనస్సు సూత్రమునకు ప్రతీక.

శ్రీశ్రీ. కూలి జనులు పాడుకొనే పాటలలా ఛందోయుక్తమైన సంస్కారం సంపాదించవలసివుంటుంది. కొత్త విషయాన్ని చెప్పినా ఆ సంస్కారానికి సన్నిహితంగా ఉన్నప్పుడు వాళ్ళకు అందిపుచ్చుకునే సౌలభ్యం ఏర్పడుతుంది. సాహిత్య ప్రక్రియలన్నిట్లో సమాజవ్యాప్తి కలిగింది పురాణ ప్రక్రియ. తన కొత్త మార్గానికి ప్రజావ్యాప్తి కల్పించాలంటే వారికి సుపరిచితాలైన పురాణ ప్రక్రియలనే పురాణ ప్రతీకలనే గ్రహించాలి అని శ్రీశ్రీ గ్రహించాడు, వాటినే ప్రయోగించాడు.

"కనబడలేదా మరో ప్రపంచపు
కణకణ మండే త్రేతాగ్ని?" అని శ్రీశ్రీ

ప్రశ్నించినా..

"నేను సైతం
ప్రపంచాగ్నికి
సమిధనొక్కటి ఆహుతిచ్చాను!" అని జయభేరిని

ప్రయోగించినా ~~ఈ~~ ప్రతీకల పరమార్థం ఒక్కటే.

యజ్ఞ వాతావరణాన్ని కల్పించి విప్లవానికి విలువైన పావిత్ర్యాన్ని, ప్రామాణిక భావాన్ని పరివేషంలా పరిఢవింపజేస్తాడు. గతితార్కిక భౌతికవాదం ప్రకారం విప్లవం పురాతనమైంది, ఇక్కడ సనాతనమైన సవనాగ్నిని గూర్చి చెప్పి విప్లవం కొత్తదేమో

కాదు, వేదం అంత ప్రాచీనమైనదని చెప్పటం లో శ్రీశ్రీ ఆ ప్రతీక లోని శక్తి నంతా కొల్లగొట్టాడని తెలియజేస్తుంది.

ప్రతీక వాదం లోని చిన్న చిక్కు ఏమిటంటే కవి తన భావాభివ్యక్తి కి ఎన్నుకొనే ప్రతీకలలో అతని సంస్కారముద్ర కూడా ఉంటుంది. ఈ "వైయక్తిక ప్రతీకలు" కవి జీవితంలో పరిచయమున్న పఠితలకే చక్కగా అర్థమవుతాయి. శ్రీశ్రీ "మహాప్రస్థానం" లో

"జడలు విచ్చిన, సుడులు రేచిన
కడలి స్వాస్థ్యం క్షమిస్తుందా?
నడుము తడబడి, సడలి, ముడుగక
పడవ తీరం క్రమిస్తుందా?
నిజంగానే, నిజంగానే?"

అన్న పాదాలలో కవి వైయక్తికమైన భావావస్థ రూపుకడుతున్నది. అది పఠిత లో సజాతీయ మానసిక స్థితులను జ్ఞాపకమై భావతాదాత్మ్యాన్ని ప్రసాదిస్తుంది. అయితే వైయక్తిక ప్రతీకలను విస్తృజనీనమైన అవగాహన ఉండదు గాన శ్రీశ్రీ వాటిని చాల తక్కువగా వాడి సార్వజనీనమైన పురాణ ప్రతీకలనే అధికంగా ప్రయోజనాత్మకంగా ప్రయోగించాడు.

కవి ప్రబోధం జాతి జీవనాడుల్లో జ్వలింపాలంటే

అనంతకాలం నుంచి ఉదుటా ప్రవహిస్తున్న సంస్కార చైతన్యాన్ని సాధనంగా వాడుకోవాలన్న మానసిక శాస్త్ర రహస్యాన్ని గుర్తించిన శ్రీశ్రీ తదనుగుణంగానే తన ప్రతీకల్ని వాడాడు.

"త్రిలోకాలలో
త్రికాలాలలో
సమస్త వాక్యములను సంధానిస్తూ — (ప్రతిజ్ఞ)

వేదాలను పఠిస్తానంటుం జాతి మనో చైతన్యాన్ని స్వాయత్తం చేసుకోవటానికే గాని మూఢులౌతారన్నాయని కవి విశ్వాసం కాదు.

"నేనొక దుర్గం
నాదొక స్వర్గం
అనర్గళం, అనితర సాధ్యం నా మార్గం!"

ఇక్కడ లోకం లేని అనంత సుఖానికి ప్రతీక స్వర్గం. శ్రీశ్రీ చేరమన్న మహాప్రస్థానం ఆ సమసమాజ స్వర్గానికి గాని దానిలో పారలౌకికార్థం లేదు. జాతికి వచ్చిన మాటల్నే చెప్పాలి, మంత్రముగ్ధుల్ని చేసి ముందుబాటు చూపించాలి ప్రతీకలు. శ్రీశ్రీ వాడిన ప్రతీకలన్నీ ఇట్టివే.

"త్రాచుల వలెనూ
రేచుల వలెనూ
ధనుంజయునిలా సాగండి"

అంటాడు శ్రీశ్రీ. 'ధనంజయ' అప్పుడి స్వారాజ్యం భయానకం, అప్రతిహత పురోగతికి ధనంజయశబ్దం వెనుక సంప్రదాయం ములతోని ప్రతీకగా నిలిచిందని డా॥ సి. నారాయణ రెడ్డి గారన్నారు. ధని'క వర్గం పై సాధించే విజయానికి ఈ శబ్దం "ధ్వని ప్రతీక" గా శ్రీశ్రీ గ్రహించాడనటం లో మరింత సార్థక్యం ఏర్పడుతుంది.

కొన్ని దృశ్యాల మౌన చిత్రాల జాబితా ద్వారా ఒక మానసిక అవస్థను సృష్టించడం కూడా ప్రతీకలకు చేతనౌను. శ్రీశ్రీ 'భిక్షువర్షీయసి' లోని బిచ్చుగత్తె ఆనాగారిన అర్భులందర్ని ఉద్దేశించిన ప్రతీక. ఆమె ఏమైపోయినా తమకేం పట్టనట్టున్న, తమ లోంచి తాము లేంటున్న ఎవరు తమక్కు కారుతున్నే ముక్కు, ఈగ పడవేసుకు లోలనో లోంచి పెట్టుబడిదార్ల కు ప్రతీకలు.

శ్రీశ్రీ "మహాప్రస్థానం"లో ప్రతీక వాడానికి ప్రతి కావ్య ఖండం ఉదాహరణమైనా అందులో మిన్నగా భాసించేది 'జగన్నాథుని రథచక్రాలు'.

"శని దేవత రథచక్రపు
టిరుసులలో పడి నలిగిన
దీనులలారా!
హీనులలారా!"

ఇక్కడ శనిదేవత రథచక్రాలు బూర్జువా వ్యవస్థ కు

ప్రతీక. జగన్నాథుని రథచక్రాలు ప్రజాశక్తి ని సూచిస్తే
సమ సమాజ వ్యవస్థ కు ప్రతీక.

"పతితులారా!
భ్రష్టులారా!
బాధాసర్పదష్టులారా!
— — — —
జగన్నాథ రథచక్రాల్
— — —
రథచక్రాల్, రథచక్రాల్" అని సాగే ఈ

గేయం పతితులకి నిజంగానే జగన్నాథ రథచక్రాలు వచ్చేస్తున్నాయన్న భావాన్ని కలిగించగలిగిన 'గతి' కలిగి ఉంది. The music evokes the mode of spring అట్లే evocative value of words కవిత్వానికి ముఖ్య లక్షణమని (శ్రీశ్రీ) పేర్కొంటాడు. కవిత్వం లో సంకేతాలకి పుట్టించగలిగిన సింబాలిజం (శ్రీశ్రీ) కవిత్వానికి జీవితమై పోయింది. అందుకే (శ్రీశ్రీ) ప్రతీకలు అర్థాలను మించినవి, అవి రసవద్గుళికలు.

Q. శ్రీశ్రీ "మహాప్రస్థానం" లో ఆవిష్కృతమైన

'మరో ప్రపంచాన్ని' వివరించండి.

Ans: ① "మరో ప్రపంచం
మరో ప్రపంచం
మరో ప్రపంచం పిలిచింది!
పదండి ముందుకు
పదండి త్రోసుకు!
పోదాం, పోదాం పైపైకి!"

~~ఆయన~~ శ్రీశ్రీ 'మహాప్రస్థానం' గీతిక లో చేరుకోవాలని కాంక్షించిన మరో ప్రపంచం శాస్త్రీయ సామ్యవాదం లో కారల్ మార్క్స్ ప్రవచించిన కమ్యూనిస్టు సమాజమే, అంటే వర్గ రహిత సమ సమాజమే.

విషయంలో కూడా గమనిస్తే చాలా మంచి మనోరమ సుబ్బయ్యని రక్షిస్తుంది. ఇంత చేసిన మనోరమ నవల చివర్న చివరి కలవడానికి రమ్మంటే సుబ్బయ్య భయపడలేదు?.. ఆవిడ పెళ్ళిచేసుకుంటుందని బొమ్మ ఆడిన

"వెనక్కి వెళ్ళి పెట్టుకు చూస్తున్నాడు
శైశవం బాల్యం యౌవనం.
అంతా బాగా ఉంది"

"ముప్పయ్యేళ్ళకి మూలసూత్రం
సేఫ్, సేఫర్, సేఫెస్ట్.
అందుకోసం -
అందరి దగ్గరా ఒదుగు"

ఆ చీకటి వెనక్కి పోతోంది
ఈ వెలుగు ముందుకి లాగుతోంది
అంటే.. ఇలా నాలా [illegible]
చూస్తాడు.
[illegible] మంత్రి...

"భరించే ఈ అబ్బాయిని, ఈ అందర్నీ చూసి నిమిష నిమిషానికి మారల్ మారల్
అందరి దగ్గరా అనుకున్నాం 'దాసోహం, దాసోహం'
ఈ క్షణం వరకూ అలా వెళ్ళింది జీవితం వినయంగా, భయంగా, క్షుద్రంగా
దౌర్భాగ్యంగా, దైన్యంగా.

గబ్బిలం – జాషువా కవితా వైశిష్ట్యము

~~వేదనాభరితుల [illegible] [illegible] [illegible]~~

~~[illegible] కవి [illegible] జాషువా~~. నవ్య వస్తువును సంప్రదాయక పద్యం లో పొదిగి తనదైన శైలి లో విశిష్ట కవిత్వం సృష్టించినవాడు జాషువా. ~~కవి కోకిల, కవితా విశారద, కవి దిగ్గజ, నవయుగ కవిచక్రవర్తి, విశ్వకవి సమ్రాట్, [illegible] బిరుదులు పొందినాడు~~

జాషువా కవిత్వాన్ని ఆతని వ్యక్తిత్వం నుండి విడదీసి చూడలేము. అవి ఒక దానికొకటి కారణాలు, ఉపకరణాలు అవిభాజ్యంగా కలిసిమండిన అనలజ్వాలలు. 'నా కవితావధూటి వదనంబు నెగాదిగ జూచి ... "భళీ భళీ" యన్నవాడె "మీదే కుల" మన్న ప్రశ్న వెలయించి, చివుక్కున లేచిపోవుచో బాకున క్రుమ్మినట్లగును ...' అని చెప్పుకొన్నాడు జాషువా. జాషువా కవిత కు ఊపిరి ఆతని స్వానుభవాలు [illegible] ఆవిరి.

కవీంద్రుని కవిత్వం ఎలా ఉంటుందో స్వయంగా జాషువా నే చెప్పిన పద్యాలు ఆయన కవితా దృక్పథం ధ్వనిస్తున్నది. ఆ దృక్పథమే జాషువా కవితా స్వరూపానికి అక్షరాలా వర్తిస్తుంది.

" మదమరాళంబుల కుదురైన నడలా
– – – – –
వరకవీంద్రుని కావ్య ప్రపంచమందు
ప్రతిపదంబున మదికి దర్శనమొసంగు "

ఈ పద్యంలో ఉత్తమ కవిత్వానికి ఉండవలసిన సమగతి, [illegible], ప్రౌఢి, మార్దవం, మాధుర్యం సూచించబడ్డాయి.

1) సమగతి : ~~కాంచనకు పద్యాన్ని చిత్రిక పట్టడం తెలుసు. భావాన్ని చిత్రచిత్రాలుగా మార్చడమూ తెలుసు. కానీ ఎప్పుడో తప్ప అతడు దాని జోలికిపోడు.~~ సూటిగా, సెలయేటిధారలాగా, వాడిగా, వేడిగా, రసావేశభావనాదిగా కవితలు చెప్పడం అలవరుచుకున్నాడు. అతని కవిత్వానికి ఆవేశం ప్రాణం. జర్మన్ మహాకవి గేథే అన్నట్లు "True art cannot exist without emotion". కాంచన అనుభూతిలో చూస్తాడు. ఆవేశంలో రాస్తాడు. ఆ ఆవేశాన్ని వెల్లువలా కాకుండా పిల్లకాల్వలా పారిస్తాడు. ప్రణాళికాబద్ధంగా ప్రవహించే రసావేశమే ఉత్తమకవిత్వాన్ని సృష్టించగలుగుతుంది. థామస్ హార్డీ 'Poetry is emotion put into measure' అన్న నిర్వచనం పరమార్థం ఇదే. అందుకే కాంచన కవిత్వం ఎక్కడా గతి తప్పి ఆవేశంలో కొట్టుకుపోదు. కావ్యమంతా ఇదే సమగతి పోషింపబడుతుంది. ఇందుకు 'గబ్బిలం' కావ్యమంతా నిదర్శనమే.

~~[illegible]~~

2) <u>వక్రోక్తి:</u> శ్రీనాథుని లాగానే జాషువా కవిత్వం లో కూడా **60**

వక్రత / వక్రోక్తి ఉంటుందని సి.నా.రె. గారు 'సమీక్షణం' లో వివరించారు. 'గబ్బిలం' కావ్యం లో

'పలుకు తెంగలింపఁ గటిలి తేనియలూరు' అన్నప్పుడు

లకార పునరావృత్తి వర్ణవిన్యాస వక్రత ని సూచిస్తుంది.

3) <u>ప్రౌఢి:</u> అభ్యుదయ దృక్పథంలో నవ్య వస్తువుని స్వీకరించినా పద్యం లోనే కావ్యం వ్రాసిన పాండిత్యం జాషువాది. 'గబ్బిలం' లఘుకావ్యం లో

'కలదభ్రాంతము లొంగగా ...

— ...

— —

— — పూర్వాచలశృంగ భూపతుల రత్నస్థాపితాస్థానికిన్' అనే పద్యం లో ద్విత్వాక్షరాల్ని, సంయుక్తాక్షరాల్ని విరివిగా ప్రయోగించి తన ప్రౌఢి ని ప్రదర్శించారు.

4) <u>మార్దవం:</u> జాషువా తరుణ హృదయంలో చెలరేగిన బాధ వేదనా స్ఫులింగం బాధకు ఖండకృతి గా రూపొందింది. అతని హృదయం లోని వేదన కి ఆర్ద్రత కి అతని పద్యాలలోని మార్దవం సాక్ష్యం గా నిలుస్తుంది.

'నాదు కన్నీటి కథ సమన్వయము సేయ

నార్ద్ర హృదయంబు గూడ గొంతవసరంబు' అన్న

పంక్తుల్లోని మార్దవం అనుభవించలేని రసహృదయం ఉండదు.

5) <u>మాధుర్యం:</u> శ్రీనాథుడు ప్రకటించిన సరసత్వాన్ని బాంధవా..

'మధుర రసం' గా రూపొందించాడని సి.నా.రె. గారు వివేచించారు.

అందరూ అపశకున పక్షి గా చూసే గబ్బిలం గొప్పదనాన్ని ఎవ్వరూ

ఊహించని కోణం నుంచి చూసి మనకు చూపించిన బాంధవా

కవిత్వం లోని మాధుర్యమిది

'బిడ్డల గని పాలిచ్చెదు
దొడ్డతనంబున్న పుట్టు దొరసానివి నా
కష్టపడ దిగిన వేలుపు
గిడ్డివి నా మనవి నాలకించెదవు గదా' అని

మాతృత్వ మాధుర్యాన్ని కూడా ధ్వనింపచేశాడు.

6) <u>పద్యం నడక:</u> పద్యం నడక లో కూడా శ్రీనాథుని ముద్ర బాంధవా పై నిర్దిష్టంగా ఉంది. గలగలపారే మాటల గొలుసుల మధ్య, ప్రౌఢిమా నిర్భరంగా సాగే సమాసాల మధ్య పాద మధ్యంలో, ప్రాయికంగా యతిస్థానంలో చిన్న సంబోధన విసరడం ఇద్దరికీ అభ్యాసంగా అలవడిన అలంక్రియలు. అందుకే బాంధవా 'అబసిపిట్టా! నీకు మేలయ్యెడున' అంటాడు.

7) <u>అన్య దేశ్యాలు:</u> బాంధవా లాగా ప్రబంధాను ~~ప్రబంధాలు~~ ప్రబంధం గా ఉర్దూ, పార్సీ పదాలను ప్రయోగించినవారు లేరు. అవి కేవలం ప్రయోగ వైచిత్రి కోసం స్వీకరించినవి కావు. జనం మధ్య నలిగిపోయినవే.

'పరదా' 'ఫిరంగు' 'డేరా' 'సిఫారసు' 'నమాజు' 'షురాలు' వంటి

అన్యదేశ్యాలు 'గబ్బిలం' కావ్యంలో కన్పిస్తాయి. ~~[స్వమాతృభాషా, అన్యమాతృభాషా తనను నిరసించినప్పుడు కూడా నాయకుడు పంచలో గడిపాడు. ఈ ఉద్వేగపదాలు అన్నిరం ఆ సమాజ ఘటనాన్ని ప్రమాణచ్చు.]~~

వ్యవహారంలో ఉన్న పదాలు ఏ భాషవైనా స్వేచ్ఛగా కావ్యాలలో ప్రయోగించాలన్న ఆధునిక దృక్పథాన్ని కూడా వినాడ్జి సమర్థించాడు. తాను ఛందోబద్ధంగా పద్యాలు వ్రాసినా, భాషా విషయకంగా వ్యవహారిక పదప్రయోగాలకే బాసటగా నిలబడ్డాడు. ఛందో నిబంధనలను కొంతవరకు సడలించాలన్నాడు. 'క' కూ 'క్ష' కూ యతి లేదన్న వారిని తీవ్రంగా విమర్శించాడు. (క - క్ష)

8) <u>పదాల పొదుపు</u>: జాషువా పదాల పొందికలో కూడా పొదుపును పాటించాడు. శ్రీనాథుని 'సమాసాలమన్నెవాలి ముళ్ళని' చిక్కులబట్టి అతడు చేసిన అనవసర సమాసాడంబరం వైపు మొగ్గు చూపలేదు. లోచనంతో లో తూచివేయడం, నాల్గు చెప్పవలసి వచ్చినప్పుడు చేయి జారి వేయడం కూడా పదప్రయోగ విశిష్టతలు. ఆ ఒరవడిలో ప్రౌఢలుగు పలుకుబళ్లు కరళ్ళు కరళ్ళుగా దొరలుతాయి. అనునాటి సుదీర్ఘాలు తలుకుల్ని మంటాయి. పరభాషా పదాలు పల్లేటిలు పొడతాయి.

9) రసపోషణ: జాషువా 'ఈనాడు రచింతు; అద్ధ కరుణా .. ..
పరిశుద్ధరస ప్రబంధమును' అని స్పష్టంగా కరుణారస ప్రాధాన్యాన్ని ప్రకటించినాడు. అయితే సి.నా.రె. గారు జాషువా కావ్యాల్లో 'కరుణావీరం' రసమును ప్రతిపాదించారు. కరుణారసానికి సంచారి భావాలు దైన్యం, గ్లాని, జడత, చింత, నిర్వేదం మొ॥. వీర రసానికి సంచారి భావాలు ఉత్సాహం, క్రోధం, వితర్కం, ఆవేశం, ఉగ్రత మొ॥. జాషువా ఖండికల్లోని కరుణావీరం వికారాలలో దైన్యాన్ని, ప్రబోధాన్ని, నిర్వేదాన్ని, క్రోధాన్ని, జడతను, ఉగ్రతను చింతను, ఉత్సాహాన్ని ప్రత్యక్షీకరిస్తుంది.

'వాని తలమీద పులిమిన - -

— —

— —

మాయని మాలిన్యములకును కాదు కొదువలేదు'

అన్న పద్యాలలో నిర్వేదంతో కూడిన ప్రబోధమే వెల్లివిరుస్తుంది.

"పులిమల పెండ్లి సేయుటకు వందలు వేలు - -

— — —

— —

— — భాగ్యవిహీనుల క్షుత్తులారునే"

పద్యంలో ప్రతిఘటన రేఖ పొంగి ఎగసింది.

అభ్యుదయ కావ్యం లో కరుణావీర ప్రతిపాదనమే ప్రత్యక్షంగా కనిపిస్తుంది. అందుకు జాషువా ఆద్యుడు.

పద్యం పై ప్రీతి : [అభ్యుదయకవుల్లాగా వర్గసంఘర్షణ, ఆర్థిక వ్యత్యాస నిర్మూలనం, దోపిడీ వర్గాలపై తిరుగుబాటు, సమ సమాజ నిర్మాణం, సమర నినాదాలు, కాంతి ప్రయాణాలు వంటి ఆశయాలు బాపువారికి ఉన్నాయి. అయితే ఇతని దారి వేరు. బాణి వేరు.] అభ్యుదయ కవులు స్వీకరించిన స్వేచ్ఛాఛందస్సునూ, వచన కవిత్వాన్ని ఇతడు చేపట్టలేదు. శిష్టవ్యావహారిక శైలిని అనుమతించలేదు. వ్యవహార సన్నిహితమైన గ్రాంథిక శైలిలో లక్షణబద్ధంగా సాగే పద్యాలనే రచించాడు.

10) భావుకత : ఒక వ్యక్తిని కళ్లముందు బొమ్మ కట్టించడానికి, ఒక సన్నివేశాన్ని మనసుకెక్కించడానికి అక్షరాలెన్నో మాటలు బొమ్మలు గీసే కవుల కోవలోనివాడు కాడితడు. ఒక దృశ్యాన్ని చిత్రించడానికి ఒక్క బొమ్మ వేస్తాడు. అది చాలు హృదయం మీద మృదులముద్ర వేయడానికి. గబ్బిలాన్ని గురించి

'ముక్కు మొగమ్ము చీకటి నద్దుకొని
విహారమును సేయసాగె గబ్బిల మొకండు'

గబ్బిలాన్ని రూపుకట్టించడానికి ఇంతకు మించిన ఉపమానం ఎక్కడ దొరుకుతుంది ?

లఘు కావ్యాలు : రసావేశం లో ఊగిసలాడి ఝటితి స్ఫూర్తి లో కవిత్వాన్ని విసిరే కవి నేలబెడ్డే నిలకడగా కూర్చుని గ్రంథరచన చేయడు. బాహ్యంగా మానసికంగా ఆవేశం తరుముతుంటే

కలం అందుకున్న కవి. అందుకే ఆ కలం నుంచి రాసులు రాసులుగా వచ్చి లఘుకావ్యాలు, ఖండకావ్యాలూ వెలువడ్డాయి. 'గబ్బిలం' అట్టి ఒక లఘుకావ్యమే.

11) <u>ఉక్తి వైచిత్రి</u>: శ్రీనాథుని లాగానే జాషువా కవితాశక్తి ఎప్పుడూ ఉక్తివైచిత్రి మీదనే సాగుతుందని పొట్లపల్లి సీతారామారావు గారన్నారు. మాటను చమత్కారంగా, భంగ్యంతరంగా చెప్పడమే ఉక్తి వైచిత్రి.

'ప్రాక్తనంబైన ధర్మదేవతకు గూడ
నిలికి పదు ఒకట్టు గలదు పేదున్నచోటు!'

ధర్మపరులైన వారు కూడా ఆలయ చేరనివ్వడం లేదని భంగ్యంతరంగా చెప్పబడింది.

మరో పద్యం

'నరుని కష్టపెట్టి నారాయణుని గొల్చు
ధర్మశీలురున్న ధరణిమీద
కాలుమోపలేక గబ్బిలమ్మెక్కటే
చరణయుగళి దివికి సాచి నడచు'

మెత్తని అధిక్షేపంతో మాటబాణము కట్టి చిత్తాలకు నాటుకునేటట్టు చేయడంలో ఇతడు సిద్ధహస్తుడని చెబుతుంది పద్యం. ఇది జాషువా భావుకతాచమత్కృతులకి, వాస్తవికతాపరిణతికి ఎత్తైన దీపంలా భాసిస్తుంది.

అలంకారాలు: రసావేశం గల భాషగా ఆవేశాన్ని వారిచేసిన శ్లేషల జోలికి యమకాల జోలికి పోలేదు. ఆయన ఒకటి రెండు సందర్భాలు కూడా భావనారమ్యంగానే ఉన్నాయి.

'జీర్ణ దేవాలయములు వసియించుటన
కటిక చీకటులందు చక్కని గూబలు
అవమానము చేసి ఇచ్చ దివాంధమొకటి
పగలు వలదని శ్లేషగా పలుకసాగె'

ఈ పద్యంలో శ్లేషను అవమానంగా ప్రయోగించాడు. పగలు అంటే దినమనీ, విరోధాలనీ స్పష్టం.

12) సామెతలు - జాతీయాలు: భాషపై అధికారం లభించినప్పుడల్లా చక్కని సూక్తులను, సామెతలను, జాతీయాల్ని వాడుతాడు.

'ధర్మమునకు బరికి లేమెన్నడూను లేదు'
'సత్య వాక్యమునకు చావు లేదు'
'పేదవారికిని చెలిమి పెరదా! బలాధికులనే యమము'
'వృక్షములు గావు పెద్దల పరిచయములు'
'అసలే మర్కటి దానిమీద పడిసెంబు నట్లు' మొదలైనవి కొన్ని అందుకు ఉదాహరణాలు.

"కరుణారసమొసంగె కఠిన రాక్షసులు
హృదయములను గెలిచి మృదులు గాళ్ళు
వేడికంటె నీటి విలువ సమాజమ్మైన
చలువలేను అశ్రువులకు లేదు" (ముసాఫర్లు)

కావునా స్త్రీలల్లని కరుణవీరాని 8 కీలకంగా పోషకంగా ~~ఆయన~~ పద్యమిది.

.... 13) ధ్వని : జాషువా కవిత్వంలో ధ్వని దర్శనం కూడా ద్యోతకమౌతుంది. 'గబ్బిలం' కావ్యం లో

'వార్ధక్యమున దాపై పెంజెడ తెల్లనైనది నిశాస్త్రీకి'

అని తెల్లవారవచ్చిందనే విషయాన్ని ధ్వని గర్భితంగా చెప్పాడు.

'స్వార్థమున నిన్ను గాటిపట్టువలె గాంచు
గడుపునిండిన భాగ్యవంతులము గాను'

అన్నప్పుడూ ధ్వని గర్భితమైన ఉక్తివైచిత్రి ద్యోతకమౌతుంది.

'హృదయములు గల్గట్టి నవరామాయణమును నేను' అని చెప్పుకున్న జాషువా నిజంగానే ప్రజల నాలుకలయందు జీవించే సుకవి.

~~['గవ్వకు సాటిరాని పలుగాకుల మూకలసూయచేత న
న్నివ్విధి దూరినన్ నను వరించిన శారద లేచిపోవునే?'~~

~~అని ధైర్యంగా ప్రశ్నించిన జాషువా తన గళంతో రవ్వలు రాల్చి ఆంధ్రావనికి అలంకరించాడు.]~~

Gist

Intro → కథా వస్తువు + పద్య లఘుత్వం

'మద మాతంగంబుల ఉద్వృత్తైన నడలా____'

1) సమగ్రత
2) వక్రోక్తి
3) ప్రౌఢి
4) మార్దవం
5) మాధుర్యం
6) పద్యాల నడక
7) అన్వద్యాలు
8) పదాల పొందిక
9) ఉక్తి వైచిత్రి
10) ధ్వని
11) భావుకత
12) కరుణా రసం
13) సామెతలు

ముగింపు →

'గబ్బిలం' కావ్యం లోని వేదనను గుర్తించి కరుణారసావిష్కరణని చర్చించండి.

old

చేదుబాధల చిగుళ్ళను మేసి స్వాదుకవితలు ఆలపించిన కవికోకిల గుఱ్ఱం జాషువా. ఆయన 'గబ్బిలం' కావ్యం ఆ తెలుగు సాహిత్యంలో విలక్షణమైన కావ్యం. అస్పృశ్యుని ఆత్మఘోష 'గబ్బిలాని' కి అంతరంగం.

సి. నారాయణ రెడ్డి గారన్నట్లు 'అసమ సమాజం బాకులు గుచ్చినప్పుడు, అంటరానితనం విషాగ్నులు చిమ్మినప్పుడు, దుర్భర దారిద్ర్యం వెక్కిరించినప్పుడు, దురంత వేదన గుండెల్లో తుకతుక ఉడికినప్పుడు జాషువా గుర్తొస్తాడు'. అతని 'గబ్బిలం' జ్ఞప్తికి వస్తుంది.

'గబ్బిలం' లో అస్పృశ్యుని శోకసందేశం ప్రధానవస్తువు కాగా దేశవర్ణనం, ప్రాచీన కళావైభవ స్మరణాంశం ఆనుషంగికాలు. ఈ కావ్యనాయకుడంపునది "తుకతుక నుడుకు నశ్రు సందేశము".

'చిక్కిన కాసుచే దనివి చెందు నమాయకుడెల్ల కష్టముల్
బొక్కెడు బువ్వతో మరచిపోవు క్షుధానల దగ్ధమూర్తి..'

పంక్తుల్లో దరిద్రుని దుస్థితి, వేదన వ్యక్తమౌతున్నాయి.

గర్భదరిద్రుడైనా ఆ పేద నేలమాలడు.

"ముష్టి ఘటియించి వాని కులమున గాలించి దేశమున
చిప్పయొసగని భరత వీరుని పాదములు అందకుండా
చెప్పులు కుట్టి జీవనము సేయును గాని నిరాకరింపదే

ఎప్పుడు నప్పుపడ్డది సుమీ భరతావని వీని సేవకున్"

ఎన్నడూ తనకు అపకారం చేసేవారికి కూడా ఉపకారం చేసే అరుంధతీ సుతుని గొప్పతనం, వాడు పడుతున్న కష్టాల లోతుదనం తెలుస్తాయి.

'వాడు చెమ్మట లోడ్చి ప్రపంచమునకు
భోజనము పెట్టు వానికి భుక్తి లేదు'

అన్న పంక్తుల్లో కష్టపడినా ఫలితం దక్కని వాని హృదయంలో దహించే వేదన వెల్లడౌతుంది. అందరికీ అన్నం పెట్టే వాడికి మాత్రం అన్నం దొరక్క పోవడం ఎంత ఆవేదనా భరితమో కవి వెల్లడిస్తాడు.

explain సిద్ధాంతం లేని బాధ్యం
పరిష్కారం లేని సమస్య

అందరి పాపాల్ని కడిగే గంగ కూడా వాని తలమీది పాపాన్ని కడిగి వేయడానికి కరుణించదు. సర్వ సృష్టిలోనూ పంచ భూతాల్ని దర్శించే హైందవ వ్యవస్థ పాములకి పాలు చీమలకి పంచదార వేసే/పోస్తారు.

అలాంటి కర్మభూమిలో

'ప్రాక్తన నంబైన ధర్మదేవతకు, గూడ
ములికిపడు జబ్బు గలదు వీడున్న చోటు'

హిందూ ధర్మదేవతకి అస్పృశ్యుల పట్ల ఒక్కళ్ళ మానసికంగా చిత్రవధకి గురి చేయడం అధర్మంగా కనిపించడం లేదనే ఆవేదన .. ఎగతాళి

అంటూ ధర్మాన్ని ఆచరించేవారు సైతం అంటరానితనాన్ని అధర్మంగా గుర్తించడం లేదని అస్పృశ్యుని దైన్యాన్ని వెల్లడించాడు.

భగవంతుడే వాళ్ళని ఉద్ధరించడం లేదు, ఇక మనుష్యులేం కనికరిస్తారు అని నిర్వేదం చెందుతాడు. అసలుకి వాడేం పాపం చేసుకున్నాడో కూడా తెలియని దైన్యస్థితిలో పంచముడున్నాడని వేదనాభరితంగా నివేదిస్తాడు.

ఆ భాగ్యుని రత్నాన్ని అపహరించి జీవనం చేస్తుందని వారి దారిద్ర్యపు దుర్భరత్వాన్ని తెల్పుతాడు.

'పులవలు వేసి నేను కొడుకులఁ బుట్టించి
అంత యజ్ఞాంతమందె వ్రాయవలెనె
భార్యయేల గుట్టు బానిసగని వాఁడు
కలుపసాగె బ్రహ్మచర్య దీక్ష' అనే పద్యము పేదవారి

అనంత వేదనకి నిలువుటద్దం. ఒక వ్యక్తి ఎంత దైన్యాన్ని అనుభవిస్తే ఆ జీవితం ఇంకెందుకని వద్దనుకుంటాడో, ఆ దశకి ఉద్యోగం లేక వైవాహిక జీవితాన్ని త్యాగం చేయడానికి సిద్ధపడ్డాడో తేటతెల్లం చేసి అంత వేదనని పలికించింది పద్యం.

ఉదయం నుంచి సూర్యాస్తమయం దాకా రక్తమోడ్చి కష్టించినా వారికి దక్కేది గుక్కెడు గంజి మాత్రమేనని తెలుస్తుంది. ఈ దారిద్ర్య బాధలకు తోడు వారినందరూ కసురుకోవడం మరింత బాధాకరం.

'గసరి బుసకొట్టు నాలుక గాలిసోఁక
నాల్గు పడగల హైందవ నాగరాజు' అని ఏ తప్పూ

చేయకుండా పైపెచ్చు తెలిసింది మొదలు తమకు చాకిరీ చేస్తున్నా ఇంతా కనికరం లేకుండా నాలుగు వర్ణాల వారూ పంచముని పై కసరి బుసకొట్టటాన్ని చూసి వేదనని వరదలా పారించాడు జాషువా.

'మహాత్ముల వంటి మానవులకు నేటి గౌరవవచనం

దుల దూరెడు గబ్బిలాల రాజకీయ గద!' అప్పుడూ ఆఖరుకి

ఒక పక్షి కూడా తనకన్నా ఉన్నత స్థితిలో ఉన్నదన్న భావన

ఆ అస్పృశ్యుని హృదయంలో ఏమ్మె వేదాంతాన్ని చూపుతుంది.

'దొరకే దిబ్బలు నాకంద కిరాలవవు' అని తన జీవితంలో

అసి విషాద ఛాయ కల్పైనని తెలిపాడు.

ఇలా కావ్యంలో నిండినది దీనుడి ఆర్తికి

సంబంధించిన కరుణారస తంతువు. జాషువా కవి స్వయంగా

'ఏనాడు రాజుల రిద్ద కరుణా పరిణామ రస ప్రబంధములే' అని

చెప్పుకున్నట్లు 'గబ్బిలం'లో ఆ కరుణారసాన్ని ఆవిష్కరించాడు.

'గబ్బిలం' కావ్యంలో పైన వివరించినట్లు దళితుని, దరిద్రుని

దుస్థితిని వేదనని వర్ణించిన ప్రతి అక్షరం కరుణారసాన్ని

చిందించేదే. జాషువా కరుణారసాత్మకానికి 'గబ్బిలం' కావ్యం

ప్రత్యక్షాకృతి. అటువంటి అట్టి ఆ కరుణారసాంభరితమైన తన

జీవిత గాథ వినడానికి కాస్త ఆర్ద్ర హృదయం కూడా ఉండాలని

కావ్యనాయకుడు కోరాడు.

'నాదు కన్నీటి కథ సమన్వయము సేయ
నార్ద్ర హృదయంబు కూడ కొంతవసరంబు'

అని కవి అనడం వెనుక కరుణారస ప్రాధాన్యం వెల్లడవుతుంది.

'ఆయన ప్రతి పిండికకూ, కావ్యానికి ముఖ్యాంశం కరుణారసం.'

మనః పరిపాకం. ఏ సామాన్య వస్తువును గ్రహించినా కరుణారసంతో రంగరించి శ్రోతృ పాఠకుల మనస్సులను కరిగించి కొత్త మలాంటా చేయగల అసామాన్య శిల్పం ఆయనది' అని తిరుమల రామచంద్రగారన్నది నిజమే. 'గబ్బిలం' లో కూడా ఈ శిల్పం అడుగడుగునా ద్యోతకమౌతుంది.

కరుణారసాన్ని వర్ణించిన కవి జాషువా. అయితే సి.నా.రె. గారన్నట్లు జాషువా కవిత్వం చిందించే కరుణారసం ఉత్త కన్నీళ్ళది కాదు. ఉప్పెనలను దాచుకున్నది. జాలిలా జావగారేది గాదు. జ్వాలలను ఒదిలి ముడుచుకున్నది. ప్రార్థనాత్మకమైనది కాదు. ప్రతిఘటన పూర్వకమైంది. జాషువా 'తుకతుక ఉడుకు నెత్తురు సందేశము' అన్నప్పుడు [redacted] ధ్వనించేదిదే.

జాషువా కరుణారసంలో నుండి వీరరసాన్ని పొంగించిన కవి. అతడు చిందించే కన్నీళ్ళు అగ్నికణాలు. అవి దహించేవి కావు. గూబలను గుద్ది పలకరించేవి. అందుకే సి.నా.రె. జాషువా 'గబ్బిలం' లో 'కరుణావీరం' రసమని అంగిరసమని చెప్పారు.

" ప్రతిమల పెండ్లి సేయుటకు వందలు వేలు వ్యయించుగాని దుః
ఖిత మతులైన పేదల ఘోరుల శూన్యములైన పాత్రలన్
మెతుకు విదల్పదీ భరతమేదిని; ముప్పదిమూడు కోట్ల దే
వత లెగబడ్డ దేశమున భాగ్యవిహీనుల క్షుత్తులారునే "

అనే పద్యంలో ప్రతిఘటనం రెక్క విప్పింది. కరుణ రసానికి సంచారి భావాలు దైన్యం, గ్లాని, జడత, చింత, నిర్వేదం మొ॥. వీరరసానికి సంచారి భావాలు అమర్షం, క్రోధం, వితర్కం, ఆవేశం, ఉగ్రత మొ॥. జాషువా కృత్యుల్ని గురించి కరుణావీరం ఏకకాలంలో దైన్యాన్ని, ప్రబోధాన్ని, నిర్వేదాన్ని, క్రోధాన్ని, జడతను, ఉగ్రతను, చింతనూ, అమర్షాన్ని — ప్రత్యక్షీకరిస్తుంది — ఇందుకు ఉదాహరణగా

అంటరానితనాన్ని బలవంతంగా పుట్టుకతోనే వాడి మీద రుద్దారు! దాన్నుంచి బయటపడే మార్గమే లేదు గంగ కూడా దాన్నుంచి బయటకు పడేయలేదు.

"వాని తలమీద బుట్టిన పంకిలమును
కడిగి కరుణింప లేదయ్యె గగనగంగ
వాని నైవేద్యమున [illegible] నంటువడక నాడు
మూడు మూర్తులకును గూడ కూడలేదు" అనే పద్యాన్ని

సి.నా.రె. చెప్పారు. ఈ పద్యాలు నిర్వేదం నిర్వేదంతో కూడిన ప్రబోధమే వెల్లివిరుస్తుంది. అస్పృశ్యుని విలాపాన్ని కడిగి కరుణించలేని స్థితిలో గంగ ఉన్నదని నిర్వేదం చెందుతాడు — అయితే అంటరానివాడు పండించిన ధాన్యాన్నే నైవేద్యాన్ని చేస్తారు. అందువలన ఆ నైవేద్యాన్ని అంటరానిది ఆ దేవతలే అనుకుంటే వాళ్ళకు కూడు లేదు. పూజార్లకు పని లేదు. అందుకే అంటరానితనం అర్థరహితమైందని దాన్ని అంతమొందించాలని ప్రబోధం.

అభ్యుదయ కవిత్వం లాగా 'కరుణావీర' ప్రతిపాదనమే ప్రముఖంగా కనిపిస్తుంది. ఇందుకు ఆద్యుడు జాషువాయే.

అట్టడుగు వర్గాల ప్రజల దుస్థితిని సమాజంలోని ఇతర వర్గాలకు తెలిపి వారి హృదయాలను కరిగించి వారిలో మార్పు తేవడం ద్వారా సమసమాజ స్థాపనకు అనువైన వాతావరణాన్ని కల్పించాలనే ఆశయంతో జాషువా కలం పట్టాడు. అందువల్ల కరుణారసం అతని కావ్యాలలో కాలువలై పారడం సహజం.

జాషువా కావ్యాలలో కరుణారసాన్ని అంతర్లీనం చేయటం కూడా ఒక ప్రత్యేక పంథాలో నడుస్తుంది. పఠితకు కరుణరసావిష్కారం ద్వారా వర్ణ్య వస్తువు మీద సహానుభూతి కలిగించి 'కెథార్సిస్' లాంటి అనుభవాన్ని కలిగిస్తాడు. సహానుభూతి కలిగించే పద్ధతి రసమార్గానికి చెందినటువంటిది. జాషువా సహానుభూతి ద్వారా ఒక విధమైన మానసికోద్వేగ ప్రక్షాళనకు తోడ్పడే పద్ధతిని తన కావ్యాలలో అంతర్లీనంగా చూపించాడు. ఈ మార్గంలో కరుణారసావిష్కారం గావించడం ద్వారానే జాషువా తాను కోరుకున్న మార్పును ప్రజలలో తేగలుగుతాడు. ఆచార్య జి.వి.యస్ గారు దీనిని 'విషాదగంభీరం' గా పేర్కొన్నారు. అందుకే జాషువా 'కరుణారసాన్ని వరించిన కవి' అయ్యాడు.

~~[illegible]~~
~~[illegible]~~

'... మహానక్షత్ర ప్రపంచంబులోఁ
బుడుగంబుటలుం గాక వేదలకు నాప్తుల్ చుట్టుపక్కంబులు
న్గలరే ...'

అని అస్పృశ్యుని ఏకాంత/ఒంటరి జీవితం లోని వేదనని చిత్రించి కరుణారసాన్ని పొంగులు వారిస్తాడు. పులుగు పిట్టలే తనను అస్పృశ్యుని చెప్పి గబ్బిలం లాంటి తన గోడు వెళ్ళబోసుకుంటాడు.

'కరుల గుండెలు కరిగి నిర్ఝరములట్లు
ఉబుకుచున్నవి దారుల నన్యో బడింప
ఒక్క కన్నీటి కాదర ప్రజల సంఘ
నిర్మించెనే యొక్క కన్నీటి చుక్క.'

ఈ పద్యంలో కవి ప్రకృతి తనని ఓదార్చడానికి కన్నీళ్ళని సెలయేళ్ళ గా పారిస్తున్నదని తన లాంటి మానవుడు మాత్రం ఒక్క కన్నీటి చుక్క కూడా కార్చలేక పోతున్నాడని చెప్పి పాఠకుల గుండెల్లో అస్పృశ్యుని కోసం బాధపడే తపన ని కలిగించే ఇంతటి కరుణారసాన్ని చిత్రించాడు. ప్రాణం లేని ప్రకృతి వాడి వేదనని అర్థం చేసుకున్నప్పుడు ప్రాణమున్న లాంటి వారం మనం స్పందించలేక పోవడం, జాషువా గారి రచనలు చదివిన తర్వాత అసలు సాధ్యం కాదు.

'కుడుపు లేక పదం రాదని నా నమ్మిక' అని చెప్పిన జాషువా కవిత్వం లో అక్షరం అక్షరాలో కరుణారసం నిండుకుంటుంది అతని వేదననీ అతని వర్గం వారందరి వేదననీ వెల్లడిస్తుంది. పై నుంచి పెదాల నుంచి రావటం కాక కాలుతున్న కడుపు చివర నుంచి దూసుకు వచ్చే కవిత్వం హృదయాల మీదికి ప్రసరిస్తుంది. ఇలాంటి జాషువా కవిత్వం సజీవంగా నిలుస్తుంది.

హాస్యం & దాని వెనకనున్న ఆక్షేపం రెండూ చెప్పాలి...

గురజాడ కథానికల్లో సున్నిత హాస్యం

తెలుగు సాహిత్యం లో ఆధునిక భావ సాహిత్య యుగాన్ని ఆరంభించిన మహాకవి ప్రజాకవి గురజాడ. వాడుక భాష కు పట్టం గట్టి భావ సాహిత్యాలను ప్రజల ముంగిటికి తెచ్చినవాడు గురజాడ. తన సమకాలీన సమాజంలో ఉన్న వైరుధ్యాన్ని చాలా సాంఘిక విశ్వాసాల వల్ల ప్రజలకున్న మూఢనమ్మకాల్ని ఆనాటి దారుణ సంఘటనల కుహనా భావజాలాన్ని తన కలం ద్వారా ఎండగట్టినవాడు గురజాడ. ఆయన కథానికలకు మనసుల్లోకి చొచ్చుకుపోయే శక్తి నిచ్చింది ఆయన వాడిన ఆక్షేపం తో కూడిన సున్నితహాస్యమే.

గురజాడ రచనలన్నింటిలోనూ ఆరోగ్యకరమైన సున్నితహాస్యం అలరిస్తూనే ఉంటుంది. ఆ తరం లోని పానుగంటి, చిలకమర్తి, కందుకూరి వారి రచనలు ఇంకా వేరే ఆంగ్ల రచనల ప్రభావం కూడా గురజాడ సాంఘిక విమర్శకు హాస్యాన్ని ఉపయోగించుకునేందుకు దోహదం చేశాయి. చెప్పదలచుకున్న అంశాన్ని మరీ సూటిగా చెపితే అది మనసుల్ని నొప్పించడమే గాక సాహిత్య సౌందర్యాన్ని కూడా పాడుచేస్తుంది. ఏదైనా ఎదుటి వారిని నొప్పించకుండా చెప్పడం ముఖ్యం. అందుకు ఆక్షేపణతో కూడిన హాస్యం చక్కగా ఉపయోగపడుతుంది.

గురజాడ కథానికల్లో ప్రధానంగా కన్పించేది.
అధిక్షేపక హాస్యమే అయినా దానితో పాటు సన్నివేశబలమైన (1) హాస్యము, పాత్రల స్వభావం (2) చేత జనించే హాస్యము, పాత్ర పలికే భాష (3) ద్వారా కూడా హాస్యం ఒలికించడం కన్పిస్తుంది.

'దిద్దుబాటు' కథానిక లో రచయిత చక్కని హాస్యం పండించాడు. కథానాయకుడు గోపాలరావు "మీ అమ్మేదిరా ?" (1) అని తన భార్యని ఉద్దేశించి అడిగినప్పుడు నౌకరు "మా యమ్మా ? ఉంటున్నది బాబూ." అంటాడు. అలాగే గోపాలరావు "'ప్రియ' పోయి (2) 'అయ్యా' నాటికి వచ్చెనా?" అనగానే నౌకరు "పెయ్యి పోయిందా బాబూ!" అనడం గ్రామీణుల భాష ద్వారా రచయిత సాధించిన హాస్యం. గోపాలరావు కమలిని లేకుండా తాను బతకలేనని చెప్పుమని రాముడికి వివరించి ఏం చెప్తావని అడగ్గా రాముడు "అదంత నాకేం తెల్దు బాబూ -- పట్నంలోకి బంగారం బొమ్మలాంటి సానెమ్మొ రొచ్చినారు.. ఆ సానెమ్మొర్ని (3) సూసేకాన్నుంచి పంతులు మనసు, మనసులోనేదు నా మాటిని రండి. లేకుంటే మీ సిత్తం. అంటాను" అనడం పాత్ర స్వభావం లోంచి జనించే హాస్యం. ఈ కథ చివర్లో పుట్టింటికి వెళ్లిందనుకున్న కమలిని మంచం కింద నుండి బయటకు వస్తుందని తెలియగానే సగటు పాఠకుడు

ఆశ్చర్యం తో పాటు ఆ సన్నివేశం లోన్ని మలుపు ద్వారా అప్పటి దాకా ఆ విషయం తెలిసి(4) రాముడు చేసిన నాటకం తెలుసుకొని మనసారా నవ్వుకొంటాడు.

"మీ పేరేమిటి ?" కథానిక గురజాడ హాస్య సందర్భం లో మరో కెరటం. వైష్ణవులైన నాయుళ్ళు 'నామాలకి నామం పెట్టి'(1) త్రైతం పుచ్చుకుంటున్నారని చెబుతాడు. పద ప్రయోగం లో సాధించిన హాస్యమిది. గుండం లోకి వాడు మనవాళ్ళయ్యగారి నిశ్చయం కాగానే 'చేసుకట్టో యెవరికి కానరాలేదు గాని మనవాళ్ళయ్య నోరు వెళ్ళబెట్టాడు'(2) అన్న వ్యాఖ్య హాస్యాన్నిస్తుంది. రామినాయుడు మనవాళ్ళయ్య తో "సీతమ్మ గుండంలో అనపకాయ తుంబలాగ తేలి యీతలాడితే నీ ముఖం అంజప్పలాగా! యెట్టకట్టే కబుర్లు మానేసి ---- అగ్గి దాటు !!" అన్నప్పుడు ఆ భాష లోంచే హాస్యం పొంగులు వారుతుంది. వైష్ణవులు గుండం లోకి దిందుకు చేస్తున్న యత్నం గమనించి 'ఈ గడబిడ కనిపెట్టి కృష్ణమాచార్లు అటెళ్ళి దాక్కున్నాడు'(3) అని రచయిత చేసిన వ్యాఖ్య హాస్యం పండించేందుకే.

మనవాళ్ళయ్య - కలెక్టరు హాస్యకథ

భార్యా భర్తల మధ్య వయసు అంతరం అధికంగా ఉన్నందున అనుమానపు భర్త తో భార్య పడే అగచాట్లను చూపించే 'మెటిల్డా' కథ లో మాత్రం రచయిత హాస్యం కన్నా 'ఒకర్తి మంచి కొదనడానికి మన మంచేం తగలడుతుంది ?' లాంటి వ్యంగ్యోక్తులే అధికంగా ప్రయోగించాడు.

'మీ పేరేమిటి?' కథలో అధిక్షేపాత్మక హాస్యం పాలు ఎక్కువ. 'ఈ దేశంలో పాండిత్యము(4) ఉండదు గనుక, సోమయాజులు వారు స్నానమాడి గుంటలూ తేవ్వ' అంటూ అర్థం లేని మూఢ నమ్మకాల్ని వ్యాఖ్యానించారు. శివుడి (బుద్ధ) విగ్రహం మీద మనసుపడ్డ బ్రిటీషు దొర కి విగ్రహం అమ్మజూపిన శరభయ్యని దొంగ గా గుర్తించక ఆ దొర పరమ మహేశ్వరుడేటు చేత ఆ విగ్రహాలను కోరినాడని, భక్తవాత్సల్యం చేత శివాజ్ఞ అనుసరించి శరభయ్య విగ్రహాన్ని పెట్టుకుని వెళ్ళాడనీ దొర నుంచి పొలిమేర దగ్గరలో వృషభ రూపంలో రంకె వేసి మరీ దాటేశాడని కథ అల్లుతారు. దీనిపై కంభాల వీరయ్య ద్విపద(5) కావ్యం రచించి అచ్చు వేస్తాడు, ఆ ఉభయుల కీర్తి దిగ్దంతములకు వెల్ల వేస్తుంది. రచయిత చెప్పిన ఈ కథ ఎంత హాస్యాన్ని కల్గిస్తుందో అంతగా మతం పేరుతో పబ్బం గడుపుకునే దొంగ భక్తుల్ని, ప్రజల మూఢభక్తిని అధిక్షేపిస్తుంది.

వైష్ణవుల్లో ఎవరు గుండం దూకాలన్న విషయంలో పడ్డ తర్జన భర్జనలు, దేవుని మీద భక్తి కన్నా చెదని పులిహోర, (చక్కెర పొంగలి) సక్కెర పొంగళం మోజుందని ఎవరికో చివరికి గుండంలోకి దూకేద్దామన్న ఆళ్వార్ల(6) దాకా వివరిస్తూ రచయిత చేసిన కథాకథనమంతా హాస్య స్ఫోరకమే. విగ్రహారాధన మీదా అవతారాల మీదా, మతాల మీదా రచయిత రాసిన అధిక్షేపణల్లోనూ హాస్యం ప్రదర్శితమైంది.

'సంస్కర్త హృదయం' కథానిక గురజాడ ఆంగ్లం లో రాసిన దానికి తెలుగుసేత. ఏంటీనాచి ఉద్యమంలాటి [illegible], సంస్కర్తల హృదయాల్లోని డొల్లతనాన్ని బాగా వెల్లడిస్తుంది కథ. 'పగలల్లా(1) తాను ఏంటీనాచ్‌ననీ, రాత్రిళ్ళు మటుకే ప్రోనాచ్‌ననీ' బారిష్టరు చేత చెప్పించడం లో అధిక్షేపంతో నిండిన హాస్యం కన్పడుతుంది. మునసబు గారు నిష్పక్షపాతం చూపెట్టేందుకే నాజూకు భోగంపిల్లను సంపాదించి, కాలక్షేపం కోసం తన భార్య చెంత ఉంచడం భార్య కోసమా(2) ఆయన కోసమో! వేశ్యల గురించి చెబుతూ 'భోగం పడుచులకు ప్రాయంవచ్చిన వాళ్ళంటే వాళ్ళకొక్కసారి ఇచ్చేటంతటి అభిమానం పుట్టుకొచ్చింది. తమ కోసం తమ పరువు ప్రతిష్ఠ నిలబెట్టడం కోసం రెండు పెళ్ళాలున్నా చెలికత్తెలు ఎందరైనా సావాసం చూపిస్తారు, తమ ప్రియురాళ్ళ మీద వారికెంతటి దయాభిరాగాలో! దీనికి ప్రతిఫలంగా, యథోచితమైన [illegible] ప్రోనాచ్ వారికి భోగం పడుచులు అడపా దడపా అందిస్తారని [illegible] గారి సంస్కరణావాదులు పేరు చెబితే, సాని పిల్లల వాళ్ళకి గంగ వెర్రులెత్తుతోంది. 'ఆది [illegible] పద్యాల్లో గురజాడ వారి హాస్యరచన తొంగిచూస్తుంది. (X)

'మతము : విమతము' కథానిక లో గురజాడ హాస్యం అధిక్షేపణాన్ని బాగా తోడయ్యింది. పుల్లం బొట్లు [illegible]. కనబడవేదు కాబట్టి తిరిగి నాలో పాదాం అగ్ని నారాయణ భట్టు తో 'మళ్ళి మొట్టికే నాకే

మావద్దాలికి ఉనకు (1) కాళ్ళు కావు గదా?' 'దానికి సిగ్గేసిన గోపురం గోపురమన్నది మీకు కావలసివంటే మా ఊరు రండి' అనడం భాష నుంచి నుడికారం నుంచి జనించే హాస్యాన్నిస్తాయి. గుడి పగలగొట్టి మ్లేచ్ఛులు మసీదు కట్టారని నారాయణ భట్టు అనగానే పుల్లం బొట్లు 'దేవుడెందుకు (2) ఊరుకున్నాడు, స్వామీ' అని అడగడం ఆ పాత్ర అమాయకత్వాన్ని తెలుపుతూ హాస్యాన్ని ఇచ్చినా నిజానికది మత మౌఢ్యం లో కళ్ళు మూసుకుపోయిన వారందరికీ కళ్ళు తెరిపించే ప్రశ్న. ఓ పక్క గోపురం గుడి కూడ లేవని నారాయణ భట్టు బాధపడుతుంటే 'ఏమి తీరుగా కట్టాడు (3) స్వామీ, మసీదు!' అన్న పుల్లం బొట్లు అనడం సంభాషణ లో హాస్యం పండిస్తుంది. 'దేవుళ్ళకి వీ పొట్లాట లేవు. మన (4) సాపాటు మాట ఆలోచించరేం?' అన్నప్పుడు హాస్యం వెనుక ఈ మతభేదాలు మనుషులకే గాని దేవుళ్ళకి కాదన్నది ధ్వని.

ఈ విధంగా గురజాడ గారి కథానికల్లో హాస్యం ఉత్తమశైలి లో సామాజిక వాస్తవాలను ఎండగట్టడం లో తోడ్పడింది. కఠిన మైన చేదు నిజాల్ని ఒక్కొక్క సారి హృదయాల్ని ద్రవింపజేసే కపటులను దాచేందుకు హాస్యం వాడబడింది. సామాజిక పరిస్థితుల్లో లోతైన గల ఆవేదనలు దాగుంటే, వాటిని చిత్రించడంలో విమర్శించడంలో హాస్యం వాడిన వైనాన్ని ప్రదర్శించింది - గురజాడ దుఃఖపు బాధను విమర్శ ధోరణును హాస్యం మాటున దాచి చిత్రించారు. ఈ కథలని గంభీరమైన విషయాలని

చర్చిస్తూ కేవలం హాస్యం కోసం హాస్యం కాకుండా సామాజిక విమర్శ కొక సాధనంగా ఆయన హాస్యాన్ని వాడుకున్న తీరు హాస్యం లో గురజాడ చేసిన రచనా లాఘవం.

'ఏమి తీరుగా కట్టాడు స్వామీ, మనీడు!'

'వాడి శ్రాద్ధం కట్టాడు!'

(X) ~~ఈ~~ కథాంతం లో 'సంస్కరణాంటే ఇదే! ఒకర్ని లేవనెత్తబోయి మనమే కింద బడ్డం' అనే మాటలు వినబడగానే ప్రొఫెసరు తప్పించుకోవడానికి పారిపోవడం ఆ తర్వాత వేగంగా ఊరొదిలి పెట్టడం/ ఊరి నుంచే ఉడాయించడం ఆ సన్నివేశం సున్నిత హాస్యం అందించినా దాని మాటున సంస్కర్తల హృదయాల లోని డొల్లతనం మీద సునిశితమైన విమర్శ కనిపిస్తుంది.

- సరళ తో తను జ్ఞానమేటు ఎక్స్పెరిమెంట్లు చేస్తున్నాడనే సంగతి కొంతమంది విద్యార్థులు పసికట్టారు.
- 'ప్రపంచపు చివర వరకూ' అన్న మాటలు రంగనాథయ్యరు కి అగలడం
- సరళ ని పెళ్లిచేసుకోవడానికి ఎవర్ని తేవాలో అని ఆలోచించి చివరికి సరళ కి తగ్గవారెవ్వరూ దొరకరని తనకే పెళ్లి కాకుండా ఉంటే ఎంత బాగుండునని ప్రొ॥ అనుకోవడం!

గురజాడ కథానికల్లో స్త్రీ పాత్రలు ఔన్నత్యం

తెలుగు సాహిత్యంలో ఆధునికతకు వైతాళికుడు గురజాడ అప్పారావు గారు. తెలుగులో కథానికకు ఆద్యుడాయనే. భాష, భావం, వస్తువు, పద్ధతి, శిల్పం, ప్రక్రియ ఇలా అన్నింటిలోనూ ఆధునికుడు గురజాడ. గురజాడ సాహిత్యం యావత్తూ స్త్రీ జీవితం పట్ల గొప్ప అవగాహనతో మత ఛాందసం పట్ల ఆవేదనతో రచించిందే, ఇదే ఆయన కథానికల్లో కూడా గోచరిస్తుంది.

కె.వి. రమణారెడ్డి గారి మాటల్లో చెప్పాలంటే "గురజాడ సాహిత్యానికంతటికీ సామాన్య లక్షణాలలో ఒకటేమిటంటే పురుష పాత్రల మీద స్త్రీ పాత్రల శీలాధిక్యమనాలి. వేశ్య కావచ్చు, వ్యభిచారిణి కావచ్చు. అర్ధకులాల నేరజాతి ఎవరైనా ఎవరైనా సరే, స్త్రీ విషయంలో అప్పారావు అభిమానం సదవగాహనతో కూడుకున్నది. కథలలో గుండెనిబ్బరం గల నాంచారమ్మ మెటిల్డా వంటి మెటిల్డా పక్కన, సూరమ్మ రాయి లాంటి వేశ్యాయువతి సరళ, భర్త మనస్సును తన మీదికి [illegible] మరలించుకునేందుకు యుక్తి పన్నవలసి వచ్చిన కమలిని లాంటి సామాన్య సంసార స్త్రీ పక్కన నీతి స్త్రీ పురుష సంబంధాలకు గల కళాకోటి రూపాలలో కొన్నింటిని చూస్తూ కనబడుతున్నారు."

తొలి తెలుగు కథానిక అయిన 'దిద్దుబాటు' లో, కథానాయిక కమలిని వేశ్యాలోలుడౌతున్న భర్తను సరిదిద్దేందుకు తాను అతనికి దొరకకుండా పుట్టింటికి వెళ్ళినట్టు ఉత్తరం వ్రాసిపెట్టి ఇట్లోనే మంచం కింద దాక్కొని భర్త స్పందన గమనిస్తూ అతడు పశ్చాత్తప్తుడైనట్లు అర్థమైంది కిలకిల నవ్వులతో బయటకు రావడంతో కథ ముగుస్తుంది.

ఈ కథలో ప్రధానంగా స్త్రీలు తమ సమస్యలను తామే గుర్తించడం, వాటికి పరిష్కారాలను తామే కనుగొనడం అనే విషయాన్ని తెల్పారు. విద్యావంతులయిన స్త్రీలే వాటిని సమర్థంగా సాధించగలరని కమలిని ద్వారా నిరూపించారు. ఆ రోజుల్లో సానికొంపలకు వెళ్ళే భర్తలను చాలామంది భార్యలు అది సహజవర్తనంగా భావించి క్షమించి వదిలేసేవారు. అయితే కమలిని మాత్రం తన భర్త అక్రమ వర్తనానికి దాసుడవుతున్నాడని అది తన భవితవ్యాన్ని ప్రభావితం చేసే సమస్య అని గుర్తిస్తుంది. దారి తప్పుతున్న భర్తను సరైన మార్గానికి మళ్ళించడం యోగ్యురాలైన భార్య కర్తవ్యం. ఈ కర్తవ్య పాలనను ఆమె ఇతరులపై ఆధారపడటం కంటే తన స్వశక్తి పై ఆధారపడటమే మేలని తలచి తన కార్యం నెరవేర్చుకుంది. తన సమస్యను పరిష్కరించుకోవడానికి కమలినికి తన విద్య తోడ్పడింది.

ఈ కథలో కథానాయకునిచే "భగవంతుడి సృష్టిలోకెల్లా ఉత్కృష్టమయిన వస్తువ విద్యనేర్చిన స్త్రీరత్నమే" అని "ఇంగ్లీషువాడు భార్యను 'బెటర్ హాఫ్' అంటాడు

అనగా పెళ్ళాం మొగుడికన్న దొడ్డది అన్నమాట." అని గురజాడ వారు పలికించడం స్త్రీల ఔన్నత్యాన్ని చాటేందుకే, స్త్రీవిద్య అవసరాన్ని చెప్పేందుకే. అలాగే గోపాలరావు నౌకరు రాముడితో నీ కూతుర్ని బడికి పంపిస్తున్నాం కదా, "మా వాళ్ళకంటే అప్పుడే దానికి ఎంత నాగరికత వొచ్చిందో చూడు" అనిపించడం కూడా స్త్రీ విద్య అవసరాన్ని, విద్య నేర్చిన స్త్రీ ఔన్నత్యాన్ని చాటేందుకే.

"మీ పేరేమిటి?" కథానిక లో దొంగభక్తి మూఢనమ్మకాలలో ధనికుడైన సారధి నాయుణ్ణి వైష్ణవం లోంచి చేజారి పోకుండా చేసేందుకు గుండం త్రొక్కించేందుకు వైష్ణవులు ఎవర్ని ఎన్నిక చేయాలో తర్జన భర్జనలు పడుతుంటారు. అక్కడ వారికి మగాళ్ళందర్ని నిలేసి సమస్య పరిష్కరించిన ధీరురాలిగా నిలిచేది నారాయణమ్మ పాత్ర.

"ఈ ఇంటికి వెలుగు తెచ్చినది మా కృష్ణమాచార్యులు భార్య నారాయణమ్మ. ఆమె తల్లి తండ్రి కూడా పండితులౌట చేతను ఆంధ్ర గీర్వాణముల యందు మంచి జ్ఞానం సంపాదించింది. పురాణం ఈ ఊళ్లో ఆవిడ చదివినంత అర్థవంతంగానూ, రసవంతంగానూ యెవరూ చదవ జాలరు" అని రచయిత నారాయణమ్మని జ్ఞానవతిగా పరిచయం చేస్తారు. ఇదా ఆవిడ రూపంలోనూ రూపానికి సద్వంశమైన గుణసంపత్తి కలిగినది. ఇల్లా వైభవం కూడా ఆమె వల్ల పెట్టుకుంటారు అని నారాయణమ్మ నిర్వహణా సామర్థ్యాన్ని

తెల్పాడు.

వైష్ణవులు ముసలివాడని కూడా చూడకుండా . . నాంచారమ్మ మామగారు రంగాచార్యుల్ని గుండం లోకి తోద్దామనుకుంటారు. వెంటనే మామ వెనుక నుంచి ఒక చేతి కరదీపంతో వేగంగా చేత సూరకత్తి పట్టుకుని నిబ్బరంగా అడుగు వేసుకుంటూ వచ్చింది నాంచారమ్మ. మామగారి వేళ్లు పట్టుకున్న గూండాల వంక బాకు చూపి "దుష్టుల్లారా! ఈ పరమ పవిత్రమైన బ్రాహ్మణ్ణి వదుల్తారా. బాకుకు బలి ఇచ్చేదా?" అని అడిగింది. వాంఛాత్మగా వచ్చిన ఆ 'వీర రూపాను' ను చూసి అందరి ధైర్యాలూ అడుగంటాయి. ఆ తర్వాత సందర్భాలలో నాంచారమ్మ అసలు భక్తి దేవుడి మీద కాదని ప్రసాదం చక్కెర పొంగలం, పులిహోర మీదని బండారం బయట పెడుతుంది. 'ఏ దేవుడిమీదనయినా నిజమైన నమ్మకమున్నది పడిస్తే ఒక్క గుండమే కాదు, అన్ని కష్టాలూ తరించవచ్చును' అని కళ్ళు తెరిపించే మాట అంటుంది. నేను మీ మామగారి పేరు స్మరిస్తూ గుండం తొక్కుతాను వెంట రాగల వైష్ణవులెవరున్నారని అడిగ్గా ఎవ్వరూ పలుకలేదు. (ముసలాయన్ని తోసి పై నుంచి చూడ్డానికి మీరంతా వీరులా అని నిలదీస్తుంది. (నిరసన గా ఓ నవ్వు నవ్వి) చివరకి తురక వాడైన పీరుసాయిబు చేత గుండం తొక్కించే ఉపాయం చెప్పి సమస్య పరిష్కరిస్తుంది. "ఈ పచ్చి తురకకి గుండం తొక్కిటకే భగవంతుడు పాపాసన్నిధిలో ఇచ్చాడు గనుక మీ వైష్ణవ మతం గొప్ప అయితే తురక మతం గొప్ప?" అని మతమౌఢ్యం మీద చురక అంటిస్తుంది.

కష్టాన్ని / కష్టసాధ్యాలను సాధించిన సంతోషాలూలని పొందుతుండగా పై నిమిటి ఎదురైనప్పుడు నారాయణమ్మ ప్రేమ పరిహాసములు హెనుగాను దృష్టిలో చూసెను, అని చెప్పి రచయిత స్త్రీ సర్వకార్య సమర్థురాలని నిరూపించాడు. వేదాంతానికి లౌకికానికి వారధి అయిన స్త్రీ ఔన్నత్యాన్ని నారాయణమ్మ చాటుతుంది.

'మెటిల్డా' కథలో నాయిక 'బంగారు బాయిలు వెలిగిన మేని సొంపు నెమలి పింఛము వలె ఒడలును కమ్మిన చెదరిన తలకట్టు' గల సౌందర్యవతి. ఆమె భర్త 'యుసలిపులి' అనుమానపు మొగుడు పెట్టే బాధల్ని మౌనంగా అనుభవిస్తున్న స్త్రీ ఆమె. ఎదురింటి కాలేజీ కుర్రాడి వల్ల తన కాపురంలో చిచ్చు రేగినప్పుడు తలవంచుకుని వారి చేసిన వారిని పొమ్మని 'ఉత్తరం' రాసి పంపుతుంది. ఇక ఎత్తేసి పాదాం అనుకున్న ఆ కుర్రాళ్ళ ఆ ఉత్తరమే ఆపుతుంది. చివరికి ఆ విద్యార్థుల కారణంగానే మెటిల్డా కి చెర వీడుతుంది. రచయిత ఈ కథలో కూడా స్త్రీ విద్య స్త్రీల సమస్యా పరిష్కారాల్లో తోడ్పడటం అన్న అంశాన్ని స్పృశించారు.

'సంస్కృత హృదయం' కథానికలోని వేశ్య యువతి సరళ మధురవాణిని మరపిస్తుంది. సరళ చక్కని మనిషి. తీయని కంఠస్వరం. శాస్త్రీయ సంగీతాన్ని చక్కగా అభ్యసించింది. పియానో సమయాలలో, ఉత్సవాలలో, పియానో పాటలను పద్యాలను పాడాలని నేర్పుగా నేర్చుకుంది. ఎవరికి రాని సంగీతాల స్వరాలు, తెలుగు పద్యాలు, కృతులు పాటలు ధారాళంగా వచ్చును. రాజకీయాల ఉద్యమం కోసం

అహోరాత్రములూ శ్రమించి రంగనాథయ్యరు ఈ చందర స్త్రీ స్వాదేశాలు ఉండాలా నాటి స్త్రీల అభ్యున్నతి అవార్చ్యమైన ధోరణి ని తెచ్చేందుకు సరళ ని ప్రతినిధిగా వాడుకొంటాడు.

రంగనాథయ్యరుకి ప్రత్యుత్తరంగా సరళ రెండు సంస్కృత శ్లోకాలు రాసి పంపడం ఆమె పాండిత్యాన్ని తెలుపుతుంది. "సృష్టిలో అనాది నుంచీ పాపం, పుణ్యం ఒక దాని పక్క ఉంటాయని ధర్మాల్నే ఉన్నాయి". "విజ్ఞానం పుదయించే వరకూ, మంచీ చెడ్డా ఒక సరసనే పెరిగాయి కదా! మాయ అనేది ఒకటుండటాన్నేను. ఆ మాయకి, శీల మానసీల అనేవి రెండూ రెండు కవల పిల్లలు. మరి మాయ లేని సృష్టి లేదు!", సరళ చెప్పిన ఈ మాటలు ఆమె తాత్విక జ్ఞానానికి నిదర్శనాలు. ఒక వేశ్య అయినా వేదాల జ్ఞానాన్ని సొంతం చేసుకున్న సరళ ఔన్నత్యం గొప్పది. వివాహం గురించి 'అంటే ఎవరో ఒక బంధాలకి నేను కలకాలం బానిసగా బతకాలని పడివుండాలని మీ తాత్పర్యం' అంటూ వివాహ బంధం లోని అసమానతల్ని ఎండ గట్టింది. "నా బాటు భాగం పిల్లను ఏ మర్యాదస్థుడు పెళ్ళాడతాడో చెప్పండి మీరే!" అని సరళ వేసిన ప్రశ్న ఆమె వాస్తవిక ఆలోచనలకి దర్పణం.

వ్యభిచార నిర్మూలన ఎలా సాధ్యమో, ఎలా అసాధ్యమో రంగనాథయ్యరు ఆలోచించలేదు. పుస్తకాల్లోని సిద్ధాంతాలు వల్లె వేయడం తప్ప ఆచరణలో వర్తింప చేయడం ఎలాగో ఆలోచించని రంగనాథయ్యరుకి తనని సంస్కరించవచ్చిన సంస్కర్తకి వాస్తవాన్ని బోధించిన నేర్పరితనం సరళది.

'సౌదామిని' ఆణిముత్యాలు కథాసంపుటంలోని అసంపూర్ణ నవల. స్త్రీ స్వేచ్ఛ, సాహసం, స్త్రీల ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన అవసరం మొదలైనవాటన్నిటికీ భాష్యంగా నిలుస్తుంది సౌదామిని. 'వయసు లో చిన్నదైనప్పటికీ ఆమె భావాలు ఉన్నతమైనవి. మనుషులను జయించిన వారికున్న గొప్ప గర్వభావం ఆమెకున్నది. ఆమె ఒక నైటింగేల్' 'తరచుగా జరిగేటట్లు రాచరికంలో గాక ప్రేమలో కొందుకున్న అధికార చైతన్యం ఆమెది' అన్న రచయిత వ్యాఖ్యలు సౌదామిని వ్యక్తిత్వ ఉన్నత శిఖరాలను చేరుస్తాయి. సౌదామిని శుష్కవిద్య లా ఆరితేరింది. సంగీతంలో శ్లోకాల్లో పురాణ జ్ఞానం లో ప్రావీణ్యం గలది. సౌదామిని అనంత స్వేచ్ఛాకామిని.

ఈ విధంగా గురజాడ కథానికల్లోని స్త్రీ పాత్రలన్నీ పాఠకుల మనసు మీద చెరగని ముద్ర వేసేంత ప్రభావితమైనవి. "ఈ సమాజంలో స్త్రీల కష్టాల గాథలకు కారణం నాకు తెలుసును. తిరిగి వివాహమాడకూడదనే నియమం, విడాకుల హక్కు లేని కారణం, ఆర్థిక స్వాతంత్ర్యం లేకపోవడం స్త్రీల కష్టాల గాథలకు మూలాలు" అని అర్థం చేసుకున్న గురజాడ విద్యావంతురాలైన స్త్రీ తన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించుకోగలదని 'ఆధునిక మహిళలు భారతదేశ చరిత్రను తిరిగి రచిస్తారని' విశ్వసించారు. ఈ

విశ్వాసమే గురజాడ గారి సాహిత్యమంతటా ప్రతిబింబించింది.

కృష్ణ పక్షము — ప్రకృతి కవిత్వము

1) శుద్ధ ప్రకృత్యారాధనలు Pantheistic feeling

   ఉదా: ఆకులో ఆకునై పూవులో పూవునై

   — —

2) పలాయనవాదం వ్యక్తీకరించేందుకు

   ఉదా: స్వేచ్ఛాగానము

3) పల్లె కవిత్వం లో భాగం గా 'మైకేల్' లిరికల్ బాల్లాడ్స్ పోలిక లో...

   ఉదా: వెర్రిపాట

4) ప్రణయ కవిత్వం లో భాగం గా

   ఉదా: తేటి వలపు, ఎల ప్రేమింతును?, నా విరుల తోట...

5) ప్రకృతి లోని అంశాల్ని మానవీకరించడం

   ఉదా: విరిబోడె, లోకము, తేటి వలపు

6) ఉపమానాల కోసం

   ఉదా: అన్వేషణము

7) బాల్యస్మృతి స్మరణం ---

8) విషాద మాధుర్యం చే ప్రకృతి పై విషాదాన్ని ఆరోపించడం ...

→ కంటికి కనిపించిన ప్రకృతి గాక గుండెకు స్ఫురించిన ప్రకృతినే.

వర్డ్స్‌వర్త్ -- Apocalypse
Spiritual Consecration

Q. కృత్రిమాలంకారముల కన్న సహజ సౌందర్యమే ముగ్ధ మనోహర మైనదని వెల్లడించడమా ? లేక శ్రమైక జీవన సౌభాగ్యానికి ఆనాడే పట్టం కట్టడమా ? - పింగళి సూరన సుగాత్రీ శాలీనుల కథ ద్వారా చెప్పదలుచుకొన్నదేమో వివరించండి. 78

Ans: పింగళి సూరన సుగాత్రీ శాలీనుల కథ సమకాలీన ప్రబంధాలకు అన్ని విధాలా భిన్నమై విలక్షణంగా భాసిస్తుంది. కృత్రిమాలంకారముల కన్న సహజ సౌందర్యమే ముగ్ధ మనోహరమైందని ఇటు సుగాత్రి వంటి "స్త్రీ సౌందర్యపరం"గాను అటు "కావ్య కన్య పరం"గానూ కవి వెల్లడించారు. అలాగే కృత్రిమ రాజ భవంతుల సౌందర్యం కన్న "ప్రకృతిలోనే" నిజమైన సౌందర్యం దాగుందని నిరూపించారు. (x) ~~(శాలీనులు దంపతులు చేసే వ్యవసాయం ఉన్నా సుగాత్రీ శాలీనులే భారతీయ పూజ కష్టం స్వయంగా తోటపనులు చేస్తూ) శ్రమైక జీవన సౌభాగ్యానికి పింగళి సూరన చేతనాడే పట్టం కట్టించారు.)~~ 1

శ్రమైక జీవన సౌభాగ్యాన్ని పింగళి సూరన నిజంగా గ్రామీణుల మనసులకి చిత్రించారు. అక్కడ తోటపనికి నియమించగానే శాలీనుడు శారదా దేవి పూజ కి ఉపయోగపడుతుందని 2

'అధిక మోదంబులో నతడాదరించి
సంతతంబు అదేక నిష్ఠల దలిర్చు
— — —
— — నా పూవుదోట నుజకటు పెంచెన్'

అని సూరన వర్ణించారు. ఈ వాక్యాల్లో పని ఇష్టపూర్వకంగా స్వీకరించడం కన్పిస్తుంది. అలాగే

(x) శాలీనుని తోట తన స్వభావ సౌందర్యంతో తన కథకి సౌందర్యాన్ని ఇస్తూ శ్రమైక జీవన సౌందర్యానికి ఆనాడే పట్టం కట్టాడు!

స్వీకరించిన పనిని ఎంతో నిష్ఠ లో ఏకాగ్ర చిత్తము లో ఎల్లప్పుడూ బాధ్యతాయుతం గా చేయడం పని పట్ల శ్రద్ధ, ఇష్టాల వల్లనే సాధ్యమౌతుంది, కాలినడక కి ఇవన్నీ చేయడం అతనికి పని పట్ల ఆసక్తి వల్లనే. 'అనితరము వెంచెన' ఆచార్యుడు తల్లి బిడ్డ ను పెంచడం శ్రమ గా కాక ఎంత మానసికానందంతో పెంచుతుందో కాలినడక కి ఆయుధాలు పెంచాదరిస్తుంది. లోపము చేయడం గొప్పదైన విషయమేమీ కాదు.

'నీ కెత్తు వేళల నీ కెత్తు బంధు వా
మనకు గాయాలు పొందగ నమ్మక్కి
— — — దివిరతంబు'

పద్యం ఇందుకు నిదర్శనం.

నరకేత్తేందుకు వాలువలను పొందాగా తమ్ముచ్చడం, అప్పాలు పెట్టేందుకు కత్తి, గడ్డలి, మొదలైన పరికరాల్లో తగిన మార్పులు, ఆకారాలు ఉక్కులోహాన్ని ఎన్నుకోవడం, మొక్కలకు సరైన పొందులు తప్పడం కాలినడక చేశాడు. అలాగే అభిమాన పడకుండా స్వయంగా తానే గంపల్లో ఎరువు తెచ్చి చల్లేవాడు. అల్లు కట్టేందుకు తగిన తేల 3
తమ్మలను తగిన పద్ధతులలో వంచి అల్లు కట్టేవాడు. నారు పోయాలిన చాలు నారు పోయడం, కొమ్మ నాటాల్సిన చాలు తమ్మ నాటడం చేశాడు. అలాగే వీటిలో ఏ ఒక్కదాన్ని విసుగు చెందకుండా కాలినడక 'అంత కంతకును మెచ్చు వారి తోడ ను' అతిరతంబు గా చేశాడనడం లో అతడు శ్రేష్ఠమైన జీవన సౌభాగ్యాన్ని ఆస్వాదించడం కన్పిస్తుంది. వ్యవసాయ వృత్తి లోని వారికి ఈ పనిలో

ప్రేమ ఉత్సాహం కలిగించడం కైతల ద్వారా మనం వింటూనే 79
ఉంటాం. కాలినుడి లో ఇట్టి సూరన చిత్రించినది ఇదే.

'అంగ పరిచ్ఛేదము నైఋంగారక' నాలినుడు ఆస్థానం లో ప్రమించి తులసి, గేదంగలు, మల్లెలు, సురంగవటు ఇత్యాది సర్వ విధాలైన పూల మొక్కలను వర్ణదేయుంగము గా పెంచాడు. సూర్య కిరణాలు ఎక్కడా సోకడానికి వీల్లేని దట్టమైన నీడ లో, పుప్పొడి లో నుండి, మకరందపు జల్లు లో, చల్లదనంలో కలిగి సర్వ శోభా సంపన్నంగా ఉన్న ఆ బృందావనం ను చూసుకొని కాలినుడు మనసు లో అమితానందాన్ని పొందాడు. తాను కల్పించి నాటు చేసిన వేలం పెద్దగా ఎదిగితే ఏ కైతకైనా ఆనందం లో మనసు నిండి పోతుంది. అలాంటి సుగాలు కైతను కాలినుడు ఇట్టి ప్రతిబింబిస్తున్నాడు. 4

ప్రపంచ జీవనమే భూగోళ నాలినులకే దూరమయ్యే దగ్గర కు చేర్చినట్లు గా చిత్రించడం సూరన సాధించిన వైవిధ్యత. లోపలి మనుల్లో భర్త పట్ల ప్రేమ లో ఆటా పాటలు నింపుకున్నవారిని లోపల తనువు లో సుగాలి చివరికి తన సిగ్గు ను కలిపి లోకం లోని వనుల్లో దిగుతుంది. 5

కృత్రిమాలంకారముల కన్న సహజ సౌందర్యమే మెచ్చ మనోహరమైందని వెల్లడించడానికి కవి కి ఇట్టి అవకాశం దొరికింది. తాను సింగారం చేయడానికి భర్త ఒప్పుకోకపోయినా బలవంతం గా వనుల ఎందుకోవడం లో సుగాలి కూడా ఇష్టపడే పని చేయడం కన్పిస్తుంది. పనికి ఆభరణాలు లేదంటం కాబట్టి 'సామ్మెల్ల ... మెలుగున్న నిడి' చీర ను పరిచుట్టు చుట్టుకొని పల్లెకి దిగింది. 6

సమకాలీన ప్రబంధాలలో నాయికలకు వివిధ ఆభరణాలలో మిక్కిలిగా కలిగిన కృత్రిమ సౌందర్యాన్ని

93 అందునా నాయికల నీచుల సౌందర్యాన్ని మాత్రమే విపరీతంగా వర్ణించారు. కాని సూరన ఈ సందర్భంలో లూటిలా పుటిలేని మామూలు రైతు మహిళ నిరలంకృత సహజ సౌందర్యాన్ని అందునా విశేషించి చలత్సౌందర్యాన్ని వర్ణించడం సహజ 7 సౌందర్యం మరింత మనోహరమైందని చాటేందుకే.

|| లేరెండ్లు జమదేడు కుచ్చెళ్ల నిడగ
దగ్గ బొట్ల గద్దంటు ద్రవ్వి త్రవ్వి
త్రెఘ్ఘెన పేటుదు బల్విడి కలంపంగను
వడి నెట్టునట్టును నడచి నడచి
ఎమడూసి కెంపుల చెక్కు లొద్దంబులు చర్చి
మళ్ళకు మడవలు మార్చి మార్చి
నడుము వేదివయి నడకపల గడువ, సిం కా
పున దగ మొంకలు మెరిసి మ్రోసి
చిఱ్ఱు చెమట బిర్రు వింత క్రమ్మెలుగు లోడ
గామురు మెనాప్ప, సారెకు గప్పు తడల
నెమిలికై పైన దాలుచు మొగి మొగి
మొల్ల పువులు నాసపు సింపెసకి మెసగి ||

ఈ పద్యం లో సుగాత్రి సహజ నిరలంకృత చలత్సౌందర్యం సరసంగా ఆహ్లాదకరంగా ఉండటమే గాక తర్వాతి ప్రబంధాల్లో వలె మితిమీరిన అసభ్య అసహ్య వర్ణనలా కన్పించదు.

తన పనుల్లో సాయపడేందుకు వచ్చి కష్టపడే చూస్తున్న భార్యను శాలీనుడు 'వెఱ్ఱిపడుచు! ఎంత మాఱున

నేలరంగడు దాటవు గావు, నీవు దాటు మేలు కెంత దూరం మసటూ!

అయినా తన చిత్తరియున్న మునిగింటలో ఆమె నుదుట చెమట బిందువులు

తుడవడం పరస్పరం తలిసి గ్రహించే గ్రామీణ జీవుల పరస్పర 8

ప్రేమానురాగాల కు, శ్రేష్ఠత జీవన సౌభాగ్యానికి పట్టం

కడుతుంది.

నాటి ప్రబంధాల్లో అధికంగా ఆకాంక్ష వర్ణనల్లాంటి

రాజభవనాల గొప్పలు, వాటి కృత్రిమ సౌందర్యం మధ్యనే మానవ జీవిత

చిత్రణ జరిగేది. కవి పూరన ఈ కథలో ప్రకృతి సహజత్వం 9

మధ్యనే నడిపించారు.

ప్రతీకాత్మకత, (ఇది ప్రతీకవాదం నుంచి పూర్తిగా

భిన్నమైంది, దానితో ఏ సంబంధం లేనిది) లేదా రసాత్మకత

ప్రాధాన్యం ఇవ్వబడ్డట్టు చూస్తే ఇందులో సహజ సౌందర్యానికే పట్టం

కట్టడం కన్పిస్తుంది. ప్రబంధ ప్రక్రియ గా వర్ణనకే పెట్టింది పేరు.

అయితే నాటి ప్రబంధాల్లో అధికంగా అర్థరహితమైన శబ్ద అలంకార ప్రయోగాలతో

మితిమీరిన వర్ణనలు పెరిగి పోయాయి. పూరన ఇలాంటి ఆడంబర

అలంకారాలతో కావ్యానికి సౌందర్యాన్ని పెంచక పాఠకుడి భావ సహజ సౌందర్యాన్ని

మరుగున పడేస్తున్నాయని భావించారు. అనవసర అలంకారాల భారం వల్ల

కావ్యానికి మేలు కన్నా కీడే ఎక్కువని తలచారు. అందుకే సూత్రప్రాయముల

కథ లో లోటులేదు. శబ్దార్థాలంకారాల స్వాభావికతే సమయోచితంగా 10

ప్రయోగించి అలంకారిక కథలో రమణీయమైన స్వాభావికత లోనే నడిపారు.

తన ఈ భావాన్ని కవి తన పద్యాల్లో రీతులు చేయడం

మాత్రమే గాక కథ లోని పాత్రల ద్వారా గూడా ప్రతీకాత్మకంగా

చెప్పడం విశేషం. యుగాల కావ్యాలకు అయితే ఆమె సహజ

సౌందర్యం చేతనే ఆదరింపబడినట్లు చూపడం కావ్యాల సహజ

సౌందర్య మగ్న మనోహరత్వాన్ని చూపేటందుకే. కథ చివర్లో ఏ గౌరీ దేవియో సావిత్రీ దేవియో ఆశీర్వదించినట్లు గా గాక సరస్వతీ దేవి ఆశీర్వదించినట్లు గా కవి చిత్రించడం కూడా ప్రతీకాత్మకంగా ఈ బలం చేకూర్చే అంశం.

ఈ కథ లో నాయికా నాయకుల్ని ఎన్నుకోవడం లోనే కవి ప్రత్యేక జీవన సౌభాగ్యాల పట్ల ఆసక్తి కనిపిస్తుంది. భరతుడి వర్గీకరణ ప్రకారం దివ్యపాత్ర గాను, దివ్య-మానవ పాత్ర గాను, మానవ పాత్ర గాను ఇలా మూడు ప్రకృతులు ఉంటాయి. సమకాలీన ప్రబంధాల్లో మానవ పాత్రలు నాయికా నాయకులు కావడమే అరుదు. ఒకవేళ మానవపాత్రలు నాయకులైతే అవి గూడా వారిని గొప్ప రాజులు గానో లేదా గొప్ప బ్రాహ్మణ వంశం వారిగానో చిత్రించేవారు. ఇక మానవపాత్ర గా స్త్రీయే అయితే గొప్ప రాణి గా రాకుమారి గా చిత్రించబడేది. కానీ పింగళి సూరన ఈ కథ లో సమకాలికుల కి భిన్నంగా 11
ముందడుగు వేసి లోతు పనులు చేసే సామాన్య రైతు ను, భర్త కు తోడు గా ఉంటూ మించిన ఉత్సాహం తో లోతు పనులు చేసే రైతుమహిళ ను నాయికా నాయకులు గా స్వీకరించి రాణే కాదు రైతు కూడా నాయకురాలే అనిపించారు. రాకుమారి, రత్నాభరణాలు ధరించిన ఆమె కృత్రిమ సౌందర్యం కన్నా రైతుమహిళ, ఆమె సహజ సౌందర్యపు నిగ్గు తో ఆహ్లాదకరమైనదని నిరూపించారు.

సుకుమారి నాలికముల కథ లో పింగళి సూరన ఇలా అటు కృత్రిమాలంకారముల కన్న సహజ సౌందర్యమే మనోహరమైనది 13
ఇటు ప్రత్యేక జీవన సౌభాగ్యం సాటిలేనిదని డిక్కాంటి చాటి చెప్పారు. సూరన ఆధునిక భావాలను సమకాలీనులు అంతగా మెచ్చుకోలేకపోయినా ఆధునికులు గుర్తించి గౌరవిస్తున్నారు.

నిరలంకృత సుగాత్రి లో (అందుకు ఎదురుగా అలంకృత సుగాత్రి ఉన్నప్పుడే) తీవ్ర విరహాన్ని అనుభవిస్తున్నప్పుడు కూడా స్వాంత చక్కగా వర్ణించారు. నిజానికి ఇక్కడ ప్రత్యక్షంగా కృత్రిమాలంకారముల లోని పాత్ర సహజ నిరలంకృత సౌందర్యాధిక్యతని కవి స్పష్టం చేసి 12
చూపారు. ఎదురుగా ఉన్నది తాను విరహం పొందుతున్న స్త్రీయే కాదు కాలేమడు లో ఏ బలమైనా లేదు. అందువల్ల కారణం ఆమె అలంకృతయై ఉండడం, అందుకే మనసు కోరుకుంటున్నది విరహం పొందుతున్నది ఆమె నిరలంకృత రూపం లో, ఈ పాత్ర స్థితి ని కవి

"అది యేమి యింపులైన నగయో కెలుసక యూరక దత్తరిల్లెనే
మది కడు నాటుకున్న ప్రథమంపు దదర్శన యొప్పిదంబు లా
చెదరిన వన్నె, యా కుసుమ సీమలు ఘనత్వర, యా విలోల, యా
సదమల ప్రేమ యా రతుల భంగులు కాల విశాల గాల్పగన్."

పద్యం లో రమణీయంగా చిత్రించారు. ఇందు సంవాదాలు సమ్మిళిత సుగాత్రి మాత్రం పట్టించుకోకుండా లోటు లో ప్రేమిస్తున్నప్పుడు ఆమె సహజ సౌందర్యం తెలుసుకోలేకుండా ఉండడం ఆ సహజ సౌందర్యానికి అలౌకికంగా ఆకర్షితుడవుతుంది తెల్పుతుంది.

మొక్కపాటి 1934 ప్రథమ ఆంధ్ర రచయిత్రుల సమావేశం లో 6

Gist

1) Intro → సమాజ సౌందర్యం < స్త్రీ సౌందర్యం, కావ్య ", ప్రకృతి " ఆత్మైక → శైలి, శైలి మహిళ, నాయికా నాయకులు

2) ఆత్మైక ... ప్రేమికుల మనసులలో ... "అధర మోదంబులో" ... అనేక బెంబేన తల్లి బిడ్డని ఆత్మగా కాక మానసిక ఆనందంలో

3) తొలుపని సులువుగాదు ... "నీకెత్తు వేళల ..." విసుగు చెందక అంతకంతకు పెచ్చు పెరిగే లాలు ఉలుకులు ... ఉత్సాహం వల్ల కమ తెలియు

4) అంగపరిమితులు తెలియక విరిగ పాలు పెరుగు హృదయంగమంగా ... [illegible] ... నాళాలు, ఊరవడిన లేత బాల్యాం లోతు పెరి ... మానసికానందం ... సగటు శైలి

5) శారీరక శ్రమ దంపతుల్లో దగ్గర చేయడం ⑥ "నా యిల్లే నా యిల్లు మాటలు గనివిడి" సమాజ సౌందర్య గొప్పతనం, చెప్పే అవకాశం

6) "సుగాత్రి చలత్సౌందర్యం "తోరంపు జవుదోయి ..."

7) "ఎంత మాత్రమున తెలియంగ..." "ఘరస్పరం కలిసి ఆమిగే క్రమశీల పరస్పర ప్రేమానురాగాలు

8) రాజ భవనాలు శృంగారమార్గాలు కాక పచ్చని ప్రకృతి

9) రమాస్తోత్రం ... స్వభావోక్తి ... పద్యాల్లో + ప్రతిశాలీకరంగాను సరస్వతీ దేవి ... బలమైన తోడు

10) కృత్రిమ / ఆలంకారికతల సుగాత్రి విడిచి ఉన్నా ఆమె నిరలంకృత రూపంలో కవిని విహరం

11) దివ్య, దివ్య-మానవ, మానవ పాత్రలు ... మానవ పాత్రలయితే రాజు / రాణి కాని సూరన శైలి & శైలి మహిళ సాగే నాయికా నాయకుల ఎంపిక లోనే ఆ. జీ. సౌం. & పట్టం గట్టాడు

12) ముగింపు → సమాజ సౌందర్యం + ఆత్మైక జీవన సౌందర్యం రెండూ ఏక కాలంలో చిత్రించాడు

పైనాటి "విప్లవాంధ్ర సాహిత్యము" లో
వ్రేళ్ళూనిన & పనికి వచ్చే విధానాలు
రాజ్యాంగ ప్రతిపాదిత సూత్రాలు ప్రతిపాదించిన
Revolutionary Naturalism (విప్లవాత్మక
ప్రకృతి సిద్ధాంతము), Humanism
(మానవతావాదము) వంటివన్నీ రాజ్యాంగసిద్ధాంతా-
-నికి ఆధారాలు ప్రమాణాలు. అలాగే "Social
Contract" సిద్ధాంతాన్ని సమర్థించి
ప్రతిపాదించింది. అలాగే "స్వాతంత్ర్యం"
ప్రజాస్వామ్యాన్ని సమర్థించింది.

అంతేగాక రాజ్యాంగ సిద్ధాంతం పై
కూడా మానవతావాదం బలమైన ముద్రవేసింది.
జీవన, వర్ణవ్యవస్థ, కులవృత్తి మున్నగునవి
హక్కులు న ప్రధానాంశం గా గుర్తించబడుట

12
MAY
FRIDAY

PRIORITY	PHONES TO MAKE	APPOINTMENTS

లో / చిత్రించటంలో కూడా ప్రభావవంత
పని చేసింది.
భారతదేశంలో స్వాతంత్ర్యోద్యమంలో
ఉత్తేజితమైన పత్రికలలోని నాయకా, నాయకుల
చిత్రాలలో, కూడా ప్రభావం చెరగని ముద్ర
వేసింది.
కార్మిక కర్షకుల ప్రత్యక్షరూపాల
అవినాభావసంబంధములను ఆకర్షణీయంగా వర్ణించటానికి
కూడా సిద్ధాంతాలే అత్యుత్సాహముగా పని చేశాయి.

APPOINTMENTS	PHONES TO MAKE	PRIORITY

రొమాంటిక్ కవులు కేవలం [illegible] ప్రాధాన్యమిచ్చిన
కల్పన (imagination) & అనుభూతులకు [illegible].
ప్రాచీనత్వాన్ని అద్భుతత్వాన్ని సమర్థించుకొన్నారు.
[illegible] 'ప్రకృతి' ని [illegible] పైకి
తెచ్చారు: సాంప్రదాయిక [illegible] & [illegible] [illegible].
[illegible] [illegible] & [illegible] [illegible].
రొమాంటిక్ కవిత్వ లక్షణాలు :

"To see a world in a grain of sand
A heaven in a wild flower
To hold infinity in the palm of the hand
And eternity in an hour." — బ్లేక్

Sunday 14

ఇంగ్లీష్ రొమాంటిక్ కవుల ప్రధాన గుణాలు
1) ప్రకృతి ప్రేమ 2) [illegible] చైతన్య పునరుద్ధరణ

15
MAY
MONDAY

PRIORITY	PHONES TO MAKE	APPOINTMENTS

3) ప్రాదేశికశక్తులు 4) కాలస్వరూపశక్తులు
5) ఆధ్యాత్మికశక్తులు 6) సాంఘిక ప్రేమశక్తులు.

ప్రకృతి ప్రేమ

ప్రకృతి ని సంప్రదాయవాదుల్లో ఒక రకం భావనాశాస్త్రం గా చూడడం లా వర్ణవత్తది ఆదివేమన చెప్పె. నిజానికి ప్రకృతి కేవలం బాహ్యంగా కనిపించేది కాదు అది దివ్యనిధానం. విశ్వానికి జీవానికి ప్రకృతి స్వతంత్రమైనది భావించారు. అందుకే ప్రకృతిని ~~[illegible]~~ Apocalypse (భగవత్ సాక్షాత్కారం) గా తలచారు. నిజానికి మనం నిత్యం చూసే కొండలు, గుట్టలు, నదులు, చెట్లు, పక్షులు, జంతువులు అన్నీ దైవత్వ స్వరూపాలు గా గోచరిస్తాయి.

2000 MAY 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31

APPOINTMENTS | PHONES TO MAKE | PRIORITY

వర్డ్స్‌వర్త్ మానవులను కూడా ప్రకృతిలో దర్శించాడు. అందుకే వాల్టర్ రాలే "He saw men and women as trees walking" అన్నాడు. వర్డ్స్‌వర్త్ ప్రకృత్యభిమానానికి ఉదా

"To me the meanest flower that blows
Can give thoughts that do often lie
too deep for tears"

[అతి సామాన్యమైనదైనా పువ్వులు జీవన పరమార్థాన్ని బోధించగలవని వర్డ్స్‌వర్త్ అభిప్రాయం.]

ప్రకృతిని ఆధారంగా చేసి ప్రకృతి సందర్శనం వల్ల మానవులలో కలిగే మనః ప్రవృత్తులను వాటి పరిణామాలను ప్రతిఫలింపచేయటం ఇతని ప్రాశస్త్యం.

రొమాంటిక్ ఆదర్శవాదం = Romantic Idealism

17
MAY
WEDNESDAY

PRIORITY	PHONES TO MAKE	APPOINTMENTS

ప్రణయ తత్త్వము

రొమాంటిక్ కవులలో షెల్లీ, కీట్సు, బైరన్ మొదలైనవారు ప్రణయ తత్త్వాన్ని రసవత్తరంగా ప్రతిపాదించారు.
వీరు ప్రతిపాదించిన 'రొమాంటిక్ ఆదర్శవాదానికి' వీరి ప్రణయ కవిత్వానికి ప్లేటో తత్త్వం మూలాధారం.
స్త్రీ పురుషుల ఆత్మలు ఒకే అఖండాత్మయొక్క ఆ అఖండాత్మ రెండుగా విడివడి స్త్రీ పురుషులు ఏర్పడ్డారని చివరికి ప్రణయ సూత్రంతో స్త్రీపురుషులు ఏకమై ముడివడిపోయినప్పుడు - నప్పుడు ఆ ఖండాత్మలు తిరిగి అఖండాత్మగా - అఖండత్వం సిద్ధిస్తుందని ప్లేటో తత్త్వము.
ఈ ప్లేటో తత్త్వాన్ని రొమాంటిక్ కవులు ఆదరించారు.
షెల్లీ ప్రేయసి ని "Spirit's sister" అనడం వెనుక ఉద్దేశం ఇదే. షెల్లీ తన "Love's Philosophy" లో ఈ ప్రణయతత్త్వాన్ని ఇలా ప్రతిపాదించాడు.

2000 MAY 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31

APPOINTMENTS	PHONES TO MAKE	PRIORITY

✓ రొమాంటిక్ కవులలో షెల్లీ, కీట్సు, బైరన్ ముఖ్య కవులు ప్రణయతత్త్వం కవిత్వపరంగా ప్రతిపాదించిన కవులు. వీరు దర్శించిన రొమాంటిక్ ఆదర్శవాదం కి ప్లేటో తత్త్వం మూలం. స్త్రీ పురుషుల ఆత్మలు మొదట అఖండంగా ఏకంగా ఉండేవని ఆ అఖండాత్మని రెండుగా విడదీసి స్త్రీ పురుషులుగా రూపొందించిందని మరల వీరిద్దరు ప్రణయసూత్రం లో ముడివడి పోయినప్పుడు ఆ రెండాత్మలకి [illegible] కలుగునని ప్లేటో తత్త్వము. ఈ తత్త్వాన్నే రొమాంటిక్ కవులు ప్రతిపాదించినది. షెల్లీ ప్రేయసిని 'spirit's sister' అని సంబోధించటం లో ఈ తత్త్వమే ఆవిష్కరిస్తోంది. ఈ ప్రణయతత్త్వాన్ని షెల్లీ 'Love's philosophy' కవిత లో చక్కగా ప్రతిపాదించెను.

PRIORITY | PHONES TO MAKE | APPOINTMENTS

"The fountains mingle with the river
And the river with the ocean
The winds of heaven mix forever
With a sweet emotion
Nothing in the world is single
All things by a law divine
In one spirit meet and mingle
Why not I with thine?"

రెల్లుపూల పక్షుల ప్రేమ సవ్వడుల దృశ్యాలు ఎలా
చూడలేదు. ఆమె సౌందర్యదేవతలా నా స్వప్నంలోకి వచ్చింది.
మెరుపులు ఉరుములుగా చేసి వారికి దివ్యత్వము
సముద్రపు అలల వల్ల ప్రవాహమయ్యేది
వారు విన్పించారు.

86

20
MAY
SATURDAY

APPOINTMENTS	PHONES TO MAKE	PRIORITY

షెల్లీ పాటల క్రింద ఉరకలు వేసే పురుష హృదయం
ప్రాణము కట్టి చేసిన భగవంతునికి. భగవత్ ప్రేమ
లో లేకుండాగునది ఏది అభిప్రాయం — షెల్లీ
కవి కాల్పనిక కవుల శ్రేష్ఠం సంయోగ సంధి
ప్రణయాన్ని దర్శించలేదు. ప్రధానం గా వియోగ
శృంగారము ను విశాద మాధుర్యము తో పాడు-
చున్నారు.

"Our sweetest songs are those that tell
of saddest thought" — షెల్లీ

Sunday 21

ఆలంకారికులు పూర్వాచార్యులు చెప్పిన "విప్రలంభ సంభోగం"
రెండింటిలో వీరు విప్రలంభమును, సంభోగమును,
ప్రణయం (పెళ్ళి) ను ద్వైతముగా చెప్పారు. పూర్వ
సంప్రదాయం లో ఇది సంయోగ శృంగారానికి ప్రాధాన్యత / ప్రాముఖ్యం
ఇచ్చారు. ఇటువంటి వియోగ ప్రాధాన్యమైన పద్ధతులు

2000 JUNE 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30

కాల్పనిక కవుల ప్రత్యేకత ఉంది.

22
MAY
MONDAY

PRIORITY: అద్భుతత్వము

PHONES TO MAKE

APPOINTMENTS

Romance శబ్దానికి అర్థం 'అద్భుతం'. 20వ శ
తాబ్ది తెలుగు సాహిత్యంలో విప్లవ ప్రభావం నుండి
విముక్తి పొందాలని, ఎక్కడో ఏ గంధర్వలోకాలకు
— ఊహల రెక్కల సాయంతో ఎగిరిపోవాలనని కవులు
కవులు రాస్తుంటారు. వాటిల్లో అద్భుతత్వాన్ని
(appreciation)తో రచనలు చేశారు. Lyrical Ballads
లాంటి కొన్ని రచనలు అద్భుతరసాత్మకాలు!

ప్రణయం ప్రేమ — బైరన్
మానవతావాదం / ఆదర్శవాదం — షెల్లీ
సౌందర్యోపాసన — కీట్సు
పల్లెపట్టు జీవితం — వర్డ్స్

A thing of beauty is a joy for ever
— Keats

APPOINTMENTS	PHONES TO MAKE	PRIORITY

23
MAY
TUESDAY

మానవతా వాదము

ఈ దృక్పథం సమాజానికి సౌభ్రాతృత్వం ప్రసాదించింది. కులమతభేదాల్ని [illegible] పెకలించి [illegible]చింది. మనుషులందరికీ స్వేచ్ఛలు, సౌఖ్యాలు ఉండవలెనని ఎలుగెత్తి చాటినది. వ్యక్తిస్వేచ్ఛను బలపరిచింది. అంధవిశ్వాసాలకు స్వస్తి చెప్పి విజ్ఞాన చక్షుస్సునందించింది. శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించింది. వాస్తవికతకు శ్రీకారం చుట్టింది.

24
MAY
WEDNESDAY

ఆంతర్య చిత్రణము

భావకవిత్వమువలన ఆంతర్యచిత్రణము ప్రధానమైంది.

దీనివల్ల భా.క. కి క్రింది లక్షణాలు చేరాయి.

1) స్త్రీ శరీరముల బాహ్య సౌందర్యానికి బదులుగ ఆత్మసౌందర్యం గుణసౌందర్యం వెల్లడించే వర్ణనలు వచ్చాయి.

2) కవి తనకి నచ్చిన స్త్రీ: ప్రేయసి ఎదురుగా లేకుండా [illegible] పైగా వెళ్ళిపోయినట్లు కాదు.

3) ప్రకృతి వర్ణనలలో బాహ్య వివరాలకి బదులుగా సుకుమారమైన సౌందర్యతత్త్వం నిర్దేశించారు. అలాగే చర్మచక్షువులు చూసిన ప్రకృతి కాక మనోనేత్రాలతో భావించిన ప్రకృతియే వర్ణించింది.

4) ఆత్మాశ్రయతత్త్వం, ఆరాధనతత్త్వం వంటివి చోటుచేసుకొన్నవి. ఆంతర్య భావనలోని వైలక్షణ్యాలు పద్ధతులు ప్రత్యేకంగా వెలువడింది.

5) సాంప్రదాయ లౌకిక సంప్రదాయాలకు బదులుగా సర్వమానవ

2000 MAY 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31

88

25
MAY
THURSDAY

APPOINTMENTS | PHONES TO MAKE | PRIORITY

ఆత్మానందం అందులో దక్కుతుంది.

6) కవి తన పాత్రలలో ప్రవేశించి కేవలం తాను తన వ్యక్తిత్వాన్ని విస్మరించాలి, ఇతరుల సుఖదుఃఖాలలో తన్మయమైపోయేస్థితి ఏర్పడాలి. దీన్ని Keats 'Negative capability' అన్నాడు.

26
MAY
FRIDAY

PRIORITY	PHONES TO MAKE	APPOINTM ENTS

శ్రీశ్రీ "అభ్యుదయ రచయితలు : విప్లవ దృష్టి"
అనే వ్యాసం లో అభ్యుదయ రచయితలు దేనిమీద విప్లవం
తెస్తారనే ప్రశ్నకి సమాధానంగా " వీరు తెచ్చే
విప్లవం సాంఘికమైనది, రాజకీయానికి సంబంధించినది.
సాంకేతికం [illegible] పరిగణించే దృక్పథం మీద
వీరు తిరుగుబాటు చేస్తున్నారు. కొత్త రచయితలకు ప్రకృతే
ప్రమాణాలు. కొత్త తరాలవల్ల సాంకేతికమైన మార్పు
-తోను ప్రజల జీవితాలను మళ్ళీ నిర్వచించవలసినంత
అవసరముంది. కొత్త రచయితలు పాటుపడుతున్నారు."
ఈ "కొత్త తరాలలో" సాంఘిక చరిత్ర
సమస్తం కలిసి ఉంది.
మొదట చెప్పిన అనువాదకుల
దృష్టిలో సంస్కృతిని అన్వయించుకోవాలి. [illegible]
[illegible] పరిణామాలు [illegible] ఉండాలి.

2000 MAY 01 02 03 04 05 06 07 08 09 10 11 12 13 14 15 16 17 18 19 20 21 22 23 24 25 26 27 28 29 30 31

APPOINTMENTS	PHONES TO MAKE	PRIORITY

ఇందువలన ఏనాడూ వర్గభేదాలు లేవు. ప్రజల జీవితాలంతా
హాయిగానూ సుఖంగానూ వెలువడ్డాయి.

తర్వాత బానిస సమాజం వచ్చింది. ఈ సమాజంలో
యజమానులు బానిసల నోళ్ళనొక్కి సౌకర్యాలను తమ ఇష్టం
తిప్పుకున్నారు. తర్వాత వచ్చిన జమీందారీ సమాజంలో
సాంప్రదాయం జమీందారుల చేతిలో కేంద్రీకృతమైంది.
వీరితోపాటు కర్తలు రాజుల్ని భూస్వాముల్ని రాజ్యాంగాలుగా
చేసికొని రచనలు చేశారు. ప్రజలు తిరగబడవలసిన పని
పోరాల్సి వచ్చింది.

తర్వాత వచ్చిన పెట్టుబడిదారీ
సమాజంలో సాంకేతికం పెట్టుబడిదారుల ఆశయాల ప్రకారం
మారిపోయింది. ధనికుల, భూస్వాముల అధికార దాహాలు ; వారి
ఆశయాలు , సమస్యలు రాజ్యవ్యవస్థలై పోయాయి.
కొత్తవి మార్పులు వీరి పరిశీలనలో ఉన్నందున

29
MAY
MONDAY

PRIORITY	PHONES TO MAKE	APPOINTM ENTS

ప్రాంతీయమైన ప్రజల సాంస్కృతిక సంప్రదాయాలని
ప్రస్తుత దశలో [illegible] వర్గ చైతన్యం మార్క్సిజం
నా విశ్వాసాలకు అనుగుణంగా సాంస్కృతికంగా నా కవిత
సమస్యల్ని పరిష్కరించుకోవడం [illegible]
అట్టి సంస్కృతి అభ్యుదయ సాంస్కృతిక [illegible]
అభ్యుదయం. మార్క్సు నిర్దేశించిన చారిత్రక
భౌతికవాదం (Historical Materialism) [illegible]
అగ్ని 'అగ్ని గీతాలు' వెనుక నిగూఢంగా ఉంది.

Q. చారిత్రక - సామాజిక దృక్పథం లో వ్యాఖ్యానించండి.

పరదా పద్ధతి మాన్పిరో కంటికి గుప్పల్ పోసి యంగళ్ళయం
దరు మాణిక్యము లమ్మినారట మనోహంపీ మహా
విర గండండు మహేంద్ర వైభవములన్ సాంధ్రస్థ మండలి
స్వరి పాలించిన నాటి పెద్దలను తలంపన్ మేను గంపించెడిన్.

Ans: క్రీ.శ. 20 వ శతాబ్దంలోని అర్ధభాగంలో జాతీయోద్యమ నేపథ్యంలో పురావైభవ సంకీర్తనను ప్రశంసిస్తున్న గుర్రం జాషువా గారి 'గబ్బిలం' లోని పద్యమిది.

గుర్రం జాషువా గారి 'గబ్బిలం' కాళిదాసుని మేఘ సందేశము వలె సందేశ కావ్యము. దక్షిణాదిన ఉన్న ఒక దళితుని మనోవేదనను హిమాలయాల్లోని ఈశ్వరుని కి గబ్బిలం చేత సందేశం పంపించే నెపంతో కవి దేశారాధన చేయడం ఈ కావ్యం లో ప్రధానాంశం. కవే స్వయంగా "నిజమున కతని యుద్దేశ్యము దేశారాధన" అని తెలపడం ఇందుకు నిదర్శనం. శివుని వద్దకు వెళుతూ దారిలో దర్శించవలసిన ప్రదేశాలను, వాటి గొప్పతనాన్ని వర్ణిస్తూ హంపీ క్షేత్రము గురించి వర్ణించే సందర్భంలో ఈ పద్యం వస్తుంది. విజయనగర సామ్రాజ్య సంపద వైభవాలను వర్ణిస్తూ అంగళ్లలో బహిరంగంగా మణిమాణిక్యాలను అమ్మేవారని తెలిపాడు. శ్రీకృష్ణదేవరాయలు ఆంధ్రభూభాగాన్ని మహేంద్ర వైభవం లో పరిపాలించిన ఆ గొప్పవాణ్ని తలుచుకున్నంత మాత్రానే శరీరం సంతోషాతిరేకంతో కంపించిపోతుందని పద్య సారాంశం.

క్రీ.శ. 16 వ శతాబ్దం లోని దశాబ్దాల్లో

హంపి నగరం రాజధాని గా కృష్ణదేవరాయలు విజయనగర సామ్రాజ్యాన్ని సర్వరంగాల్లో కీర్తిశిఖరాన్ని సాధిస్తు వైభవోపేతంగా పాలించి దేశచరిత్ర లో తన కాలాన్ని సువర్ణాక్షరాలతో లిఖించుకొన్నాడు. దాన్ని స్మరించడమే ఈ పద్యం లో ఉంది.

నిజానికి ఈ పూర్వవైభవ స్మరణ అంతా జాతీయోద్యమాని కి ~~ఊపు~~ నిచ్చిందని. బ్రిటీషు వారి పాలన లో భారతీయ జాతి అవమాన భారం లో కృంగి పోయి ఉంది. [illegible] న్యూనత కి గురై ఉంది. ఈ భావాలు పోగొట్టి ఆత్మవిశ్వాసం కలిగించడానికి, వలసవాద చరిత్రకారులు భారతదేశం పట్ల హీనంగా చూడడాన్ని ప్రతిఘటించడానికి జాతీయ చరిత్రకారులు ఒకప్పుడు మనదేశం చాలా గొప్పదని రచనలు చేశారు. గురజాడ వారి మీద ఆ ప్రభావం పడింది. అందువల్ల ఆయన చేసిన దేశవైభవ సంకీర్తన అంతా జాతీయోద్యమం లో భాగమైన పూర్వవైభవ సంకీర్తనమే.

బ్రిటీషు వారు తాము రాకముందు భారతదేశం అనేక చిన్న చిన్న రాజ్యాలుగా ఉండేదని తామే సమైక్యత పాలన అందించామని అసలు భారతీయ జాతీయత సృష్టికర్తలు తామేనని చెప్పుకొన్నారు. కాని వలసవాద చరిత్రకారులు తప్పించి ఇతరులెవ్వరూ దీని అంగీకరించలేదు.

ఇంకెందరు జాతి గా భారతదేశం ఎప్పటి నుంచో ఉందని దాన్ని వ్యక్తం చేసే ఆధారం ఇచ్చింది [illegible] అన్నారు. ఇందుకు ఉదాహరణగా క్రీ.శ. 300 ప్రాంతం లోనే గుప్తుల కాలం లోనే కాళిదాసు ని మేఘసందేశం లో దేశవర్ణన ఉండడాన్ని చెబుతున్నారు.

జాషువా తన కావ్యాన్ని ఈ మేఘసందేశం మనస్సులో ఉంచుకొనే రాశారు. అందువల్ల గబ్బిలం లో కవి పూర్వవైభవ సంకీర్తన ద్వారా జాతీయతా భావ పునరుద్ధరణ చేశారని చెప్పవచ్చు.

Q. లాక్షణిక ప్రబంధం తో వ్యాఖ్యానించండి.

పూర్వ వైభవ సంకీర్తన చేయడం ద్వారా జాతి కి ఆత్మవిశ్వాసాన్ని, నూతన ఉత్తేజాన్ని అందించి తద్వారా జాతీయోద్యమానికి కొత్త ఊపిరి పోయడమే లాక్షణిక సిద్ధాంతం గుర్రం జాషువా గారి 'గబ్బిలం' లోని పద్యమిది.

(x) ఇంతటి ఘనచరిత్ర మనది అని గుర్తు చేసి తద్వారా భారతీయుల్లో ఆత్మాభిమానాన్ని పెంపొందించి అలాంటి వైభవం గల మనం ఇప్పుడిలా బానిసలుగా జీవించడం ఏంటని ప్రతి భారతీయుడూ పౌరుషం తెచ్చుకొని స్వాతంత్ర్యం కోసం పోరాటస్ఫూర్తి తెచ్చుకుంటాడని

92

Q. సందర్భ సహితంగా వ్యాఖ్యానించండి.

హృదయము లేని లోకమున నీది మోసాల బిక్షమంబుగా
నుదయము తోడ్పగా నడచుచుండు సనాతన ధర్మ ధేనువుల్
పిదికెద వాడు పేదల లభింపవు (శ్రీ) గలవారి యిండ్లలో
బెదరి గడప్పు జాలరరవింద భవ ప్రముఖామృతాంధసుల్.

Ans: ఈ పద్యం గుర్రం జాషువా గారి హరిశ్చంద్రోదయము ప్రభావాన్ని
ఇటు ధనిక-పేద అంతరమృత్తుల్ని మార్చినట్టు భావజాలాన్ని
తెలుపుతున్న ఈ పద్యం గుర్రం జాషువా గారి 'గబ్బిలం' కావ్యం
లో ఆక్రోశిస్తున్నం లాంటి సాహిత్యాలో పద్యం

జాషువా గారి 'గబ్బిలం' కాళిదాసుని
'మేఘసందేశం' వలె సందేశ కావ్యం. ఇందులో ఒక దళితుడు
తన మనోవేదన ను 'తలకెత్తుకునుడుకు నడుచు సందేశము' ను
ఒక గబ్బిలం చేత శివునికి పంపిస్తాడు. ఆ
దళితుడు తన బాధను గబ్బిలానికి తన సందేశాన్ని వివరిస్తూ దళితుడు
ఈ లోకం చేత ఇటు దారిద్ర్యం చేత ఎదుర్కొంటున్న వివక్షతను
చెప్పే సందర్భంలోని ఈ పద్యం మున్నది.

2. మనస్తత్వ దృక్పథం లో వ్యాఖ్యానం

మనజభవప్రభావుడగువాని వశిష్ఠ నవత్యశోక మ
న్నననిధిలోన ముంచిన యపారబల సత్త్వుడు నిన్ను బుట్టి యా
యనిమిష లెల్ల వానికి భయంపడు చుందురు ల్లట్టియత్ర్రా
ఘనుకడ కుల్పుడగు మది వొందియె యుప్పరి నిన్ను బొందగన్.

నన్నయ శకుంతలోపాఖ్యానం లో చూపిన మనస్తత్వ చిత్రణా వైవిధ్యానికి ఉదాహరణగా ఈ పద్యం లోని ముగ్గురి మనస్తత్వాలు ప్రతిఫలించిన ఈ పద్యాన్ని చెప్పుకోవచ్చు.

భారత వంశకర్త అయిన భరతుని పుట్టుక ఈ శకుంతలోపాఖ్యాన ఘట్టం లో చెప్పబడింది. అతని కి ఉత్తమ వారసత్వాన్ని అందించిన తల్లి దండ్రులుగా శకుంతలా, దుష్యంతుల ఘనత ఈ కథ లో వివరించబడింది. అట్టి శకుంతల జన్మవృత్తాంతం ద్వారా భరతుని తాత, అమ్మమ్మల గొప్పతనాలని వ్యక్తీకరించే కథాభాగమే ఈ పద్యం. భరతుని తాత విశ్వామిత్రుడు. బ్రహ్మమహిమ వంటి మహిమ గల వశిష్టుని వైరం తోటి సాగరం లో ముంచినవాడు ఆ అపారసత్త్వుడు విశ్వామిత్రుడు. నీవు మొదలుగా దేవతలందరూ ఆ మహర్షి అంటే భయపడుతూ ఉంటారు. అట్టి భయంకర తపః ప్రభావుని చాలకి తపము చెరిచే పని మీద ఇష్టపడి నన్ను పంపించి చెప్పటం న్యాయం కాదని మేనక ఇంద్రుని తో పలికింది.

ఈ పద్యం లో మాట్లాడుతున్నది మేనక,

మాట్లాడినది ఇంద్రుని తో, వర్ణించేది విశ్వామిత్రుని గురించి కాబట్టి, మేనక, ఇంద్రుడు, విశ్వామిత్రుడు వీరి ముగ్గురి మనస్తత్వాలనీ ఇందులో చూడవచ్చు.

మేనక మిగిలిన తోటి దేవతలందరి లాగానే తానూ భయపడడం ఇక్కడ ప్రత్యక్షంగా కన్పిస్తుంది. దాంతో పాటే తాను తిరిగి భూమికి వెళితే వశిష్ఠుని లా నష్టపోతానేమోనన్న భీతి వెల్లడౌతున్నాయి కాని తర్వాత సంభాషణ లో 'అయినను నా పేర్మి విదంబున నమ్మునివరు చిత్తంబు మెత్తన చిత్తజాయత్తంబగునట్లుగా జేసెద' అనడం వలన పరోక్షం గా ఆమె ఆత్మవిశ్వాసం వెల్లడి అవుతుంది. ఇంతటి ఉగ్ర స్వభావుడైన విశ్వామిత్రుడిని వశించి అయినా వెళ్తాననడం చేత ఇదంతా ఆమె స్వోత్కర్ష కన్పిస్తుంది. తన మాటల్లోనే ఇంద్రుడి మనస్తత్వాన్ని ఎదుటి లోపాల్ని ఎత్తి చూపింది. నర్మగర్భం గా మాట్లాడగల మేనక నేర్పరితనానికిది మచ్చుతునక.

విశ్వామిత్రుడు వశిష్ఠుని అపత్యశోకం లో ముంచాడు. అందుకు కారణంగా అతని లోని ఈర్ష్య, మాత్సర్యాలనే మూడవ గుణాల్ని చెప్పవచ్చు. దేవతలకి శాపమివ్వగల శక్తి ఇతనికి ఉంది, అందుకే వారు భయపడుతున్నారు. ఈ శక్తి ఆధిక్యత చేత ఇతనికి దేవతలంటే భక్తి భావమనేది లేదు. అతడు "ఉగ్రకోపి" గా ఉన్నాడు, అందుకే ఇంకా బ్రహ్మర్షి కాలేక పోతున్నాడు.

ఇంద్రుని మనస్తత్వాన్ని కూడా మేనక మాటల్లో చూడవచ్చు. తన పదవి మీద విపరీత వ్యామోహం గలవాడు. తన పదవిని కాపాడుకోవాలని ప్రయత్నించడమే ఒక లోపం. దాని కోసం ఎంతకైనా ఒడిగట్టేందుకు సిద్ధ పడడం మరో లోపం. తన వద్ద తన కొలువు లో సేవలందించేవారిని రక్షించడం యజమాని విధి. అలాంటిది

ఇంద్రుడు తన వద్ద పనిచేసే వ్యక్తిని ఉందుకూ ఒక స్త్రీని తన పదవి కోసం తెలిసి తెలిసి ప్రమాదకరమైన పనికి నియమిస్తున్నాడు. అంటే తన సేవకులు తన కోసమే నని వారిని ఏ విధంగా నయినా వాడుకోవచ్చునన్న భావం గలవాడిగా / మనస్తత్వం గలవాడిగా ఇంద్రుడు కన్పిస్తాడు.

ఈ విధంగా పదాల పొదుపు లో పలువురి మనస్తత్వాల పట్ల అందించిన ఈ పద్యశిల్పం మనస్తత్వ చిత్రణా నైపుణ్యం లో సదా గుబాళిస్తుంది.

4.2. చారిత్రక - సామాజిక దృక్పథం లో ప్రస్థానం

శ్రీశైలశృంగము నొక్క యోజన మహాలింగంబు నీక్షించి, వా
రణాసింబున మందరాద్రియగు దివ్యాంతరంబున మీదికై
యెక్కించ్చి ఘృతంబు నించి నిజ వస్త్రాంతంబు చించి చే
నొక్కన వత్తిగ నేలదారి చేసి శిఖిన యొనర్చె వైశ్వానరున్.

క్రీ.శ. 9 - 14 శతాబ్దాల మధ్య ప్రబలంగా సాగిన భక్తి ఉద్యమాన్ని ఖండిస్తూ 15 వ శతాబ్ది కాలంలో భక్తిమార్గాలు, క్షేత్ర-పర్వ మాహాత్మ్యాల గొప్పదనాన్ని పునరుద్ధరించే ఉద్దేశం లో వెలువడిన గుణనిధి కథా పద్యమిది.

పరమ పాపి అయిన గుణనిధి తన ప్రమేయం లేకుండానే శివభక్తి మహిమ చేతనే సద్గతి పొందడం గుణనిధి కథాంశం. కొడుకు చెడునడతని దాచి తనని పోషించింది గుణనిధి తల్లి ని తండ్రైన యజ్ఞదత్తుడు వెళ్లగొడతాడు. దాంతో అన్నాదరించేవారెవరూ లేక గుణనిధి దిక్కు లేక తిరుగుతుంటాడు. తినడానికేమీ దొరక్క రోజంతా పస్తుంటాడు. శివరాత్రి శివాలయం లో ప్రసాదం సంగ్రహించేందుకు కూచుంటా నిద్రపోయే దాకా మేల్కొంటాడు. తర్వాత మెల్లగా గది లోపల ప్రవేశించి పెద్ద అన్నం కుండ చూస్తాడు. గది చీకటిగా ఉండడం లో తాను తినదల్చిన పదార్థాన్ని తేలికగా చూసుకునేందుకు మూల కొడిగడుతున్న దీపాన్ని పైకి ఎగదోసి, తన పంచె కొంగు చించి, చుట్టి వత్తి గా చేసి, నేతి లో దీపం పాత్ర నింపి, వత్తి కొంగు నేతి లో తడిపి అగ్ని లో సంధానించాడు గుణనిధి. అయితే ఈ యాదృచ్ఛిక చర్యయే 'దీపారాధన' అయింది గా మారడం

ఆసక్తి విశేషం.

చరిత్రకారుల ప్రకారం సంచార పశుపాలక తెగలైన వైదికులకి మన దేశం వచ్చేనాటికి స్థల, కాల మహిమల మీద విశ్వాసం లేదు. స్థానిక స్థిర ఆదిమ తెగల సంస్కారాలలో ప్రభావితమై క్రమంగా వాళ్లూ ఈ విశ్వాసాలకి అలవాటు పడ్డారు. అందుకే వేదాల్లో విగ్రహారాధన, స్థల-కాల మహిమలు లేవు, కానీ పురాణాల్లో మాత్రం ఇవన్నీ చోటు చేసుకున్నాయి.

క్రమంగా గుప్తుల కాలానికల్లా పౌరాణిక మతంలో శైవ, వైష్ణవ సంప్రదాయాలు వృద్ధి చెందాయి. పౌరాణిక దైవాల్లో శివుణ్ణి తమ పరమ దైవంగా భావించేది శైవ సంప్రదాయం, గుణనిధి కథ ఈ శైవ సంప్రదాయానికి చెందినదే.

అయితే క్రీ.శ. 9-14 శతాబ్దాల మధ్య రామానుజాచార్యులు మొదలైన గురువుల కారణంగా భక్తి ఉద్యమం ఉధృతంగా వ్యాపించింది. ఆధ్యాత్మికమైన అంతరంగిక అనుభూతే ముఖ్యమని అర్థరహిత ఆచారాలు, తీర్థ-క్షేత్ర యాత్రలూ అనవసరమని చెప్పారు. అంతరంగిక అనుభూతి, భక్తి భావం నిండిన అంతఃకరణం లేకపోతే ఎన్ని ఆచారాలు పాటించినా ఎన్ని తీర్థాలూ-క్షేత్రాలూ తిరిగినా ప్రయోజనం శూన్యమని భక్తి ఉద్యమం ప్రబోధించింది.

ఇలాంటి భక్తి ఉద్యమమే మరలా క్రీ.శ. 17 వ శతాబ్దం లో చైతన్యుడు, నింబార్కుడు మొదలైన భక్తులచే ఒక వెలుగు వెలిగింది.

ఈ మధ్యకాలంలో అంటే క్రీ.శ. 15,16 శతాబ్దాలలో భక్తి ఉద్యమాన్ని ఖండిస్తూ, ఆ ఉద్యమ భావాలకు వ్యతిరేకంగా అనేక రచనలు వెలువడ్డాయి. ముఖ్యంగా స్థల పురాణాల్ని పునరుద్ధరించి ఎన్నో క్షేత్ర మాహాత్మ్యాలు వెలువడ్డాయి. స్కాంద పురాణం లోని వారణాసి ఖండము నకు తెలుగు అనువాదమే శ్రీనాథుడు క్రీ.శ. 15 వ శతాబ్దం లో రాసిన 'కాశీఖండం'.

[illegible] గా పరమ పాపి అయిన గుణనిధి తన సంకల్పం లేకుండానే యాదృచ్ఛికం గా చేసిన చర్యలు ~~[illegible]~~ శివరాత్రి పర్వ దిన ఉపవాసం, జాగరణ, దీపారాధన, శివదర్శనాలే ఆచారాలు గా మారి శివాలయం స్థలం లోనే యాదృచ్ఛికం గా మరణం పొందడం వల్ల ఆ ఆచార, క్షేత్ర, పర్వ మహిమల వల్ల సద్గతి పొందాడు.

ఈ పద్యం లో ~~[illegible]~~ లోతు రహస్యంగా లీనదాల్చిన ఆహార్యాన్ని తెలిపారు. చూచుకొందుకు మాత్రమే వెలిగించిన దీపం దీపారాధన అనే ఆచారం గా పరిణమించి శివుని ఫలాన్ని దక్కించడం ఉంది.

ఈ విధం గా ఈ పద్యం ద్వారా నాటి చారిత్రక-సామాజిక అంశాలను ఆచార, విశ్వాసాలు, మత తత్త్వం దృష్ట్యా అంచనా వేయవచ్చు.

4. Q1. మనస్తత్వ దృక్పథం లో వ్యాఖ్యానం :

అంతట లక్ష్మి క్రిందు పడ నల్లభిరంబుగ మించి మానసాం
భ్యంతర పూర్ణమైన పతిభక్తి కలశంబున దప్పిమండు యొ
క్కింతయు దాను త్రైవక, యెప్పటియట్ల యలంకృతాంగియై
యెంతయు నింపులొందు యువిన బ్రియుడున్న మనంబులోనికిన్.

Ans: విలక్షణ, విచిత్రాభిరుచిని ఒక మానసిక అంశం నే ఇతివృత్తం గా తీసుకొని రాయబడ్డ సుగాత్రీశాలీనుల కథ లో లోపముల్లో శ్రమిస్తున్న భర్త కి సాయపడాలనే భార్య మనసులోని తపన, ఆ తపన ఆమెకిచ్చిన తెగువ ని చిత్రించే అద్భుత మనస్తత్వ చిత్రణా పద్యమిది.

పింగళి సూరన సుగాత్రీశాలీనుల కథ లో తన బేలతనం దాంపత్య జీవితం లో దగ్గరికి రాలేకపోతుండా ఉన్న శాలీనుడికి తెలియజేస్తుంది. శాలీనుడు అతని అత్తగారు తమ తోటలోని పని కి నియమిస్తుంది. భర్త అలా కష్టపడుతుండడం భార్య సుగాత్రి ని కలవరపరిచింది. ఎలాగైనా అతని శ్రమ లో పాలుపంచుకోవాలనే తపన ఒక వైపు - స్త్రీ సహజ సిగ్గు మరోవైపు ఉండి ఆ సమయం లో ఆమె మనస్సులో ఘర్షణ మానసిక ఫలితం గా చివరికి సిగ్గు అధిగమించి తపన అధిగమించి ఫలితం గా చివరికి సిగ్గు అధిగమించి తపన అధిగమించి సాధించింది. ఆ తర్వాత సుగాత్రి ఏం చేసింది ఈ పద్యం లో వివరించబడింది. సిగ్గు తగ్గిన కాగా, ఉత్సాహం లో మునుపు లోని పతిభక్తి కారణంగా తల్లిమండు తెచ్చి చేయుట, చక్కగా అలంకరించుకుని, తన భర్త యున్న ఉద్యానవనానికి ఆనందం లో సుగాత్రి వెళ్లడం ఈ పద్యం లోని విషయం.

'లజ్జ త్రుంచుపడ' అంటే దాని అర్థం సుగాత్రి కి సిగ్గు పోయిందని కాదు. ఆమెలో సమాయం చేయాలన్న కోరిక-లజ్జ ల మధ్య ఘర్షణ ఉంది. ఆ పోటీలో చివరికి సిగ్గు బలం తగ్గి కోరిక బలం పెరిగిందని మాత్రమే అర్థం.

ఆ సమయం లో సుగాత్రి తన తల్లి మాటలను లెక్క చేయలేదు. అందుకు ఆమె మనసు లోపల అత్యధికం గా ఆక్రమించిన పూర్ణమైన పతిభక్తి యే కారణం.

'ఎప్పటియట్ల యలంకృతాంగియై' అని కవి ప్రత్యేకం గా పేర్కొనడం ఇతివృత్తం లో ఇదే కీలకాంశం కావడం వల్లనే. సుగాత్రి అలంకరించుకోవడానికి కారణం, భార్య అలంకారాలు భర్త కు ఆయురభివృద్ధి కలిగిస్తాయని ఆమె విశ్వసించడం చేతనే. తన భర్త తనను దాంపత్య జీవితం లో దగ్గరకు రానీయక పోవడానికి ఈ అలంకారాలే అడ్డమని ఆమెకింకా తెలియక పోవడం చేతనే.

'ప్రియుడు' అన్న పదాన్ని కవి 'భర్త' పదానికి బదులుగా వాడడం గమనించదగినది. సుగాత్రి కి శాలీనుడు/భర్త భర్త మాత్రమే కాదు, ప్రియుడు కూడా అయ్యాడు. అంటే ఆమె అత్యంతం గా ప్రేమిస్తున్న భర్త అని అర్థం.

'ఇంపు లొదవ బలికెన్' అని పేర్కొనడం ద్వారా కవి 'ఇంపు' పదానికున్న మూడు అర్థాలనూ నిక్షేపించారు. ఇష్టం అనే అర్థాన్ని గ్రహిస్తే భర్త కష్టం లో పాలు పంచుకోవాలన్న కోరిక తో వెళ్లిందని అర్థం వస్తుంది. ఆనందము అనే అర్థాన్ని గ్రహిస్తే భర్త కష్టం లో పాలు పంచుకోబోతున్నందుకు, భర్త ను చిరబంధమునకు వెళ్తున్నానన్న సంతోషమనే అర్థం వస్తుంది. ఇక

ఇష్టము, ప్రియము లేని అర్థాన్ని స్వీకరిస్తే భర్త మీద సుగాత్రి కున్న అపారప్రేమ చేత ఇంపు లేని తెగింపు చేసి వెళ్తుందన్న భావం స్ఫురిస్తుంది. నిజానికి అప్పటి సుగాత్రి మానసిక స్థితి లో ఆమె మనసులో ఈ భావాన్ని కలగలసి ఉండేవి. ఇలా ఇన్ని మనోభావాలను ఎంతో నేర్పుగా ఒక్క పదంలోనే ఇమిడ్చి పింగళి సూరన తన మనస్తత్వ విశ్లేషణా నైపుణ్యాన్ని అద్వితీయంగా చూపారు.

Q. కళా సౌందర్య దృక్పథం

తళ తళ మెఱుములు మెఱయగ
వెల వెల నుఱుముచు పెళ్ళు పెళిల్లన బిడుగుల్
నలు గడ బడ వెడదప్పు ధా
రలు గల బలు వాన జలధరంబులు గురిసెన్.

Ans: అటు ధ్వన్యనుకరణ పదాలలో ఇటు వర్ణ విన్యాస వక్రతలో వర్షపు ధారను ధాటిగా వర్ణించిన పద్యమిది.

'కల్యాణ కథ' అయిన కళాపూర్ణోదయం సుదీర్ఘ గాథ లోని ఏక భాగం అయిన సుగాత్రి శాలీనుల కథలో తన ఉమూర్తిని దాంపత్య జీవితంలో దగ్గరికి రావాలనుండా ఉన్న ఇష్టాలకు పుట్టుకొనిన లో మరి సమీపిస్తుంది. శాలీనుడికి ~~అటువంటి అత్తగారు~~ తన తల్లితోడు లో మరి నియమిస్తుంది. ఒక రాత్రి ఒక భయంకర వర్షం ఆ ~~రాత్రి~~ మొదలైంది గా హఠాత్తుగా అయిన శాలీనుని భార్య సుగాత్రి ఆ వర్ష ప్రభావం తన భర్త మీద పడకుండా కాపాడుతుంది. ఆ భయంకర వర్షాన్ని వర్ణించే సందర్భంలో ఈ పద్యం వస్తుంది. తళతళ మని మెరుపులు మెరుస్తూ, వెలవెల ధ్వనులతో ఉరుములు ఉరుముతుండగా, పెళిల్లు పెళిల్లు మని నలువైపులా పిడుగులు పడుతుండగా మేఘాలు ధారలుగా పెద్ద వాన కురిపించాయన్నది ఈ పద్యం లోని విషయం.

వర్ణ విన్యాస వక్రత ధ్వన్యనుకరణ పదాలతో కలిసి ఈ పద్యం లో శబ్ద చమత్కారాన్ని సాధించింది. ఏదైనా శబ్దాన్ని ధ్వన్యనుకరణ పదం వాడి ధ్వనింపజేస్తే అందులో ఏది చమత్కారపు గొప్పదనం ఏమీ లేదు. ఈ పద్యంలో 'తళ తళ' 'వెల వెల' 'పెళిల్లు పెళిల్లు' అనేవి వరుసగా

మెరుపులు, ఉరుములు, పిడుగులను ధ్వన్యనుకరణ పదాలు.
కాని చివరి రెండు పాదాల్లో మాత్రం కవి ధ్వన్యనుకరణ పదాలు
వాడకుండానే ధ్వన్యనుకరణ పదాలు వాడిన లక్షణం తెప్పించాడు.
ఇది కవి గొప్పదనానికి అద్దం పడుతుంది. వాన నీరు
ధారగా వేలు మార్లైనా పడినప్పుడు 'నలుగడ బడ బెడిదపు'
పదాల్లోని శబ్దం లా ధ్వనిస్తుంది. అలాగే వాన నీరు కేవలం
జల్లుగా పడ్డప్పుడు ఆ నీటి జల్లు శబ్దం 'దలుగలు బలు వాన జల'
పదాల్లోని శబ్దం లా ధ్వనిస్తుంది. కాబట్టి మొదటి రెండు పాదాల్లో
వర్ణవిన్యాస వక్రత లేదు, చివరి రెండు పాదాల మాత్రమే వర్ణవిన్యాసవక్రత
ఉంది. ఇలా వర్ణవిన్యాస వక్రత లేని, ఉన్న పాదాల సమ్మేళనం
ద్వారానే వర్షం యొక్క ఉద్ధృతి చిత్రం మన కళ్లకు కడుతుంది. అందువల్ల
ఈ సమ్మేళనం కవి ఉక్తి సౌందర్య పరంగా సాధించిన గొప్పదనం
అవుతుంది.

వైదర్భీ రీతి, ఆరభటీ వృత్తి కి ఈ పద్యం మంచి ఉదాహరణ.
అలాగే ఇందులో ద్రాక్షాపాకము, ప్రసాద గుణము ఉన్నాయి.

॥2॥ <u>కళా సౌందర్య దృక్పథం</u>

మిగుల జగంబు బెగ్గడిల మించెడు ముద్గల వృష్టి యుద్భటం
బుగ జను, ఘనా ఘనౌఘ సముదగ్ర నిరర్గళ ఘుర్ఘురార్భటీ
లగన ఘనోచ్చల జ్జలధి ఝళంఝళ నిర్ఝర ఝర్ఝరీభవ
న్నగ విగళచ్ఛిలాగణ ఘణంఘణ ఘోషణ భీషణంబుగన్

Ans: ప్రబంధయుగ రచనల్లో ఆధునిక నవలావేత్త లందరిచే అభిమాన విచిత్రమైన కళా సౌందర్యం లోనూ కళాపూర్ణోదయం లోనూ కళా సౌందర్య పూర్ణత్వాని కి మచ్చుతునక ఈ పద్యం.

'కల్పనా కథ' అయిన కళాపూర్ణోదయ సుదీర్ఘ గాథ లోని ఏక దేశం అయిన సుగాత్రీ-శాలీనుల కథ లో తన సుమూర్తిని నాయపల్లి చరిత్రం లో దగ్గరికి రానివ్వకుండా ఉన్న ఇల్లరికపుటల్లుడయిన శాలీనుడికి అతని అత్తగారు తమ పొలంలోకు లో పనికి నియమిస్తుంది. ఒకనాటి ఒక భయంకర వర్షం ఆ చేలోకి ముంచెత్తగా పతివ్రత అయిన శాలీనుని భార్య సుగాత్రి ఆ వర్ష ప్రభావం తన భర్త మీద పడకుండా కాపాడుతుంది. ఆ భయానక వర్షాన్ని వర్ణించే సందర్భంలో ఈ పద్యం వస్తుంది. కొండల లాని రాళ్లు దొరలి పడుతూ శబ్దాలు చేస్తూ ఉండగా ప్రపంచం భయపడేంత భయంకరంగా ఆశ్చర్యకరం గా ఉరుముల తో వర్షం కురిసిందని చెప్పడం ఈ పద్యం లోని విషయం.

<u>వర్ణవిన్యాస పరంగా</u> ఈ పద్యాన్ని చూడగానే కొట్టవచ్చినట్లు కనపడే కళా సౌందర్యాంశం. ఆరభటీ వృత్తి కి దోహదం చేసే అక్షర చయనం అక్షర క్రమ నిర్మాణం

001 ఈ పద్యాలలో ఒక విశేషమైన శబ్ద సౌందర్యాన్ని తెప్పించింది.
రెండవ పాదంలో 'ఘుమా ఘుమాఘు' అనే పదాల్లో ఘు కారం మూడు
మార్లు, ఆ ఘుకారమే 'ఘుర్ఘురా' లో రెండు మార్లు
మూడవ పాదంలో 'ఘూర్ణచ్ఛల' అప్పుడు ఒకసారి నాల్గవ
పాదంలో 'ఘుమం ఘుమా ఘోషణా' అనే పదాల్లో మూడుమార్లు
పునరావృతం కావడం వలన వృత్త్యనుప్రాసాలంకారం ఏర్పడింది.
'సముదగ్ర' 'నిరర్గళ' అనే పదాల్లోని గ కార పునరావృత్తి
నాలుగవ పాదంలోని 'విగళిత' 'శిలాగణ' అనే పదాల్లోని
గ కార పునరావృత్తి లోనూ పద్యం లో ప్రాసాక్షరమైన
గ కార ప్రాచుర్యం లోనూ కలిసి పద్యం మొత్తం మీద
గ కార ప్రాచుర్యం రూపం లో ఉన్న వృత్త్యనుప్రాసాలంకారాలకి
దోహదం చేసింది. మూడవ పాదంలో 'ఝుళం ఝుళ'
'నిర్ఝర' అనే పదాల్లోని ఝ కార అనువృత్తి చవర్గ
లోని మొదటిదైన అక్షరాలైన చ ఛ జ లు 'ఘూర్ణచ్ఛల' 'జల'
'ఝర్ఝర' 'విగళచ్ఛిలాగణా' అనే పదాలలో కనపడడం వల్ల;
'ఘోషణా' 'భీషణా' అనే పదాలలో 'షణా'
అనే అక్షరాల జంట పునరావృత్తి వల్ల ఛేకానుప్రాసం ఏర్పడడం;
ఇలాంటి ఛేకానుప్రాసమే ఘుమా ఘుమాఘు లో 'ఘుమాఘుమ'
అలాగే 'ఘుర్ఘుర' 'ఝుళంఝుళ' 'ఘుమం ఘుమా' అనే పదాలలో
కూడా ఉండడం ఈ శబ్ద సౌందర్యాన్ని ఇనుమడింపు చేసింది.
సంయుక్తాక్షరాల ప్రాచుర్యం, మహా ప్రాణాక్షరాల ప్రాచుర్యం
అర్థానికి వృత్తి కి దోహదం చేయడం గమనించవచ్చు.

ఇన్ని విధాలుగా శబ్ద సౌందర్య లక్షణాలు ఒక దానితో పాటు ఇంకొకటి
పాటు ఉండడం ఈ పద్యాలలోని వర్ణ విన్యాస వక్రత ను
ఇనుమడింపజేస్తూ ఉన్నది.

భావానుగుణమైన శబ్ద సౌందర్యం ఉండడం
వర్ణనలలో కూడా అప్పనట్లుగా ఉంటుంది. ఇక్కడ ఆరభటీ వృత్తి కి
కారకమైన శబ్ద సౌందర్యం పద్యంలో వర్ణించబడుతున్న వస్తువు
భయానకత్వం, అద్భుతత్వం అనే భావాల దృష్ట్యా చక్కని
వర్ణనలతో ఈ పద్యాన్ని అద్వితీయం చేస్తున్నాయి.

రసానుగుణమైన రచన ఈ పద్యంలోని ముఖ్య విశేషం.
కథ లోని రసవైవిధ్యాని కి (తగ్గ) రసవైవిధ్యంలో భాగం గా చోటుచేసుకున్న
భయానక రసం ఈ సన్నివేశం ద్వారానే కథ లో ప్రవేశించడం జరిగింది.
భయానక రసానికి స్థాయీ భావమైన 'భయం' ఈ వర్ణం అనే ఆద్యంతం
వలన ఏర్పడుతుందో ఆ వస్తువే ఈ పద్యం లో వర్ణించబడింది.
ఈ పద్యంలో జగం లోని మనుషులందరూ ఈ భావనకు ఆలంబన
విభావనలుగా ఉన్నట్లు 'మిగుల జగంబు బెగ్గడిల' అనే పదాలలో
చెప్పబడింది. కాని కథ లోని తర్వాతి భాగం ఈ భావానికి నాయిక
అయిన సుమతి ఆలంబన విభావం కావడాన్ని తెలియ చేస్తుంది.
ఈ పద్యంలో పేర్కొన బడక పోయినా ఇక్కడ ఆ భావానికి ఆలంబన
విభావం నాయిక అయిన సుమతియే. ఈ వర్ణన అంతా ఆ భావానికి
ఉద్దీపన విభావం.

ధ్వని గర్భితం గా ఈ పద్యం పతివ్రత అయిన సుమతి
పాతివ్రత్య మహిమ ను ప్రకాశితం చేయడంలోనే ఉపయోగపడుతుంది.
కథ లో తర్వాతి వర్ణన లో సుమతి తన పాతివ్రత్య మహిమ తో తన
భర్త మీద శాప ప్రభావం లేకుండా చేయగలుగుతుందని చూసినప్పుడు

ఆమె తన మహిమలో ఎంత భయానకమైన వర్ణాన్ని తన భుజం మీద పడకుండా తొలగించింది ఈ పద్యాలు భయానకాల్ని వర్ణన వల్లనే తెలుస్తుంది. కనుక సూతులు వాల్మీకి మహిమ ను భయానకత్వంలో ప్రతిపాదించడమే వెనుకనున్న ఉద్దేశాన్ని ధ్వనింప చేస్తుంది పద్యం.

మిగిలిన ప్రబంధాల్లా మాదిరి గా ప్రతి పద్య శబ్ద సౌందర్యానికై తాపత్రయపడకుండా ఎంతో పాడుతూ సమయోచితంగా మాత్రమే తన శబ్ద సౌందర్య రచనా శక్తి ని నియోగించే సూరన అద్భుత ఆత్మ సంయమన శిల్పాని కి నిదర్శనం గా నిలుస్తుంది పద్యం.

"Q" కళా సౌందర్య దృక్పథం లో వ్యాఖ్యానం

"ఘుసృణ కుసుమ మాలాకేళి పాటల్య లీలన్
గిసలయ మలబాయన్ గిరి బంధూకటుల
విస్మయర స్ఫుమరోత్రా విభ్రమ ప్రౌఢి మించన్
బిసరుహ హిత దీప్తుల్ పింగళత్వంబు నొందెన్."

Ans: కవి సార్వభౌమ శ్రీనాథ విరచితమైన ఈ 'మాలిని' వృత్త పద్యం సందర్భోచిత వృత్త వైవిధ్యం తో సాయం సూర్యుని అందాన్ని అందిస్తుంది.

గుణనిధి కథ లో పరమ పాపి అయిన గుణనిధి శివభక్తి మహిమ వలన తన సంకల్పం లేకుండానే మరణానంతరం శివలోకప్రాప్తి పొందడం చెప్పబడింది. తన కారణం గా తల్లి ఇంట్లోంచి గెంటివేయబడ్డాడు గుణనిధి దీక్ష లో చాకా తిరుగుతుంటాడు. పాపి అయిన గుణనిధి జీవితం గొప్ప మలుపు తిరిగి అతడు సద్గతి పొందబోతున్న నాటి సాయం సంధ్య ఇక్కడ వర్ణించబడింది. కథ లో కీలకమైన ఈ మలుపు కు ప్రతీకంగానే ఈ వర్ణన సాగింది. కుంకుమపూల మాలల ఎర్రదనం లో, చిగురాకు వన్నెలలో, బంధూకపుష్పాల వర్ణశోభలో, విచ్చుకున్న తామర మొగ్గల లోని రుచులను స్ఫురింపజేయు ప్రౌఢత్వము లో ఆకాశం లో పద్మబంధువు సూర్యుని కాంతులు పింగళత్వాన్ని పొందాయి.

ఛందస్సు లో ఈ పద్యం సాధారణ ఛందస్సులకు భిన్నంగా మాలినీ వృత్తంలా ఉంది. పైగా సంధ్యా కాలపు వర్ణన చేసేటప్పుడు దాన్ని సావేరి రాగం లో పాడితే బాగుంటుంది కాబట్టి ఈ పద్యం లో సావేరి రాగం కూడా చేర్చారు.

ఔచిత్యం దృష్ట్యా చూస్తే కథ లో గొప్ప మలుపు తిరిగేటప్పుడు ఒక్కసారి గా ఛందం మార్చడం వంటివి వారి కథల్లో కన్పిస్తుంటాయి. ఈ కథ లో కూడా పాపి అయిన గుణనిధి జీవితం గొప్ప మలుపు తిరిగి సద్గతి పొందబోతున్న సమయం సంధ్య వర్ణన కాబట్టి ఈ పద్యాన్ని విభిన్న వృత్తం లో కూర్చి 'ఛందస్సు' లో 'ఔచిత్యం' పాటించారు.

ధ్వని దృష్ట్యా చూస్తే ఈ పద్యం లో 'వస్తుధ్వని' ఉంది. ఛందస్సు ఒక్కసారి గా విలక్షణం గా ఉండి కథ లో కీలకమైన మలుపు ను ధ్వనింపజేస్తుంది. మరోవైపు వర్ణించబడిన అరుణ అస్తమయ సూర్యుడు కావడం వల్ల ముందు గుణనిధి అస్తమించబోవడాన్ని ధ్వనించి 'వస్తుధ్వని' ని ప్రదర్శిస్తుంది.

ఔచిత్యం దృష్ట్యా చూస్తే భావి కథార్థ సూచన కి అనుగుణమైన విశేష ఛందాన్ని ఎన్నుకోవడం లో 'వృత్త ఔచిత్యం' ఉంది. మరణించబోతున్న గుణనిధి ని తలపిస్తూ అస్తమయ సూర్యుణ్ణి వర్ణించడం లో 'వర్ణనౌచిత్యం' కన్పిస్తుంది.

వర్ణన దృష్ట్యా ఈ పద్య శోభ రమ్యమైనది. మొత్తం పద్యమంతా వర్ణించింది ఎరుపు వర్ణాన్నే. కాని ఒక్క ఎరుపు రంగు లోనే ఎన్ని ఛాయలకు (shades) అవకాశం ఉందో అన్ని ఛాయలనూ ప్రకృతి లోంచి ఉపమానాలు గ్రహించి వర్ణించిన తీరు అద్భుతమైంది. ఇది శ్రీనాథుని వర్ణనా పటిమ ని ఘనంగా చాటడం తో పాటు కవి సూక్ష్మపరిశీలనా శక్తి కి అద్దం పడుతుంది.

శ్రీనాథుని కలం కుంచె గా మారి సూర్యుని ఎర్ర దనపు ఛాయల్ని చిత్రించడం తో పాటు కథ లో కీలక మలుపుని వైవిధ్యమైన మాలినీ వృత్తం లో ఇమిడ్చి వృత్తౌచిత్యం లో వస్తుధ్వని ని సాధించిన తీరు నిరుపమానమైనది.

వర్ణ విన్యాస వక్రత ఈ పద్య శబ్ద సౌందర్యాన్ని ఇనుమడింపజేసే అంశం. 'మాలలు' 'పాటల్లు' 'లీలన' '[illegible]' [illegible] 'కిసలయమలబాయన' పదాల లోని ల కార పునరావృత్తి వృత్త్యనుప్రాసాలంకారం గా ఏర్పడింది. 'విస్ఫుమర' 'స్ఫుమర' పదాల్లో 'స్ఫుమ' పునరావృతం కావడం ఛేకానుప్రాసాలంకారానికి దారి తీసింది. 'విస్ఫుమ' 'విభ్రమ' పదాల్లోనూ ఒక విధమైన శబ్ద సౌందర్యం ధ్వనించి వర్ణ విన్యాస వక్రతని బలపరుస్తుంది.

చాళుక్య - సామాజిక దృక్పథంలో ప్రస్థానం

శ్రీ దుష్యంతుడనంతసత్త్వుడు సమస్త సామంత మాతంగ మ
స్తా(?)దా — —

క్రీ.శ. 11 వ శతాబ్ది ప్రాంతం లోని వాతావరణం జైన - వైదిక మతాల మధ్య ప్రతిస్పర్థలు, ప్రతిఘటనలతో కూడి ఉంది. స్త్రీ స్వాతంత్ర్యము దృష్టికి అతి ప్రాధాన్యం గల జైన ధర్మంలో వాళ్ళు స్త్రీలు - గృహస్థాశ్రమాల సంబంధాల దృష్టిగల వైదిక మత విశ్వాసాలను చాటే నన్నయ గారి ప్రయత్నాన్ని ఇనుమడింపజేస్తున్న, నాటి చాళుక్య, సామాజిక పరిస్థితులను ప్రతిబింబించే విశిష్ట పద్యమిది.

భారత వంశకర్త అయిన భరతుడి పుట్టుక ఈ శకుంతలోపాఖ్యాన ఘట్టంలో చెప్పబడింది. అట్టి భరతుడికి ఘనమైన వారసత్వాన్ని అందించిన అతని తండ్రి దుష్యంతుని ఉత్తమత్వం ఈ పద్యం లో కన్పిస్తుంది. అనంతమైన బలం కలిగిన దుష్యంతుడు సముద్రాల చివర ఒడ్డులతో అలంకరింపబడిన విశాల భూమండలం తనకు అధీనమై ఉండగా, సూర్యకిరణాలకు - వాయువులకు కూడా ప్రవేశ సాధ్యం కానంత తీవ్రమైన భయంకరాలైన అడవి ప్రాంతాలలో సహా లోబడుతూ మనుష్య మదమైన రాజుల వంటి వర్తనంతో, భుజబలంతో, కీర్తి మెరిసేటట్టు పాలించాడు.

నన్నయ వేంగి పాలించిన తూర్పు చాళుక్య రాజు రాజరాజ నరేంద్రుని ఆస్థానం లో సుమారు క్రీ.శ.1022-1061 ప్రాంతం లోని కవి. అరణ్యాలతో కూడిన భూమిని పాలించడం తేలిక గదా కాదు. కాని కవి దాన్నంత గొప్పగా ప్రత్యేకించి

చెప్పడం వెనుక అనేక కారణాలు కన్పిస్తాయి.

ప్రాచీన భారత రాజులు అడవుల్ని నరికేవారు కాదు, వారు అడవుల్ని కాపాడడాన్ని గర్వంగా భావించే వారని చెప్పడానికి ఇది తార్కాణం.

అరణ్యాలలోనే ఋషులుంటారు. ఆనాటి రాజులు తాము శాంతులైన ఋషుల అదుపులో ఉండాలని కోరుకునేవారు. తమ దూకుడు చేత రాజ్యానికి నష్టం వాటిల్లకుండా నివారించగలవారు ఋషులే. అట్టి ఋషుల ప్రశాంత నివాసానికి అడవులే శరణ్యం.

ఆనాడు జీవహత్యల్ని నాస్తి చెప్పే జైనమతాలకి సమాధానంగా నన్నయ వైదిక మతం కూడా పర్యావరణ రక్షణ కోసం శ్రద్ధ చూపుతుందని చెప్పడం ఇక్కడ గమనించవచ్చు.

నన్నయ కాలానికి పట్టణ నిర్మాణం బాగా వృద్ధి చెందింది. అయితే వైదిక మతం ఎప్పటికప్పుడు ప్రకృతి పర్యావరణానికి అనుకూలంగా (eco-friendly) నగరీకరణ చేయమనేది. పురాతత్త్వవేత్తలు సైతం తమ వ్యాసాల్లో భారతీయుల ప్రాచీన నగర నిర్మాణం పర్యావరణానికి అనుకూలంగానే జరిగిందని రాస్తున్నారు. అది ఇక్కడ ప్రతిఫలిస్తుంది. పైగా ఈ వైదిక మత పర్యావరణానుకూల భావాన్ని నన్నయ తన రాజుకి బోధిస్తున్నట్లుగా కూడా తోస్తుంది.

'అధిపుత్ర చరిత్ర నైతే' అనడం లో నూటికి నూరుపాళ్ల ధర్మాన్ని పాటించే పుత్రయుత రాజుల్లా పాలించాలని నన్నయ తన రాజుకి బోధిస్తున్నట్లుంది.

'అటవులందై' 'బావులు నిర్వంచునన్' పదాలు

రాజు యొక్క యుద్ధ స్ఫూర్తి ని స్మరింపచేస్తున్నారు. జైన మతం లా తీవ్ర అహింస ను గాక అహింస - హింసల సంతులనం చేతనే ప్రకృతి రక్షింపబడుతుందనే వైదిక మత భావాన్ని నన్నయ ఇలా ఈ పద్యం లో రంగరించారు.

బూర్జువా వాస్తవిక వాదులు, మార్క్సిస్టుల ప్రకారం నన్నయాది కవులు రాజుల వలె భూస్వామిక వ్యవస్థ ను రక్షించేందుకు, వర్గ పోరాటాన్ని నిరోధించేందుకే తమ రచనలు చేశారు. ఇందులో గూడా రాజు గొప్పతనాన్ని అతిశయించి చెప్పడం ద్వారా అసమానత్వాన్ని పెంచి పోషించబడ చూశారు. మారుమూల ప్రాంతాల కూడా అడవి ప్రాంతాలు లో నిండిన రాజ్యాన్ని పాలించడం చాలా కష్టం. ఆటవిక జాతుల్ని అదుపులో పెట్టడం, క్రూర మృగాల బారి నుంచి రక్షించడం వంటి అదనపు బాధ్యతలుంటాయి. దుష్యంతుడు అడవులతో నిండిన భూమిని పాలించగలగడం ద్వారా అతని గొప్పదనాన్ని అతిశయించి చెప్పేందుకు వీలవుతుంది అందుకే కవి ఇలా అతన్ని ప్రశంసించి చేస్తారని మార్క్సిస్టులంటారు.

దళిత వాదులు బ్రాహ్మణ్య వ్యవస్థ ను పోషించేందుకు నన్నయాదులు ఇలాంటి రచనలు చేస్తారంటారు. 'నా విష్ణుః పృథివీ పతిః' వంటి విశ్వాసాలను ప్రజలలో కల్పించి తద్వారా బ్రాహ్మణులు, క్షత్రియులు పాత్ర వహిస్తూ సమాజం లో శాశ్వతం గా ఉన్నతస్థానం పొందేందుకు యత్నిస్తారని అందులో భాగం గానే బ్రాహ్మణులైన కవులు క్షత్రియులైన రాజుల్ని తమ రచనల్లో ఇలా అతిశయించి పొగుడుతుంటారని దళితవాదులంటారు.

ఏదేమైనా భారతీయ ఉత్తమ వారసత్వాన్నిచ్చిన దుష్యంతుని గొప్పతనం తో పాటు నన్నయనాటి బూర్జువా - సామాజిక పరిస్థితులూ ఈ పద్యం అద్దం పడుతుంది.

11Q. మనస్తత్వ దృక్పథం లో ప్రాశస్త్యం

అరయము జేసి కోడలని కష్టపుడు దాసిగ జేసె నన్నుహా
పురుషుని పాలికిం బిలువ పోవగ వీరలు లోన రేము జై
త్రైర జని కొలువంబు దగ జేయుదురో? యెటులీ పాడిపై
వరవుడు మోపి చేయుదునా వారికి మాధవ! నిర్ణయింపుమా

మనస్తత్వ విశ్లేషణ లో తిక్కన అందెవేసిన చెయ్యి. అది నిరూపించే అనేక పద్యాల్లో ఆణిముత్యం ఈ పద్యం.

అరణ్య అజ్ఞాత వాసాలను ముగించుకొని వచ్చిన పాండవులు దుర్యోధనుడు తమకు రాజ్యభాగం ఇవ్వడానికి సిద్ధంగా లేడని సంజయుడి ద్వారా తెలుసుకుంటారు. అయినా శ్రీకృష్ణుని ద్వారా మరొకసారి రాజ్యభాగం ఇవ్వ చెప్పించాలని రాయబారం పంపుదామని ధర్మరాజు నిర్ణయిస్తాడు. పంచ పాండవులూ తమ సందేశాలు వినిపించాక ద్రౌపది కృష్ణునితో పలికే సందర్భం లోనిది ఈ పద్యం. రాయబారం కుదిరితే తాను ఎదుర్కోవాల్సిన అవమానకర పరిస్థితుల గురించి ద్రౌపది పడుతున్న ఆవేదన ఇక్కడ వెల్లడి అవుతుంది. ఆనాడు ఆ ధృతరాష్ట్ర మహారాజు ముందూ వెనుకా ఆలోచించక పోవడం వల్ల ఆ జూదమప్పుడు కోడలు కదా అనుకోక నన్ను దాసిని చేశాడు. ఇంతయింద ఈనాడు నా భర్తలు ఆ మహానుభావుడి దగ్గరకు వెళితే నేను కూడా వీరితో పాటు శీఘ్రంగా ఆ కౌరవ నివాసానికి చేరి అక్కడ కొలువు చెయ్యాలా? ఏ ప్రతీకార ధర్మాన్ని అనుసరించి దాస్యం చెయ్యాలో? నీవే నిర్ణయించు, అని ద్రౌపది కృష్ణునితో పలికింది.

[illegible]

ద్రౌపదిని దుర్యోధన-దుశ్శాసనులు నువ్వు దాసివి అన్నప్పుడు మౌనంగా ఉండడం చేత ధృతరాష్ట్రుడూ అందుకు అంగీకరించినట్లేనని ద్రౌపది చెప్పి మాట్లాడుతుంది. కాబట్టి ధృతరాష్ట్రుడూ నన్ను దాసి అన్నట్లే, ఇక తన నోటితో తాను అనాల్సిన పనిలేదు.

'అరయమి చేసి' అనడం లో ధృతరాష్ట్రుడు ముందూ వెనకా ఆలోచించలేదని ద్రౌపది భావన. ఈ కొలువులో దూరమైతే తర్వాత కోడలు వచ్చి 'మామగారూ, వారు నన్ను దాసి అంటే ఏమి నిందించక మౌనంగా ఉన్నారేంటి, అంటే నన్ను దాసి అంటే మీరూ కూడా నన్ను దాసిగా అంగీకరించినట్లేనా?' అని అడగవచ్చుని ఆలోచించకుండా మౌనం వహించాడు. నా కోడల్ని దాసి అంటున్నారేంటని నిలదీయకుండా దేనికి ఉన్నాడని అతని తప్పు ఎత్తి చూపుతుంది.

'మహాప్రభువుడు' అని ధృతరాష్ట్రుని సంబోధించడం లో అంతులేని కోపం ఉంది. ఇది సరిగ్గా వ్యతిరేకార్థంలో అధిక్షేపాత్మకం గా ద్రౌపది వాడింది.

'వీరల లోన యేను వెఱ్ఱిరఁగఁటి' అన్నప్పుడు నాకు ఈ భర్తల వెనకే ఉండాలా వెళ్లే మనస్తత్వం లేదు. నాకంటూ నాదైన వ్యక్తిత్వం ఉంది అని ఆమె ధ్వనింపజేస్తుంది.

అట్టిదాన్ని కోడరికం చెయ్యాలా? దాస్యం చెయ్యాలా? అనడం లో నిందింపు ఉంది. ఒకప్పుడు భవత్సా నన్ను పదం మీద

బాగా కోపం వస్తే దాన్ని నిలదీసి నిలదీసి నిందించే తత్త్వం కలదిగా కనబడుతుంది. ద్రౌపదిని 'దాసి' అన్నప్పుడు భరించటం చేత ధృతరాష్ట్రుని పై ఆమెకు గ్లాని ఏర్పడింది. అలాంటి వ్యక్తిని నేను 'మామగారు' అనాలా 'అత్తగారూ' అనాలా ... అని అంటుంది. అతని మొహం చూస్తేనే గుర్తొచ్చే అంశం తనను దాసిగా భావించడం. సంధి జరిగితే ఆ ఇంటికి వెళ్ళాలి వస్తుంది, అత్త మామగారు అని పిలవాల్సి వస్తుంది. అలా నేను పిలవలేను. అత్త గౌరవించాలి, కాని నేను గౌరవించలేను. అతని పై ద్వేషం తప్ప ఏమీ లేదు. ఈ ద్వేషమంతా దాచుకుని అత్త గౌరవంగా మామగారూ అని పిలవలేను. ఈ నటనంతా నా వల్ల కాదు. ఇది నివారించాలంటే ఆ ఇంటికి వెళ్ళరాదు. కనుక సంధి జరగరాదు అనే ద్రౌపది మనోభావం.

తనను ఆ రోజు అంతటి తీవ్ర అవమానం జరిగినా అతడు నిమ్మకు నీరెత్తినట్లు మౌనంగా చూస్తూ ఉండడం ఆమెను ఆమె మనసును ఛిద్రం చేసింది. అతనితో కలిసే ప్రసక్తి లేదని తేల్చి చెబుతుంది.

అతనికి దాటికి విలువ లేదా పరిపోయిన ద్రౌపది మనసు అద్దానికి అద్దిన తన మనస్తత్వ చిత్రణా వైవిధ్యం లో రమణీయంగా ఈ పద్యం లో అద్దం పట్టాడు.

Q: కళా సౌందర్య దృక్పథం లో వ్యాఖ్యానించండి.

ఎగిరించకు లోహ విహంగాలను!
కదిలించకు సుప్త భుజంగాలను!
ఉండనీ,
మస్తిష్క కులాయంలో!
మనోవల్మీకంలో!

అంతరాళ భయంకర
ప్రాంతరాలనా నీ విహారం?
ముక్తద్వారాలనా నీ సంచారం?
పలికించకు మౌన మృదంగాలను!
కెరలించకు శాంత తరంగాలను!
హృదయంలో దీపం పెట్టుకు!
మంత్రనగరి సరిహద్దులు ముట్టకు!

Ans: 'అనర్గళం, అనితర సాధ్యం నా మార్గం!' అన్న శ్రీశ్రీ పలుకులు విప్లవగీతాలకే కాదు అతని కవిత్వ శైలికీ వర్తిస్తాయి. చెప్పేందుకు నిదర్శనంగా నిలిచే అద్భుత కళా సౌందర్యం నింపుకున్న 'మహాప్రస్థానం' లోని కవిత ఇది.

అభ్యుదయ సాహిత్యానికి మ్యానిఫెస్టో లా నిలిచే శ్రీశ్రీ 'మహాప్రస్థానం' ఖండ కావ్యం లోని 'సాహసి' అనే కవితా ఖండిక ఇది. నిద్రిస్తున్న ఆలోచనల్ని లేపవద్దని, ఒక పరిధి దాటి ఆలోచనలకి వెళ్ళవద్దని అది ప్రమాదమని చెప్పినట్లు బయటికి కనిపిస్తుంది. కాని 'సాహసి' అన్న శీర్షిక ద్వారా కవి నిజానికి సవాలు చేస్తున్నాడని తెలుస్తుంది. మరొక

ధైర్యం చేసే చేవ ఉంటేనే మీరు నిర్వాసి ~~అయితేనే~~ ఆ స్థాయిలో ఆలోచించండి అన్న సవాలు లోపల నిబిడమై ఉంది ఈ కవితలో.

నిర్మాణ దృష్ట్యా చూస్తే ఇది శీర్షిక గల కవిత. పైగా ఈ శీర్షిక "పరిపూరక శీర్షిక" కావడం విశేషం. కవిత లో పైకి కన్పించే అర్థం వెనుక దాగున్న సవాలు, కవిత అసలు అర్థం శీర్షిక ద్వారానే తెలుస్తాయి. శీర్షిక ద్వారానే కవిత అర్థం పరిపూర్ణమవుతుంది, అందుకే ఇది పరిపూరక శీర్షిక.

రూప-శిల్పం దృష్ట్యా ఇది గేయమవుతుంది. ప్రధానం గా చతురస్రం లో సాగింది. ~~ఈ~~ గేయాలకి ఊహల అవసరం లేదు కనుక ఇవి సరిసంఖ్య గణాత్మకమైన చతురస్రాన్ని ఎన్నుకుంటాయి. అయితే గేయమంతా మూసపోసినట్లు చతురస్రంలో సాగక త్రిశ్ర పదప్రయోగాలు చేసారు. మూడవ పాదం గా ఒక్క ఖండం వాడి ఒక ఊపు తెచ్చి మళ్ళీ నాల్గవ పాదంలో చతురస్రగతి నడిపారు. మొదటి చరణం ముగిసిందని దాని చివరి పాదం భిన్నం గా ఉండడం ద్వారా తెలుస్తుంది. రెండవ చరణం ఖండం లో సాగినా మొదటి, చివరి పాదాల్లో ఒక లఘువు అధికం గా వచ్చింది. ఇలా రావడం వలన ఆ పాదాలు త్ర్యశ్ర తెగుతాయి. చివరి చరణం చతురస్రగతిలోనే సాగినా మూడవ పాదంలో మాత్రం రెండు మాత్రలు తగ్గాయి. ఇలా తగ్గడం వలన ఆ మాత్రల ఖాళీ పూరించబడాలి కనుక మనం సాగదీసి చదువుతాం. ఈ చిన్న అంతరం ఒక ఊపు తెప్పించడాన్ని ప్రధానం చేస్తుంది. గేయం ముగింపు పాదాల్లో రెండవ పాదం లో ఇలా ఒక ఊపు నివ్వడం తో ఆ ముగింపు కి మంద్రఘాతం లాంటి శక్తి వస్తుంది.

ప్రతీక వాదం దృష్ట్యా చూస్తే శ్రీశ్రీ ఈ కవితలో భావ చిత్రాలు వాడడం ద్వారా భావ స్ఫూర్తి కలిగించడం అనే పద్ధతిని వాడారు. లోహ విహంగాలు ఎగరడం, సుప్త భుజంగాలు కదలడం, భయంకర ప్రాంతరాల విహారం, ముక్కదారిలో సంచారం, శాంత తరంగాలను కెరలించడం ఇలాంటివన్నీ మన కళ్లకు దృశ్యాల్ని కడుతున్నాయి, అయితే శ్రీశ్రీ చెప్పదల్చుకుంది ఆ దృశ్యాలు కావు, వాటి ద్వారా కలిగే ప్రమాదకర వాతావరణమనే భావస్ఫూర్తి మాత్రమే.

శక్తివంతమైన పదాల్తో భావాన్ని వ్యక్తీకరించడానికి శ్రీశ్రీ పెట్టింది పేరు, మరీ ముఖ్యంగా 'మృత్యునగరి' అన్న ఒక్క పదంలో పట్టి చూపడం ఇందుకు నిలువెత్తు నిదర్శనం.

తన కలంలో తెలుగు పద్యాలకు కొత్త నడకలు నేర్పిన శ్రీశ్రీ కళా సౌందర్యానికి శాశ్వత ప్రతీకగా నిల్చిపోయింది కవిత.

(రూపశిల్పం దగ్గర కొన్ని పాదాల్ని రాసి గణ విభజనలు చేసి చూపాలి.)

లౌకిక దృక్పథం లో వ్యాఖ్యానం

గ్రుక్కశ్రాంగుణు నాత్మ యోచన మహానుభావము నీక్షించి, వా
డుకొన్నిగాంబున మందరక్షయుగ దీపాంకురమున్ మాదిక్కై
యొక్కింద్రోచి ఘృతంబునించి నిజవస్త్రం) బొంతముంజించి చే
నాక్కేన వత్తిగ నేతదే చెను కశిన యోజించె వైశ్వానరున్.

భక్తి భావం, సంకల్పం, అనుభూతులలో ఏ మాత్రం పవిత్రత లేకుండా కేవలం ఆచార చర్య(లు), పర్వ మాహాత్మ్యాల చేతనే వ్యక్తులకు సద్గతి కలుగుతుందనే లౌకికత ను ప్రతిపాదించే గుణనిధి కథా సందర్భమిది.

పరమ పాపాత్ముడైన గుణనిధి తన సంకల్పం ఏ మాత్రం లేకుండానే శివరాత్రి మహిమ వల్ల మాత్రమే సద్గతి పొందడం గుణనిధి కథాంశం. గుణనిధి చెడునడతను దాచి మోసగించిందని కోపించి అతని తల్లి ని తండ్రి యజ్ఞదత్తుడు ఇంటి నుంచి గెంటివేస్తాడు. తననాదరించే తల్లి లేకపోవడం లో దిక్కు లేక గుణనిధి తిరుగుతూ ఉంటాడు. ఆకలి తో రోజంతా మాడి చివరికి శివాలయం లో ప్రసాదాలు సంగ్రహించాలని అందరూ నిద్రపోయేదాకా వేచి ఉంటాడు. తర్వాత లోనికి ప్రవేశించి చీకటి గా ఉండడం తో తాను తినదలచిన అన్నమును స్పష్టంగా చూడదలచి (X) తన ధోవతి చించి చేతిలో నాలి వత్తి గా చేసి, దీపపాత్రలో నేయి పోసి, వత్తి తను నేతిలో తడిపి దానిని అగ్ని లో సంధానించాడు. [(X) గది మూల మున్న కొడిగట్టుతున్న దీపాంకురము ను పైకి ఎగదోసి] ఈ యాదృచ్ఛిక చర్యయే 'శివారాధన' ఆచారం గా మారడం ఇక్కడ విశేషం.

వేదాల్లో భగవంతుని లో పొందేటట్టి మార్గం:
అగ్నిహోమాదులనే భావించేవారు. ఉపనిషత్తుల్లో జ్ఞాన మార్గం ద్వారా మోక్షాన్ని పొందడం చెప్పబడింది. తర్వాత జానపదుల సంస్కృతి సంప్రదాయాల ప్రభావం చేత విగ్రహారాధన, దేవాలయాలు, భగవత్సంబంధ స్థల-కాలాలకు ప్రాధాన్యం రావడం జరిగాయి. ఈ విధంగా మతం పామరులకు స్త్రీలకు కూడా చేరువగా రావడం చేత, క్రమంగా దీనికే అధిక ప్రచారం లభించి శుద్ధ వైదిక విధానం ఉపేక్షితమయింది.

తర్వాతి కాలంలో రామానుజాచార్యులు ఇత్యాది గురువుల కృషి వల్ల భక్తి ఉద్యమం ఉధృతం గా ప్రబలింది. మనిషి కి అంతరంగికమైన భక్తిసాధన, ఆధ్యాత్మికమైన అంతరంగ అనుభూతి ముఖ్యం. ఇవి గనుక లేనిచో బాహ్యమైన ఆచారాలు తీర్థ-క్షేత్ర యాత్రలు, నామ సంకీర్తనలు మొదలైనవి అవసరం లేదు. ఈ అంతరంగిక అనుభూతి లేనప్పుడు ఎన్ని ఆచారాలు పాటించినా, ఎన్ని క్షేత్రాలు తిరిగినా నిష్ప్రయోజనమని భక్తి ఉద్యమ తత్త్వం చెబుతుంది.

దీంతో ఈ ఉద్యమాన్ని ఖండిస్తూ తిరిగి భక్తి ఆచారాలు, స్థల-కాల మహిమల గొప్పదనాన్ని చాటిచెప్పే యత్నం ముమ్మరంగా సాగింది. దానిలో భాగం గానే వ్యక్తి సంకల్పం, అనుభూతులతో ఏ సంబంధం లేకుండా దైవ సంబంధ ఆచార, స్థల, కాలాల మహిమ వల్లనే వ్యక్తులు సద్గతి పొందుతారనే తత్త్వం ప్రచారం చేశారు.

ఈ పద్యం లో శివరాత్రి 'పర్వ' దినాన

'దీపారాధన' అనే ఆచారం పాటించబడడం చూశాం.
తాను తినదలచిన ఆహారాన్ని తెలిసి చూసుకునేందుకు
మాత్రమే గుణనిధి దీపం వెలిగించాడు. కాని అది శివరాత్రి
పర్వదినం కావడం, ఆ ప్రదేశం శివాలయం అందునా శివలింగ
సాన్నిధ్యం కావడం వల్ల యాదృచ్ఛికంగానే దీపం వెలిగించినా దానికి
శివరాత్రి దీపారాధన ఆచార మహిమ కలిగింది. ఫలితంగా
గుణనిధి కి ఏ భక్తి భావం లేకపోయినా కనీసం సంకల్పం కూడా
లేకపోయినా అతనికి ఆ శివరాత్రి దీపారాధన ఆచార మహిమ
ఫలం దక్కి తీరుతుంది.

పౌరాణిక దేవతల్లో శివుణ్ణి పరమాత్మగా
భావించే తత్త్వం శైవ సంప్రదాయం. గుణనిధి కథ ఈ శైవ సంప్రదాయానికి
చెందినదే.

భక్తి భావన, సంకల్పం, అనుభూతి లాంటి సంబంధం లేకుండా
భగవత్సంబంధ ఆచార, స్థల, కాల మహిమల వల్ల మాత్రమే వ్యక్తి
సద్గతి పొందగలడన్నది మొత్తం మీద
ఈ పద్యం లో ఇమిడి ఉన్న తాత్పర్యం.